www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శుక్రవారం 11- 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 204 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

వ్యభిచార గృహాలతో

## సంబంధం

**భారత సంతతి సిఇవో అరెస్ట్**



**వాషింగ్టన్, (నినాదం):** అమెరికాలో వ్యభిచార గృహాలతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో భారత సంతతి సీఈఓ అనురాగ్ బాజ్‌పాయ్ అరెస్టయ్యారు. క్లీన్ వాటర్ స్టార్టప్ గ్రేడియంట్ సీఈఓగా పనిచేస్తోన్న అనురాగ్ బాజ్‌పాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

2వ పేజిలో..

TV3 CHANNEL

**28 మంది డీఎస్పీలు బదిలీ**

2లో.

## వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు

**టిడిపి కార్యకర్త కిరణ్ అరెస్ట్**



**అమరావతి, (నినాదం):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతి రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ, ఇబ్రహీంపట్నం ప్రాంతంలో కిరణ్ ఉన్నట్లు గుర్తించిన గుంటూరు జిల్లా పోలీసులు అతన్ని పట్టుకున్నారు. సోమవారం రోజున వైఎస్ భారతిపై నిందితుడు అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అతని వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో విషయం కాస్త టీడీపీ పెద్దల వద్దకు చేరింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఆదేశాలతో గురువారం కిరణ్ కుమార్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని గుంటూరు జిల్లా పోలీసులకు ఏపీ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. దీంతో కిరణ్ కుమార్ లొకేషన్‌ను గుర్తించిన పోలీసులు వెంటనే ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం చేరుకుని అరెస్టు చేశారు. కిరణ్ అసభ్యకర వ్యాఖ్యల వీడియో పెద్దఎత్తున రాజకీయ దుమారాన్ని రేపింది. దీనిపై అధిష్ఠానం సీరియస్ అయిన వెంటనే.. అతను క్షమాపణలు కోరాడు. తాను క్షమించరాని నేరం చేశానని అన్నాడు.

**కిరణ్‌పై 4 కేసులు.. గుంటూరు ఎస్పీ క్లారిటీ**

02

భారత్ చేరిన సూత్రధారి

## తహవ్వూర్ రాణా



15 ఏళ్ల తర్వాత న్యాయం కోసం
భారత్‌కు రాణా అప్పగింత
**166 మంది మరణించిన ఘటనలో రాణా పాత్ర**
ఢిల్లీ కోర్టు ముందు హాజరుపరిచే అవకాశం
**ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం**

ముంబై, (నినాదం)

**2008 ముంబై ఉగ్రదాడులకు సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న తహవ్వూర్ రాణాను అమెరికా నుంచి గురువారం ఢిల్లీకి చేరుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత ఇంటెలిజెన్స్, ఇన్వెస్టిగేటివ్ అధికారుల సంయుక్త బృందంతో కలిసి రాణాను ప్రత్యేక విమానంలో తీసుకొచ్చారు.**

విమానం ఢిల్లీ విమానాశ్రయంలోని పాలం టెక్నికల్ ఏరియాలో బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, సాయుధ కమాండోల కాన్వాయ్ సహా గట్టి భద్రతా ఏర్పాట్ల మధ్య అతడిని తీసుకెళ్లారు. అక్కడి నుంచి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) ప్రధాన కార్యాలయానికి, అక్కడ హైసెక్యూరిటీ ఇంటరాగేషన్ సెల్‌లో ఉంచనున్నారు. ముంబైలో మూడు రోజుల పాటు ఉగ్రవాద దాడి కారణంగా 166 మంది మరణించిన ఘటనలో పాత్రకు సంబంధించి రాణా విచారణను ఎదుర్కోవలసి ఉంది. అనంతరం కస్టడీ కోసం ఢిల్లీ కోర్టు ముందు హాజరుపరిచే అవకాశం ఉంది. తహవ్వూర్ రాణా నేరపూరిత కుట్ర, భారత్‌కు వ్యతిరేకంగా యుద్ధం చేయడం, హత్య, ఫోర్జరీ, చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం కింద ఉల్లంఘనల ఆరోపణలను ఎదుర్కొంటున్నాడు. దాడులు జరిగిన 15 ఏళ్ల తర్వాత న్యాయం కోసం భారత్‌కు రాణా అప్పగింత ప్రధాన దౌత్యపరమైన, చట్టపరమైన పురోగతికి సంకేతం. అంతకుముం దు తహవ్వూర్ రాణా రాక, తరలింపు నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేశారు. స్వాట్ కమాండోలను విమానాశ్రయం వద్ద మోహరించారు.

2



### ఉగ్రవాదులందరినీ ఏరేయాలి

కసబ్ మాదిరిగా
అందరికీ ఉరేయాల్సిందే: దేవికా రోటావన్

## బిహార్‌లో భారీ వర్షాలు..

**19 మంది మృతి**



**బిహార్, (నినాదం):** బిహా లో భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, వడగళ్ల వానలు కురుస్తుండటంతో జనజీవనం స్తంభించింది. ఆకస్మికంగా సంభవించిన ఈ తుపాను వల్ల 48 గంట్లోనే పలు ఘటనల్లో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. బెగుసరాయ్‌లో, దర్భంగాలో ఐదుగురు, మధుబనిలో ముగ్గురు, సహర్సా, సమస్తిపూర్‌లలో ఇద్దరు చొప్పున మృతి చెందారు. ఎక్కువ మంది పిడుగు పాటుకు గురై మరణించినట్టు అధికారులు తెలిపారు.

2

ఏ,బీ,సీ కేటగిరీలుగా

## గ్రామ, వార్డు సచివాలయాలు

ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు

**అమరావతి, (నినాదం):** **గ్రామ, వార్డు సచివాలయాలను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వివిధ శాఖల పరిధిలోని కార్యదర్శులను ఆయా సచివాలయాలకు సర్దుబాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. కార్యదర్శులకు సాధారణ విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.**





2,500లోపు జనాభా ఉన్న సచివాలయాలకు ఇద్దరు.. 2,501 నుంచి 3,500 వరకు జనాభా ఉన్న సచివాలయాలకు ముగ్గురు సిబ్బందిని కేటాయించింది. అంతకంటే ఎక్కువ జనాభా ఉంటే నలుగురు సిబ్బందిని కేటాయిస్తున్నట్లు పేర్కొంది. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు వీలుగా, రియల్ టైమ్ పౌర సేవలు అందించేలా సిబ్బందికి విధులు కేటాయించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్, మహిళా పోలీసులు ఉండనున్నారు.





కాకాణి చుట్టూ

## బిగుస్తున్న ఉచ్చు

లుకౌట్ నోటీసులు జారీచేసిన పోలీసులు



02

2లో..

కేంద్రహెూంమంత్రికి

## టీడీపీ ఎంపీ లేఖ..

**జగన్‌పై ఫిర్యాదు**



**అమరావతి, (నినాదం):** కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షాకు టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు లేఖ రాశారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అరాచకాలపై ఫిర్యాదు చేశారు. జగన్ పర్యటనలు శాంతి భద్రతకు ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు. పర్యటనల పేరుతో రాష్ట్రంలో విధ్వంసాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. బెయిల్‌పై ఉన్న జగన్ వ్యవస్థలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. జగన్ వ్యవహార శైలి బెయిల్ షరతులను ఉల్లంఘించినట్లు ఉన్నాయని చెప్పారు. పోలీసుల బట్టలూడదీస్తామన్న జగన్ వ్యాఖ్యలపై ఎంపీ లావు అభ్యంతరం వ్యక్తం చేశారు. జగన్ వ్యాఖ్యలు పోలీసుల నైతికతను దెబ్బతీస్తున్నాయని శ్రీకృష్ణదేవరాయులు లేఖలో పేర్కొన్నారు. జగన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

02

పోలీసుల అదుపులో

## గోరంట్ల మాధవ్

**నగరంపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలింపు**




**గుంటూరు, (నినాదం):** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతీపై వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ కుమార్‌పై దాడికి యత్నించిన ఆ పార్టీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను గుం టూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నా రు. అనంతరం అతడిని నగరంపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చేబ్రోలు కిరణ్‌ను పోలీస్ గురువారం అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని వాహనంలో గుంటూరు తరలించే క్రమంలో గోరంట్ల మాధవ్ అడ్డుకున్నారు. ఆ క్రమంలో అతడిపై గోరంట్ల మాధవ్ దాడికి యత్నిం చారు. అయితే మాధవ్ ప్రయత్నాన్ని గుంటూరు పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గుంటూరు నగరంలోని చుట్టుగుంట సెంటర్‌లో మాధవ్‌ను పోలీసులు పట్టుకున్నారు. అనంతరం అతడిని పీఎస్‌కు తరలించారు. మరోవైపు వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతీపై టీడీపీకి చెందిన చేబ్రోలు కిరణ్ కుమార్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్

2లో..

పెట్టుబడుల సాధన ఫలితాలు

## క్షేత్రస్థాయిలో కనిపించాలి

**రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న సంస్థలు ఉత్పత్తి మొదలు పెడితేనే లక్ష్యం చేరినట్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలన్నారు.**
**- అమరావతి, (నినాదం)**



సచివాలయంలో గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. మంత్రులు లోకేశ్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, సుభాష్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమల ఏర్పాటు ప్రతిపాదనలపై చర్చించిన సీఎం.. వాటికి ఆమోదం తెలిపారు. "సంస్థల ఏర్పాటు అనంతరం ఉద్యోగాలు పొందిన వారి వివరాలతో త్వరలో పోర్టల్ ఏర్పాటు చేస్తాం. ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు ఉంటాయి. కొత్తగా రాష్ట్రానికి రూ.31,167 కోట్ల పెట్టుబడులు, 32,633 ఉద్యోగాలు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు జరిగాయి. కూటమి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 5 సమావేశాలు నిర్వహించాం"అని అన్నారు.

గత ప్రభుత్వం రీ సర్వేను
**భ్రష్టు పట్టించింది'..**
మంత్రి అనగాని

2లో..

మళ్లీ ఖచ్చితంగా

## మనదే అధికారం

మీరు కోరుకున్న విధంగా జగన్ పాలన
**జగన్ 2. పాలన కోసం ప్రజలు ఎదురుచూపు**
చంద్రబాబు హామీలు విస్మరించి అబద్ధాలతో కాలక్షేపం
**పాత బీహార్‌లో ఎపి తయారయ్యింది..**
రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది
కర్నూలు జిల్లా నేతలతో వైకాపా అధినేత జగన్



**అమరావతి, (నినాదం):** ఈసారి కచ్చితంగా మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. జగన్ 2.పాలనలో మీకు కావాలనుకుంటున్న విధంగా జగన్‌ను చూస్తారంటూ ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో మరోసారి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఏపీ పాత బీహార్‌లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేసిన ఆయన.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు.. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు నాయుడు.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ దుయ్యబట్టారు..

తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశానికి హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు దిశా నిర్దేశం చేశారు. మంచి చేశాం కాబట్టే ఇవాళ వైసీపీ నేతలు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్తామన్నారు. ఆ ప్రస్థానంలో వైసీపీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా ఎదిగింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ విలువలు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన వైసీపీలో ఈ రెండింటినీ చూసి తనతో పాటుగా అందరూ అడుగులో అడుగు వేశారన్నారు.. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. పదిశాతం ప్రజలు జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబుకూడా చేస్తాడని నమ్మారు కాబట్టే 50 శాతం నుంచి 40 శాతానికి వైసీపీ ఓటు షేరు తగ్గింది.. చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు

2వ పేజిలో..

నేడు భారత్‌లో పర్యటించనున్న

## ఇటలీ ఉపప్రధాని..

వెల్లడించిన విదేశాంగ శాఖ
తజానీ విదేశాంగ మంత్రి జైశంకర్, వాణిజ్యశాఖ మంత్రి పీయూష్‌గోయల్‌లతో భేటీ



2వ పేజిలో..

వివక్షణ కోల్పోయిన

## ఎమ్మెల్యే గంటా..

ప్రభుత్వ ఉద్యోగిపై ఘాటు వ్యాఖ్యలు



2వ పేజిలో..

**అమరావతి, (నినాదం):** మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సహనం కోల్పోయారు. ప్రభుత్వ ఉద్యోగిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పళ్లు రాల కొడతా రాస్కెల్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. గాడిదలు కాస్తున్నారా, కళ్లు కనిపించడం లేదా అంటూ ధ్వజమెత్తారు. క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లిన గంటా శ్రీనివాసరావును పలువురు మహిళలు కలిశారు.

నటుడు పోసానికి


## బిగ్ రిలీఫ్




2వ పేజిలో..

## నేటినుంచి సలేశ్వరం జాతర

ఉదయం 7 నుంచి అటవీ ప్రాంతంలో అనుమతి





**అచ్చంపేట, (నినాదం):** చుట్టూ అడవి.. కొండలు.. కోనలు.. జలపాతాలు.. ప్రకృతి రమణీయతకు అద్దంపట్టే నల్లమల అటవీ ప్రాంతంలో దట్టమైన లోయ గుహలో వెలసిన లింగమయ్య దర్శనం పూర్వజన్మసుకృతంగా భావిస్తారు. అలాంటి సలేశ్వరం జాతర ఉత్సవాలు శుక్రవారము నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నెల11 నుంచి 13 వరకు జాతర ఉత్సవాలు జరుగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులకు అడవిలోకి అనుమతి ఇవ్వనున్నట్లు- అటవీశాఖ అధికారులు ప్రకటించారు. ఉత్సవాలకు సంబంధించి అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

5వ పేజిలో..

## విచక్షణ కోల్పోయిన ఎమ్మెల్యే గంటా..

### ప్రభుత్వ ఉద్యోగిపై ఘాటు వ్యాఖ్యలు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సహనం కోల్పోయారు. ప్రభుత్వ ఉద్యోగిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పళ్లు రాల కొడతా రాస్కెల్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. గాడిదలు కాస్తున్నారా, కళ్లు కనిపించడం లేదా అంటూ ధ్వజమెత్తారు. క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లిన గంటా శ్రీనివాసరావును పలువురు మహిళలు కలిశారు. ఎండాడ రాజీవ్ నగర్‌లో మంచి నీరు, డ్రైనేజీ సమస్యను వివరించారు. చాలా రోజుల నుంచి పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. దీంతో శానిటరీ ఉద్యోగి రవికి ఫోన్ చేసి పిలిపించారు. నీటి, డ్రైనేజీ సమస్యపై ఆరా తీశారు. అయితే శానిటరి ఉద్యోగి పొంతనలేని సమాధానం చెప్పారు. దీంతో ఆగ్రహానికి గురైన గంటా శ్రీనివాసరావు.. తాగేందుకు నీళ్లు కూడా ఇవ్వలేరా అంటూ మండిపడ్డారు. నోటికి వచ్చినట్లు మాట్లాడారు. ఇప్పుడు గంటా శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దీంతో ఉద్యోగుల పట్ల ఎమ్మెల్యే తీరు సరికాదనే అభిప్రాయం వినిపిస్తోంది.

## కాకాణి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

**నెల్లూరు,(నినాదం):** నెల్లూరు,ఏప్రిల్10(ఆర్ఎన్ఎ): వైకాపా నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం విడిచి వెళ్లకుండా ఈ చర్యలు తీసుకున్నారు. అన్ని ఎయిర్‌పోర్టులు, సీపోర్టులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. ఇప్పటికే కాకాణి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. మరోవైపు పోలీసులు మూడు సార్లు నోటీసులు ఇచ్చినా ఆయన విచారణకు హాజరు కాలేదు. 12 రోజులుగా కాకాణి, మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వీరి ఆచూకీ కోసం ఎస్పీ కృష్ణకాంత్ నేతృత్వంలో 6 పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో ముమ్మరంగా గాలిస్తున్నాయి. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, భారీ ఎత్తున పేలుడు పదార్థాల వినియోగంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఇప్పటికే క్వార్ట్జ్ అక్రమ తరలింపు, అట్రాసిటీ-, పోలీసులను దూషించిన కేసులను నమోదు చేశారు. తన అనుచరులతో కలిసి విదేశాలకు రూ.250 కోట్లకుపైగా విలువ చేసే క్వార్ట్జ్ ఎగుమతి చేసినట్లు- ఆరోపణలున్నాయి. ఈక్రమంలో విదేశాల నుంచి పెద్దమొత్తాల్లో నగదు బదిలీపై పూర్తిస్థాయిలో పోలీసులు ఆరా తీస్తున్నారు. పేలుడు పదార్థాలు సరఫరా చేసిన కంపెనీలు, కొన్ని వ్యక్తులు, వినియోగంపైనా దర్యాప్తు చేస్తున్నారు.

## విశాఖ మేయర్ పీఠం పోరు

**19న ప్రత్యేక కౌన్సిల్ సమావేశం**

**పోటాపోటీగా వైకాపా, టిడిపిల క్యాంపులు**

**విదేశాలకు తరలిన కార్పోరేటర్లు**

**విశాఖపట్నం, (నినాదం):** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయాలు అనూహ్యంగా మలుపులు తిరుగుతున్నాయి. పోటాపోటీ క్యాంప్ లు నడుపుతున్న టీడీపీ, వైసీపీలు శిబిరాలను విదేశాలకు తరలించాయి. దీంతో మేయర్ హరి వెంకట కుమారి అవిశ్వాస పరీక్ష మరింత ఉత్కంఠ రేపింది. గ్రేటర్ మేయర్ పీఠంపై కన్నేసిన టీడీపీ నో కాన్ఫిడెన్స్ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు ఏప్రిల్ 19న తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఎక్స్ ఆఫీస్ లో కలిపి మ్యాజిక్ ఫిగర్ 74 కాగా.. గ్రేటర్‌లో బలాబలాలపై కూటమి, వైసీపీ ఎవరి లెక్కలు వాళ్లవి.. బీజేపీ, జనసేనతో కలిసి తమ బలం 61కి పెరిగిందని.. మేయర్ పదవి దక్కించుకోవడం ఖాయం అనే ధీమా టీడీపీలో కనిపిస్తోంది.. అయితే, ఈ నెంబర్ గేమ్ ను వైసీపీ పట్టించుకోవడం లేదు. ఎక్స్ అఫీషియోతో కలిపి తమ సంఖ్యా బలం 37గా లెక్కేసుకుని అవిశ్వాసం వీగిపోవడం ఖాయం అనే అంచనాకు వచ్చింది. అటు, కూటమి.. ఇటు వైసీపీ రెండు చాలా కాన్ఫిడెంట్ గా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముందుగానే తన కార్పొరేటర్లను బెంగుళూరు తరలించింది. సమయం దగ్గర పడుతున్న తరుణంలో అనూహ్యంగా శిబిరాన్ని శ్రీలంకకు మార్చేస్తోంది. అందరూ కాల్పోయినా కొంత మందిని షిఫ్ట్ చేయడం అనివార్యంగా భావించినట్లు- తెలిసింది. అదే సమయంలో వైసీపీలో గెలిచి ఇటీ-వల కూటమిలో చేరిన కార్పొరేటర్లతో సంప్రదింపులు జరుగుతున్నాయి. ప్రస్తుత వ్యస్థ లెక్క ప్రకారం కూటమికి ఇద్దరు సభ్యులు అవసరం వుంది. దీంతో రీఛా టీడీపీ పూర్తి స్థాయి వ్యూహం పన్నుతున్నట్లు చేస్తోంది.మరోవైపు, సంఖ్యాబలం కాపాడుకోవడం ఇప్పుడు కూటమికి పెద్ద టాస్క్. దీంతో కార్పొరేటర్లు జంప్ కాకుండా భీమిలిలో నడుస్తున్న క్యాంప్ ను మలేషియాకు తరలించింది. తొలి ప్రయత్నంలో 26 మంది విదేశాలకు జంప్ అయ్యారు. నిజంగానే మేయర్ ను దించే సంఖ్యాబలం ఉంటే విదేశాల్లో శిబిరాలు ఎందుకో చెప్పాలని వైసీపీ ప్రశ్నిస్తోంది. మేయర్‌పై అవిశ్వాసం ప్రకటించిన కూట మి.. ఇప్పుడు డిప్యూటీ- మేయర్‌కు నోటీసులు ఇచ్చింది. డిప్యూటీ మేయర్ శ్రీధర్ ను తప్పించాలని భావిస్తుండగా.. జనసేన ఓటు కీలకంగా మారింది.. మొత్తం పార్టీకి 11మంది సభ్యులు ఉండగా.. క్యాంప్ రాజకీయాలు వద్దని హైకమాండ్ వారించినట్లు తెలిసింది. అయితే, మేయర్ పై అవిశ్వాసం ఆషామాషీ వ్యవహారం కాదని అర్థం కావడంతో అధికార, విపక్షాలు వ్యూహాలు రాటుదేలుతున్నాయి.

## గోరంట్లను ఏం చేస్తారో..

# భయంగా ఉంది:

**మాజీ మంత్రి అంబటి**



**అమరావతి, (నినాదం):** ఐటీడీపీ మాజీ నేత కిరణ్ అరెస్ట్ నేపథ్యంలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను గుంటూరు నగరంపాలెం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే గోరంట్లను అదుపులోకి తీసుకోవడంపై మాజీ మంత్రి అంబటి రాంబాబు భయాందోళన వ్యక్తం చేశారు. గోరంట్లను స్టేషన్ వెనుక నుంచి తీసుకెళ్లారని తెలిపారు. నగరంపాలెం పీఎస్‌కు తమను అనుమతించలేదని, మాధవ్‌ను ఏం చేస్తారో అని భయంగా ఉందన్నారు. ఐటీడీపీ కార్యకర్త కిరణ్ దారుణంగా మాట్లాడాడని మండిపడ్డారు. కిరణ్‌ను అరెస్ట్ చేసి డ్రామా ఆడుతున్నారని అంబటి ఆరోపించారు.

## చర్లపల్లి - శ్రీకాకుళం మధ్య

# 24 వేసవి ప్రత్యేక రైళ్లు

**విజయవాడ, (నినాదం):** వేసవి సెలవుల రద్దీని దృష్టిలో పెట్టుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. చర్లపల్లి-శ్రీకాకుళం రోడ్డు మధ్య మొత్తం 24 సర్వీసులు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఏప్రిల్ 11 నుంచి జూన్ 27 వరకు ప్రతి శుక్రవారం చర్లపల్లి- శ్రీకాకుళం రోడ్డు రైలు (07025)బీ ఏప్రిల్ 12వ తేదీ నుంచి జూన్ 28 వరకు ప్రతి శనివారం శ్రీకాకుళం రోడ్డు- చర్లపల్లి (07026) మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. ఇరువైపులా నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెన పల్లి, గుంటూరు, విజయ వాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, యలమంచిలి, అనకా పల్లి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి స్టేషన్లలో ఈ రైళ్లు ఆగుతాయి. ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్



కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. ఈ రైళ్లు ఏ సమయానికి బయల్దేరుతాయనే వివరాలను మాత్రం ప్రకటనలో పేర్కొనలేదు. దీంతో పాటు తిరుప తి-సాయినగర్ శిర్డీ మధ్య నడిచే 07637/07638 ప్రత్యేక రైళ్లను జూన్ 30 వరకు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది.

## పోలీసు వ్యవస్థకి వైఎస్ జగన్

# క్షమాపణ చెప్పాలి..

**ఎంపీ పురందేశ్వరి**



**అమరావతి, (నినాదం):** శాంతిభద్రతలను కాపాడటం కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టే పోలీసులపై వైకాపా అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు సరికాదని భాజపా ఎంపీ పురందేశ్వరి మండిపడ్డారు. వారు ఎన్నో కష్టతరమైన పరీక్షల్లో నెగ్గి పోలీస్ యూనిఫామ్ సంపాదించుకుంటారని తెలిపారు. పోలీసుల్లో మహిళలూ ఉన్నారన్న విషయం మర్చిపోయి జగన్ చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. పోలీసు వ్యవస్థకు ఆయన క్షమాపణలు చెప్పాలని పురందేశ్వరి డిమాండ్ చేశారు.

## 28 మంది డీఎస్పీలు బదిలీ

**అమరావతి, (నినాదం):** రాష్ట్రంలో 28 మంది డీఎస్పీ(సివిల్)లు బదిలీ అయ్యారు. ఈ మేరకు పోలీసు శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వెయింటింగ్‌లో ఉన్న కొంతమంది డీఎస్పీలకు కొత్తగా పోస్టింగ్ ఇచ్చారు. ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని పోలీసు శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

## పోలీసుల అదుపులో గోరంట్ల మాధవ్

అయింది. దీంతో టీడీపీ అధిష్టానం వెంటనే స్పందించింది. చేబ్రోలు కిరణ్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. అక్కడితో ఆగకుండా అతడిని వెంటన అరెస్ట్ చేయాలంటూ గుంటూరు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో చేబ్రోలు కిరణ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత అతడిని గుంటూరు తరలిస్తుండగా.. ఈ విషయం తెలుసుకున్న గోరంట్ల మాధవ్ వెంటనే అలర్ట్ అయ్యారు. ఆ క్రమంలో చేబ్రోలు కిరణ్‌పై దాడి చేసేందుకు ఉద్యుక్తుడయ్యారు. దీంతో చేబ్రోలు కిరణ్‌ను తీసుకు వెళ్తున్న వాహనాన్ని అడ్డుకొని... అతడిపై దాడికి యత్నించడంతో.. గోరంట్ల మాధవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## కిరణ్‌పై 4 కేసులు.. గుంటూరు ఎస్పీ క్లారిటీ



**గుంటూరు, (నినాదం):** ఐటీడీపీ మాజీ నేత చేబ్రోలు కిరణ్ పై నాలుగు కేసులు నమోదు చేసినట్లు గుంటూరు ఎస్పీ సతీశ్ తెలిపారు. కిరణ్‌ను అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్ జగన్ భార్య భారతి పై కిరణ్ అసభ్యకరంగా మాట్లాడారని ఆయన తెలిపారు. మాజీ మంత్రి విడుదల రజిని ఇచ్చిన ఫిర్యాదుపైనా కిరణ్‌పై కేసు నమోదు చేశామని ఎస్పీ సతీశ్ తెలిపారు. కాగా వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్‌పై టీడీపీ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐటీడీపీ నుంచి సస్పెండ్ చేసింది. కిరణ్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ఆయనను గుంటూరు పోలీసులు అరెస్ట్ చేసి ఎస్పీ కార్యాలయానికి తరలించారు. ఈ మేరకు కిరణ్‌పై నమోదైన కేసులకు సంబంధించి ఎస్పీ సతీశ్ పూర్తి స్పష్టత ఇచ్చారు.

## గత ప్రభుత్వం రీ సర్వేను భ్రష్టు పట్టించింది'..

**మంత్రి అనగాని సంచలన వ్యాఖ్యలు**



**అమరావతి, (నినాదం):** రాష్ట్రంలో రీ సర్వే ప్రతిష్టాత్మకంగా సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ సర్వేలో పాల్గొంటున్న ఉద్యోగులు, అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు. పొలం గట్లపై తిరుగుతూ ఉద్యోగులు సర్వే చేస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఇవాళ(ఏప్రిల్ 10) జాతీయ సర్వే దినోత్సవం సందర్భంగా భూ యజమానులకు, సర్వే శాఖ ఉద్యోగులకు మంత్రి అనగాని శుభాకాంక్షలు తెలిపారు. రైతుల, భూ యజమానుల హక్కులను రక్షించే విధంగా పొలం గట్లపైన తిరుగుతూ సర్వే ఉద్యోగులు కష్టపడుతున్నారు. గత ప్రభుత్వం రీ సర్వేను భ్రష్టు పట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం రీ సర్వేను తప్పుల తడకగా నిర్వహించింది. మా ప్రభుత్వం ఆ తప్పులను సరి చేస్తుంది. రీ సర్వేను ఎంతో పకడ్బందీగా చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. అందులో సర్వే శాఖ ఉద్యోగులు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలియజేశారు.

# ఉగ్రవాదులందరినీ ఏరేయాలి

## కసబ్ మాదిరిగా అందరికీ ఉరేయాల్సిందే: దేవికా రోటావన్

**న్యూఢిల్లీ, (నినాదం):** ముంబయి ఉగ్రదాడి ఘటనలో కీలక సూత్రధారి తహవ్వూర్ రాణా భారత్‌కు చేరుకున్నాడు. అమెరికా నుంచి ఢిల్లీ విమానాశ్రయానికి అతడిని తీసుకొచ్చారు. బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో అతడిని ఎన్ఐఏ ప్రధాన కార్యాలయానికి తరలించినట్లు సమాచారం. దీంతో ఎన్ఐఏ ప్రధాన కార్యాలయం వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. తహవ్వూర్ రాణాను భారత్‌కు తీసుకురావడంపై ముంబయి దాడుల్లో బాధితురాలు, ఉగ్రవాది అజ్మల్ కసబ్‌ను గుర్తించడంలో కీలక సాక్షిగా ఉన్న దేవికా రోటావన్ హర్షం వ్యక్తం చేశారు. అతడిని అమెరికా నుంచి తీసుకురావడం భారత ప్రభుత్వం సాధించిన పెద్ద విజయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ... తహవ్వూర్ రాణాను తీసుకొచ్చినందుకు భారత్, అమెరికా ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. పాకిస్థాన్‌లో ఇప్పటికీ దాగి ఉన్న ఉగ్రవాదులను పెంచి పోషించేవారి పేర్లు బయటకు రావొచ్చు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ సర్కార్ కృషిచేస్తోంది.

పాకిస్థాన్‌లో దాగి ఉన్న ఉగ్రవాదులతో పాటు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సరే.. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చేవారిని శిక్షించాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.. అజ్మల్ కసబ్ మాదిరిగా ఉగ్రవాదులకు మరణ దండన విధించాలి. పాకిస్థాన్‌లో ఉన్న దావూద్ ఇబ్రహీం, హఫీజ్ సయీద్ ఇతర కీలక సూత్రధారులను భారత్‌కు తీసుకొచ్చి ఉరిశిక్ష విధించాలి. ఇప్పటికీ పొరుగు దేశంలో ఉన్న ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారిని, కసబ్ లాంటి కిరాతకుల్ని తయారుచేసే వారిని అంతం చేయాలి. అప్పుడే ముంబయి దాడల్లో బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ముంబయి దాడి ఘటన రోజును గుర్తు చేసుకున్న ఆమె.. కసబ్‌ను చూపెట్టినప్పుడు తనకెవరైనా తుపాకీ ఇస్తే కాల్చేద్దామనుకున్నానన్నారు. అప్పుడు తన వయస్సు పదేళ్లనని చెప్పారు. ముంబై దాడిలో 10 మంది ఉగ్రవాదులు ముంబయిలోని వివిధ ప్రాంతాల్లో విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 166 మంది అమాయకులను పొట్టనబెట్టుకోవడం యావత్ ప్రపంచాన్ని తీవ్ర విషాదానికి గురిచేసింది.

## రేపు భారత్‌లో పర్యటించనున్న

# ఇటలీ ఉపప్రధాని..

**వెల్లడించిన విదేశాంగ శాఖ**

**తజానీ విదేశాంగ మంత్రి జైశంకర్, వాణిజ్యశాఖ మంత్రి పీయూష్‌గోయల్‌లతో భేటీ**

**న్యూఢిల్లీ, (నినాదం):** ఇటలీ ఉపప్రధాని, ఆ దేశ విదేశాంగ మంత్రి ఆంటోనియో తజానీ శుక్రవారం భారత్‌లో పర్యటించనున్నారు. రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఆయన ఇండియాకు రానున్నారు. ఈ సందర్భంగా తజానీ విదేశాంగ మంత్రి జైశంకర్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ లతో భేటీ అవుతారని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతోనూ ఆయన సమావేశమవుతారని పేర్కొంది. ఫిబ్రవరిలో భారత్, ఇటలీ ప్రతినిధులు చర్చలు జరిపారు. వ్యవసాయం, రక్షణ, అంతరిక్షం, మౌలిక సదుపాయాలు, రవాణా వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడం పై డిస్కస్ చేశారు. అలాగే ఈ కీలక రంగాలలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచడానికి, దానిని సంబంధించిన మార్గాలను అన్వేషించడానికి పీయూష్ గోయల్ ఇటలీ విదేశాంగ కార్యదర్శి మరియా త్రిపొడి, భారత్‌లోని ఇటలీ రాయబారి ఆంటోనియో బార్టోలితోనూ సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలోనే తజానీ పర్యటనపై ఆసక్తి నెలకొంది.

## తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై కేసు నమోదు



**అనంతపురం, (నినాదం):** వైకాపా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డిపై కేసు నమోదైంది. శ్రీసత్యసాయి జిల్లా రామగిరి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఇటీవల పాపిరెడ్డిపల్లెలో వైకాపా అధ్యక్షుడు జగన్ పర్యటన సందర్భంగా హెలికాప్టర్ వద్ద తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో కొంతమంది వైకాపా కార్యకర్తలు రాళ్లదాడికి పాల్పడటంతో పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. గాయపడిన కానిస్టేబుల్ ఫిర్యాదుతో గురువారం తోపుదుర్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. జగన్ భద్రతపై పోలీసులు చేసిన సూచనలను మాజీ ఎమ్మెల్యే పాటించలేదని కానిస్టేబుల్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జగన్ హెలికాప్టర్ దిగకముందే వైకాపా కార్యకర్తలు దూసుకొచ్చారన్నారు. ఆపై హెలికాప్టర్‌పై పిడిగుద్దులు గుద్దినట్లు- ఫిర్యాదులో పేర్కొన్నారు. హెలిప్యాడ్ వద్ద కార్యకర్తలను తోపుదుర్తి రెచ్చగొట్టినట్లు-.. భద్రతా వైఫల్యంగా చూపేందుకు ప్రయత్నం చేసినట్లు పోలీసుల విచారణలో నిర్ధరణ అయింది.

# మళ్లీ ఖచ్చితంగా మనదే అధికారం

బడ్జెట్లు పెట్టిన చంద్రబాబు హామీలు నెరవేరుస్తాడని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నా... హామీలు అమలు చేయాలంటే భయం వేస్తుందంటూ చంద్రబాబు రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నారన్నారు. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆయన ఆరోపించారు.. వైసీపీ అన్నా.. వైసీపీ కార్యకర్త అన్నా కూడా చంద్రబాబుకు భయం. హామీల అమల్లో, పాలనలో ఘోరంగా ఆయన విఫలమయ్యారు. టీడీపీ కేడర్, నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలకు దగ్గరకు వెళ్తే కచ్చితంగా నిలదీస్తారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతి గ్రామంలోనూ మద్యం షాపులు, బెల్టుషాపులు యధేచ్చగా వెలిశాయి. పేకాట క్లబ్బులు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు నడుస్తున్నాయి. వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. చంద్రబాబు పాలనలో ఆరు నెలలు తిరక్కముందే ప్రజలకు తోడుగా మనం నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది.. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో వైసీపీ 10కి 9 చోట్ల గెలిచింది.. అక్కడ గెలవాల్సింది వైసీపీ అయితే అక్కడ ఎన్నికను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరించే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై, ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్‌లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ టీడీపీకి అనుకూలంగా ఓటేయమని బెదిరించారు. వైసీపీ పార్టీ ఎంపీటీ-సీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బైండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే పార్టీ జిల్లా అధ్యక్షురాలు మీద, ఇన్‌ఛార్జి మీద కేసులు పెట్టారు. దీని తర్వాత మన పార్టీ తరపున యాక్టివ్‌గా ఉన్న లింగమయ్యను హత్యచేశారని ఆరోపించారు.. ఇంతలా దిగజారిపోవాల్సిన అవసరం ఉందా.. ఇలాంటి పరిస్థితుల మధ్య మనం యుద్ధం చేస్తున్నాం.. కష్టాలు అనేవి శాశ్వతంగా ఉండవు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడాలి.. వైసీపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది.. జగన్ 2. లో ప్రతి కార్యకర్తకు జగన్ భరోసాగా ఉంటాడని స్పష్టం చేశారు.. సమావేశానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు..

## ఏలూరు శివారులో

# భారీ అగ్నిప్రమాదం...

**ఐదు కోట్ల మేర నష్టం..!**



**ఏలూరు, (నినాదం):** ఏలూరు శివారులో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సోమవరప్పాడు దుర్గ క్యాయర్ ఇంపెక్స్ ఫ్యాక్టరీ లో మంటలు ఎగిసిపడుతున్నాయి. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లారు. ఫ్యాక్టరీలో చెలరేగిన మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. మధ్యాహ్నం లంచ్ సమయంలో ఈ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సమయంలో ఫ్యాక్టరీలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే మంటల్లో మూడు నుంచి ఐదు కోట్ల మేర ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ ఘటనతో యాజమాన్యం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతోంది. మరోవైపు ఈ ఘటనతో స్థానికంగా టెన్షన్ వాతావరణం కొనసాగింది. మంటలతో పాటు నల్లని పొగలు అలముకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అటు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిహార్‌లో భారీ వర్షాలు..

### 19 మంది మృతి

అంతేగాక పలు చోట్ల భారీగా పంట నష్టం జరిగినట్లు తెలుస్తోంది. తాజా పరిస్థితులపై బిహార్ సీఎం నీతీశ్ కుమార్ స్పందించారు. ప్రాణ నష్టంపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. పంట నష్టాన్ని అంచనా వేసి సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు తుపాను నేపథ్యంలో భారత వాతావరణ శాఖ(ఐఎండీ) రాష్ట్రానికి హెచ్చరికలు జారీ చేసింది. ఏప్రిల్ 12 వరకు రాష్ట్రమంతా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కొనసాగే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో వడగళ్ళు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పిడుగులు పడే సమయంలో బహిరంగ ప్రదేశాలకు వెళ్లొద్దని తెలిపింది. దర్భంగా, సమస్తిపూర్, మధుబని, ముజఫర్‌పూర్, సీతామరి, శిభార్, తూర్పు చంపారన్‌లలో గోధుమ, మామిడి పంటలకు అపార నష్టం వాటిల్లినట్టు తెలుస్తోంది.

## నేటినుంచి రెండ్రోజులు

# తుంబురతీర్థ ముక్కోటి

**భారీగా ఏర్పాట్లు చేసిన టిటిడి**



**తిరుమల, (నినాదం):** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి సన్నిధి తిరుమలలో రెండు రోజుల పాటు- 'తుంబురతీర్థ ముక్కోటి' జరగనుంది. తిరుమల శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి 11,12వ తేదీల్లో ఘనంగా జరుగనుంది. తీర్థానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా టిటిడి విస్తృత ఏర్పాట్లు- చేపట్టింది. ఇందులో భాగంగా తుంబురు తీర్థానికి ఈ రెండురోజుల్లో ఉదయం 5 నుండి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, త్రాగునీరు అందిస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటు-లో ఉంచనున్నారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండటంతో 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు. భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టె-లు తీసుకురాకూడదని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. పోలీసుశాఖ, అటవీశాఖ, విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. తీర్థానికి వెళ్లే మార్గంలో సూచి బోర్డులు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గోగర్భం డ్యామ్ సర్కిల్ నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తారు. ప్రైవేట్ వాహనాలకు అనుమతి ఉండదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాల్సిందిగా భక్తులకు టిటిడి విజ్ఞప్తి చేయడమైనది. ముక్కోటికి వచ్చే భక్తులను పాపవినాశనం నుంచి తిరుమలకు అనుమతించనున్నట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తామని అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చేందుకు అవకాశం ఉన్నందున తిరుమల-పాపవినాశనం మార్గంలో ప్రైవేటు- వాహనాలకు అనుమతి నిలిపివేశామని తితిదే అధికారులు తెలిపారు. తుంబురతీర్థ ముక్కోటికి భక్తులు ఆర్టీసీ బస్సుల ద్వారా వెళ్లాలని సూచించారు. పౌర్ణమి సందర్భంగా తుంబురుతీర్థంలో పుణ్యస్నానాలు చేస్తే అంతా శుభం కలుగుతుందని భక్తకోటి విశ్వాసం. తిరుమలకు ఉత్తర దిక్కులో 16 కి.మీ. దూరంలో అటవీ ప్రాంతంలో ఉంటుందీ క్షేత్రం. ఒక ప్రళయకాలంలో తుంబురుడనే గంధర్వుడు ఈ తీర్థంలో మునగడంతో పునీతుడయ్యాడు. ప్రళయానికి గుర్తుగా ఇక్కడ కొండ చీలి ఉంటుంది. అక్కడే తుంబురతీర్థం ఉంటుంది.

## వ్యభిచార గృహాలతో

# సంబంధం

ఈ మేరకు న్యూయార్క్ పోస్ట్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఆ వ్యభిచార గృహాల్లో గడిపి, ఎక్కువ మొత్తంలో చెల్లించిన వారిజాబితాలో ఆయన పేరు కూడా ఉందని బోస్టన్ ఏరియా కోర్టుకు సమర్పించిన పత్రాల్లో ఉన్నట్లు పేర్కొంది. వైద్యులు, న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ కాంట్రాక్టర్లకు చెందిన ప్రత్యేక గ్రూప్‌లో అనురాగ్ పేరు ఉందని విచారణాధికారులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో తమ బాస్ పేరు ఉండటంతో గ్రేడియంట్ సంస్థ సిబ్బంది ఆందోళన వ్యక్తంచేశారు. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే సంస్థ మాత్రం అనురాగ్‌కు మద్దతు ప్రకటించడంతో పాటు- న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని వ్యక్తంచేసింది. బోస్టన్‌లో గ్రేడియంట్ సంస్థను స్థాపించిన వారిలో అనురాగ్ ఒకరు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో పాఠశాల విద్యను పూర్తి చేసిన ఆయన.. 2006లో యూనివర్సిటీ- ఆఫ్ మిస్సోరి-కొలంబియా నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా పొందారు.

## నటుడు పోసానికి బిగ్ రిలీఫ్



**అమరావతి, (నినాదం):** సినీ నటుడు, వైసీపీ మాజీ నేత పోసాని కృష్ణమురళికి హైకోర్టు లో ఊరట లభించింది. నటుడు పోసాని దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై నేడు(గురువారం) హైకోర్టు విచారణ చేపట్టింది. తనపై నెల్లూరు పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేశారని దానిని క్వాష్ చేయాలని కోరుతూ పోసాని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు పలువురిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని పోసాని పై కేసులు నమోదయ్యాయి. కొద్ది రోజుల క్రితమే ఆయన బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సూళ్లూరుపేట పోలీసులు నమోదు చేసిన కేసులో తదుపరి చర్యలపై పోసాని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో పోసాని పిటిషన్ పై ఈ రోజు విచారణ జరిపిన న్యాయస్థానం కేసు పై తదుపరి చర్యలు నిలిపివేస్తూ స్టే ఇచ్చింది. కేసులో విచారణ అధికారిగా ఉన్న మురళీ కృష్ణ పై ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరించారని సీరియస్ అయింది.

# నేటినుంచి సలేశ్వరం జాతర

జాతరకు వివిధ రాష్ట్రాల నుండి లింగమయ్య స్వామివార్లను దర్శించుకునేందుకు లక్షల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నది. సలేశ్వరం వెళ్లే దారిలో చెంచు గుడ రాల మీదుగా దట్టమైన అడవి మధ్య నుంచి రాళ్లు, రప్పలు, లోయలలోదిగి వెళ్లాల్సి ఉం టుంది. అక్కడికి వెళ్లడానికి వాహనాల సౌకర్యం ఉండదు. ఇది శ్రీశైలం అడవులలోని ఒక ఆదిమవాసి యాత్ర స్థలము. ఇక్కడ ప్రతి ఏడాది ఒకసారి మాత్రమే జాతరజరుగుతోంది. ఈ జాతర ఉగాది వెళ్లిత తర్వాత తొలిచైత్ర పౌర్ణమికి మొదలౌతుంది. శ్రీశైలనికి 60కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. అడవిలో నుంచి ఫరహబాద్ మీదుగా 30 కిలో మీటర్ల వరకువాహన ప్రమాణం చేయాల్సి ఉంటుంది. ఇందులో 30 కిలో మీటర్లు వాహన ప్రయాణం, అక్కడి నుంచి 5 కిలో మీటర్లు కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ ఈశ్వరుడు లింగరూపంలో దర్శనమిస్తాడు.ఇక్కడ శంకరుడు లోయలో ఉన్న గుహలో దర్శనమిస్తాడు. ఇక్కడ సంవత్సరంలో 3 రోజులు మాత్రమే ఈ అడవి లోకి అనుమతి ఉంటుంది. ఇక్కడ జలపాతా నికి సందర్శకులు, భక్తులు అందరు ముగ్దులు అవుతారు. ఇది నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అడవులలో ఉంది. శ్రీ శైలం - హైదరాబాద్ వెళ్లే రహదారిలో శ్రీశైలం అటవీప్రాంతంలో శ్రీశైలం దారినుండి పక్కదారిలో ఫరహబాద్ పులిబొమ్మ నుండిలోపలికి వెళ్లాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుండి వచ్చేవారు 130కి.మీ. ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రం నుండి వచ్చేవారు 100 కి.మీ, నల్లగొండ జిల్లా నుండి వచ్చే వారు 150 కి.మీ దూరం ప్రయాణం చేసిన తర్వాత మన్ననూర్ గ్రామానికి చేరుకోవాల్సి ఉంటు-ంది. అక్కడి నుండి శ్రీశైలం- హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారి మీదుగా మన్ననూర్ నుండి 15 కి.మీ దూరంలో ఉన్నఫరహాబాద్ చౌరస్తాకు చేరుకోవాలి. అక్కడి నుంచి పూర్తిగా దట్టమైన అటవీమార్గన సుమారు 30 కిలో మీటర్ల దూరంలో దట్టమైన అడవిప్రాంతంలో రాంపూర్పెంటకు చేరుకోవాలి. అక్కడి నుండి మరో 2 కి.మీ. దూరం ఆటోల ద్వారా వెళ్లే ప్రధాన మార్గం వద్దకు చేరుకోవాలి. అక్కడినుండి మరో 3 కి.మీ దూరం కాలినడకన కొండలు, గుట్టలు దాటు-కుంటూ సలేశ్వరం గుడివద్దకు సాహసయాత్ర చేయాల్సి ఉంటు-ంది. రెండో మార్గం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని అప్పాయిపల్లి గ్రామం మీదుగా కాలినడకనతో పాటు ట్రాక్టర్ల ద్వారా కొండలు, గుట్టల నుండి సాహసంగా సలేశ్వరం చేరుకోవాల్సి ఉంటుంది. ఫరహాబాద్ నుండి పదికిలోమీటర్ల దూరం వెళ్లగానే రోడ్డు ప్రక్కన నిజాం కాలం నాటి పురాతన కట్టడం కనబడుతుంది. నల్లమల అటవీప్రాంతం, వన్య ప్రాణులను సంరక్షణకు సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ అధికారులు అన్నారు. ఆరోగ్యంగా ఉన్న వాళ్లు మాత్రమే రాగలరు. ఈ నెల 11, 12, 13 వరకు 3రోజులపాటు సలేశ్వరం జాతరకు అనుమతి ఉంటుంది. చెంచుల ఆచార వ్యవహారాల ప్రకారం జాతరలు నిర్వహించుకునేందుకు ఆటవీశాఖ ఆటంకం కల్గించదు. సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులు అటవీ పరిసరప్రాంతాల్లో ఎ÷-లాస్టిక్ వాడకం, బీడీ, చుట్ట, సిగరెట్ కాల్చడాన్ని పూర్తిగా నిషేధించారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్ లోన్ సెంటర్- గన్‌ఫౌండ్రి, మెజ్జనైన్ ఫ్లోర్, గన్‌ఫౌండ్రి బ్రాంచ్, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్- 500001

### స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయము)

రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించమని వారిని కొరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, సదరు చట్టంలోని రూల్ 9తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు ఈ క్రింద తెలిపిన స్థిరాస్తిని దిగువ సంతకముదారు 07.04.2025న స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదని ఒకవేళ జరిపినట్లయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర.సం | రుణగ్రహీత(లు) యజమాని(లు) పేరు & చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి వివరణ | రావల్సిన బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1) శ్రీమతి ఐతగాని సంతోషా భర్త శ్రీ ఎ. అశోక్ కుమార్, 2) శ్రీ ఎ. అశోక్ కుమార్ తండ్రి శ్రీ ఎ. యాదయ్య, ఇం.నెం.7-3-19/18, రెడ్డి కాలనీ, బాలరాంగూడ, సాగర్ క్రాస్ రోడ్స్, రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 500079. కార్యాలయం చిరునామా : శ్రీమతి ఐతగాని సంతోషా భర్త శ్రీ ఎ. అశోక్ కుమార్, మెస్సర్స్ ఇన్ఫోసిస్ లిమిటెడ్, పోచారం, ఘట్‌కేసర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 500038. ఖాతా నెం.37897696262, 37897701331, డిమాండ్ నోటీసు : 28.01.2025, బ్రాంచ్ : గన్‌ఫౌండ్రి | శ్రీమతి ఐతగాని సంతోషా భర్త శ్రీ అశోక్ కుమార్ ఐతగాని పేరున జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఎల్.బి.నగర్ వద్ద నమోదైన సేల్ డీడ్ నెం.24078/2016, తేది: 19.09.2016 ప్రకారం రిజిస్ట్రేషన్ జిల్లా, రిజిస్ట్రార్ కార్యాలయం రంగారెడ్డి ఈస్ట్ ఎల్.బి.నగర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎల్.బి.నగర్ సర్కిల్ బ్లాక్ నెం.7, వార్డు నెం.8 క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, కర్మన్‌ఘాట్ గ్రామంలోని భాగ్యనగర్ కాలనీలో గల సర్వే నెం.లు : 22 & 23 భాగాలలో 241 చ.గ.లు లేదా 201.50 చ.మీ.ల విస్తీర్ణం ప్లాట్ నెం.46 గల ఖాళీ భూమి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : 30' వెడల్పు రోడ్, దక్షిణం : పొరుగువారి భూమి, తూర్పు : ప్లాట్ నెం.47, పడమర : ఖాళీ స్థలం. | తేది: 28.01.2025 నాటికి రూ. 89,89,787/- + దానిపై వడ్డీ, చార్జీలు & అనుషంగిక ఖర్చులు అదనము. |

ప్రదేశం: హైదరాబాద్, తేది : 07.04.2025 — సం/- అధీకృత అధికారి

## హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్, గుజరాత్, పిన్ కోడ్- 380009.
బ్రాంచ్ : శ్రీబాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ- 500016.

### (అనుబంధం-IV) స్వాధీనతా ప్రకటన రూల్ 8(1) చూడండి (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8&9తో చదువబడు సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు రుణ ఖాతా నెం.లు: 5979982, 12942699$ సంబంధించి దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారు 1) గోల్డెన్ గ్రానైట్స్, సర్వే నెం. 203/ఎ, తెల్దారుపల్లి, ఖమ్మం, ఖమ్మం-507003, తెలంగాణ, 2) వినోద్ కుమార్ ఝువా తండ్రి సంపత్ కుమార్ ఝువార్, సర్వే నం. 203/ఎ, తెల్దారుపల్లి, ఖమ్మం-507003, తెలంగాణ, 3) రతీమీనాక్షి తండ్రి సంపత్ కుమార్, సర్వే నెం. 203/ఎ, తెల్దారుపల్లి, ఖమ్మం-507003, తెలంగాణ, 4) నీలేశ్వరి తండ్రి బ్రిజ్మోహనరథి, ఇం.నెం. 5-1-660, ఫ్లాట్ నం. 23, సిఆర్‌జి ఎన్‌క్లేవ్, కవిరాజ్ నగర్, ఖమ్మం-507002, తెలంగాణ, 5) సంపత్ కుమార్ ఝువార్ తండ్రి జై నారాయణ్, ఫ్లాట్ నం. 401, ఆర్‌కె ప్లాజా, ఖమ్మం-507003, తెలంగాణ, 6) ఝువెరార బాయి తండ్రి పూనంచంద్, ఫ్లాట్ నం. 401, ఆర్‌కె ప్లాజా, ఖమ్మం-507003, తెలంగాణ, 7) ఝువెర్ సీమా తండ్రి గోపికిషన్, ఫ్లాట్ నం. 401, ఆర్‌కె ప్లాజా, ఖమ్మం-507003, తెలంగాణ, 8) రాజేష్ కుమార్ ఝువర్ తండ్రి జై నారాయణ్ ఝువార్, ఇం.నెం. 401, ఆర్‌కె ప్లాజా, ఖమ్మం-507003, తెలంగాణ, 9) సంపత్ కుమార్ ఝువార్ తండ్రి జై నారాయణ్ ఝువార్, ఇం.నెం. 401, సిఆర్‌జి ప్యారడైజ్ అపార్ట్‌మెంట్స్, కవిరాజ్ నగర్, సివి రమణ కాలేజీ పక్కన, ఖమ్మం-507002, తెలంగాణ, 10) ఝువెర్ సీమ తండ్రి గోపి క్రిషన్లోయ, ఇం.నెం. 15-8-886, ఆర్‌కె ప్లాజా, మమత హాస్పిటల్ రోడ్, ఖమ్మం-507001, తెలంగాణ, 11) రాజేష్ కుమార్ ఝువార్ తండ్రి సంపత్ కుమార్ ఝువార్, ఇం.నెం. 4-2-200, ఫ్లాట్ నం. 405, సిఆర్‌జి ప్యారడైజ్ అపార్ట్‌మెంట్, కవిరాజ్ నగర్, ఖమ్మం-507002, తెలంగాణ, 12) రతీమీనాక్షి తండ్రి సంపత్ కుమార్ ఝువెర్, ఇం.నెం. 5-1-660, ఫ్లాట్ నంబర్ 203, సిఆర్‌జి ఎన్‌క్లేవ్, కవిరాజ్ నగర్, ఖమ్మం-507002, తెలంగాణ వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము తేది: 10.09.2024 నాటికి రూ. 20,18,064/- (రూపాయలు ఇరవై లక్షల పద్దెనిమిది వేల అరవై నాలుగు మాత్రమే)లను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రూల్ 8 మరియు 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలియజేయబడిన ఆస్తిని దిగువ సంతకందారు 2025వ సంవత్సరము, ఏప్రిల్ 10వ తేదీన స్వాధీనము చేసుకోవడమైనదని దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ జరిపినట్లయితే మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తము రూ. 20,18,064/- (రూపాయలు ఇరవై లక్షల పద్దెనిమిది వేల అరవై నాలుగు మాత్రమే) మరియు దానిపై వడ్డీ & ఛార్జీల క్రింద వర్తించును.
సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 8 సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారుల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.
**సెక్యూరిటీలు-1 యొక్క షెడ్యూల్:** ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, తెల్దారుపల్లి గ్రామం వద్ద ఉన్న ఎ.0.23 1/2 గుంటలు (2843.50 చ.గ.లు) విస్తీర్ణము గల సర్వే నెం. 203/ఎఎ, ఎన్ లో పూర్తి మెషినరీతో శిథిలావస్థమైన గోల్డెన్ గ్రానైట్స్ ఇండస్ట్రియల్ ఆస్తితో భూమి యావదాస్తి. **ఉత్తరం:** తోట రామ్‌చంద్ర రెడ్డి యొక్క వ్యవసాయ భూమి, **దక్షిణం:** బంజరు భూమి, **తూర్పు:** రోడ్డు, **పడమర:** తోట రామ్‌చంద్ర రెడ్డి యొక్క వ్యవసాయ భూమి.

తేది: 10-04-2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశము: హైదరాబాద్ — హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

## మల్కాజిగిరి జిల్లా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్10,(నినాదం న్యూస్):** మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా పట్టణ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా గురువారం మల్కాజిగిరి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు.
ఈ సందర్భంగా, ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహిస్తున్న సాదారం శిబిరాన్ని ఆమె పరిశీలించారు. శిబిరంలో పాల్గొన్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, సిబ్బంది, లబ్ధిదారులతో మాట్లాడుతూ శిబిరం నిర్వహణ తీరును సేవలు సమర్థవంతంగా అందుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించారు.
అనంతరం ఆమె ఆరోగ్య శాఖ, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆసుపత్రి వైద్యులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి యొక్క మొత్తం కార్యకలాపాలు మౌలిక వసతుల అవసరాలపై సమీక్ష నిర్వహించారు.
ఆసుపత్రిలో మంచినీటి వసతి తక్కువగా ఉందని గుర్తించి, త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని సూచిస్తూ అధికారులను త్వరితగతిన ప్రతిపాదనను సమర్పించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యకళాశాల డా మురళి కృష్ణ ,జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ సునీత, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సంబశివరావు, జిల్లా ఆసుపత్రి ఆర్ఎంఓ డా. సంగీత్, అధికారులు అనిల్ ఇంజినీర్లు వైద్యులు పాల్గొన్నారు.

# రాణా అప్పగింత భారత్ దౌత్య విజయం

**ముంబై :** ముంబయిలో 16 ఏళ్ల క్రితం జరిగిన ఉగ్రదాడిలో 10 మంది ఉగ్రవాదులు సృష్టించిన మారణహోమం యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది. ఆ దాడి కీలక సూత్రధారుల్లో ఒకడిగా భావిస్తున్న తహవ్వుర్ హుస్సేన్ రాణాను పలు కేసుల్లో అమెరికా గతంలోనే అరెస్టు చేసింది. అయితే, ముంబయి దాడి కేసులో విచారించేందుకు గాను అతడిని భారత్‌కు తీసువచ్చేందుకు దాదాపు 14ఏళ్లు పట్టింది. దాడికి సూత్రధారి అయిన పాకిస్తానీ అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి రాణా చిన్ననాటి స్నేహితుడు. హెడ్లీ తండ్రి పాక్ దౌత్యవేత్త కాగా తల్లి అమెరికా దేశస్థురాలు. బాల్యంలో పాకిస్తాన్‌లో గడిపిన హెడ్లీ, రాణా చదివిన సైనిక పాఠశాలలో చదువుకున్నాడు. అనంతరం అమెరికా వెళ్లినప్పటికీ పాక్ ఉగ్రసంస్థతో హెడ్లీ సంబంధాలు కొనసాగించాడు. ఈ క్రమంలోనే బిజినెస్ కన్సల్టింగ్ పేరుతో భారత్‌లో పలుమార్లు పర్యటించాడు. ఇతడికి తన ఇమ్మిగ్రేషన్ సంస్థ తరఫున తహవ్వుర్ సాయం చేసేనట్లు – సమాచారం. ముంబయి దాడులు జరిగిన ఏడాది అనంతరం 2009 అక్టోబర్‌లో అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ చేతికి రాణా చిక్కాడు. లష్కర్-ఏ-తోయిబా తోపాటు, డెన్మార్క్ వార్తా పత్రిక కార్యాలయాలపై దాడికి కుట్ర పన్నడంలో అభియోగాలపై షికాగోలో అతడిని అరెస్టు చేశారు. అనంతరం లాస్‌ఏంజెలెస్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో నిర్బంధంలో ఉంచారు. ఉగ్రదాడికి సంబంధించి ముంబయి పోలీసులు 2009లో వేసిన తొలి ఛార్జిషీట్‌లో రాణా పేరు లేదు. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ 2011లో వేసిన ఛార్జిషీట్‌లో మాత్రం తొలిసారి అతడి పేరును పేర్కొంది. ఈ దాడికి ప్రధాన కుట్రదారుల్లో రాణాను ఒకడిగా తెలిపిన ఎన్ఐఏ దాడికి సూత్రధారి అయిన పాకిస్తానీ అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి రవాణా పరంగా, ఆర్థికంగా ఎలా సాయం చేశాడనే వివరాలను స్పష్టంగా వెల్లడించింది. రాణాను తీసుకువచ్చేందుకు దౌత్య ప్రయత్నాలు మొదలుపెట్టిన భారత్.. అతడిని అప్పగించాలని కోరుతూ అమెరికా ప్రభుత్వానికి 2019లో లేఖ రాసింది. అనంతరం అతడి అరెస్టు వారెంటును కోరుతూ 2020లో అభ్యర్థించగా కాలిఫోర్నియా కోర్టు అందుకు అంగీకరించింది. అయితే, ఇప్పటికే ఒకేవిధమైన ఆరోపణలపై రెండుసార్లు ఎలా విచారిస్తారంటూ రాణా తరఫు న్యాయవాదులు వాదించారు. అయినప్పటికీ వారి వాదనను కోర్టు తోసిపుచ్చింది. అప్పటి అధ్యక్షుడు జో బైడెన్ కూడా భారత్‌కు రాణాను అప్పగించేందుకు అంగీకరించారు. భారత్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక న్యాయస్థానాల్లో రాణా అనేక పిటిషన్లు దాఖలు చేశాడు. ఈ క్రమంలో శాన్ ఫ్రాన్సిస్కోలోని అప్పీల్ కోర్టు.. అప్పగింతపై ఆదేశాలు ఇవ్వడంతో చివరకు నవంబర్ 2024లో సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. ఆ రివ్యూ పిటిషన్‌ను ఈ ఏడాది జనవరి 21న అమెరికా సర్వోన్నత న్యాయస్థానం కూడా తోసిపుచ్చడంతో భారత్‌కు అప్పగించడం అనివార్యమైంది. మోదీ అమెరికా పర్యటనకు ముందు రోజు ఫిబ్రవరి 11న ఇదే అంశంపై మాట్లాడిన విదేశాంగ మంత్రి మార్కో రూబియో.. రాణాను భారత్‌కు అప్పగించే విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. అయితే, ఆరోగ్య కారణాలను చూపుతూ అప్పగింతను నిలిపివేయాలని జిల్లా కోర్టులు సహా సుప్రీంను ఆశ్రయించినప్పటికీ అవి తిరస్కరణకు గురికావడంతో భారత్ విమానం ఎక్కడం అనివార్యమైంది.

జిల్లాలో పలు రేషన్ షాపుల్లో..

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**భూపాలపల్లి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం కాటారం మండలం, కొత్తపల్లి చౌకదరల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసి లబ్ధిదారులతో ముఖాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తాడే మాధవరెడ్డి, అసంపల్లి దుర్గమ్మ లబ్ధిదారులను ఎన్ని కేజీలు సన్న బియ్యం ఇస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. తాడే మాధవరెడ్డి నలుగురు కుటుంబ సభ్యులు ఉన్నామని, అందుకు తనకు 24 కేజీలు ఇచ్చారని తెలిపారు. అసంపల్లి దుర్గమ్మ ఇద్దరు ఉన్నందున తనకు 12 కేజీలు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కొక్కరికి 6 కేజీలు చొప్పున సన్నబియ్యం ఇస్తున్నారని తెలిపారు. జిల్లాలో అన్ని చౌక దుకాణాలలో సన్న బియ్యం స్టాకు వివరాలు లబ్ధిదారులు సన్నబియ్యం తీసుకోవాలని సూచించారు. ఈ రేషన్ దుకాణంలో దాదాపు 85 శాతం బియ్యం పంపిణీ జరిగిందని తెలిపారు. బియ్యం తూకా వేసి లబ్ధిదారులకు అందచేశారు. తెల్లరేషన్ కార్డు దారులకు ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సన్నబియ్యం పంపిణీ పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడం ద్వారా బియ్యం పంపిణీ వ్యవస్థ పకడ్బందీగా జరుగుతుందని అనే స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్నబియ్యం అందాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బయో మెట్రిక్ ద్వారా బియ్యం సరఫరా వివరాలు నమోదు పరికరాన్ని పరిశీలించారు. అనంతరం రేషన్ కార్డు దరఖాస్తులు విచారణ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిటి రామ్మోహన్, రేషన్ దుకాణ డీలరు బారిపాషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు తేది: 12.03.2025 | ఎన్‌పిఎ తేది: 07.10.2024 |
|---|---|---|
| 1) కొలుకులపల్లి రాజేశ్వరి @అలియాస్ కొలుకులపల్లి రాజేశ్వరి, భర్త వెంకటేష్, వయస్సు 40 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 35-439, ప్రకాష్ నగర్, మిర్యాలగూడ, నల్గొండ-508207, టి/ఎ. "రైల్వే సివిల్ కాంట్రాక్టర్", 9943470073 & 9949470073. | రావలసిన బకాయి మొత్తం రూ. 35,55,252/- | రుణము మొత్తం రూ. 25,00,000/- |

**2) కొలుకుపల్లి వెంకటేష్, తండ్రి: శంకరయ్య,** వయస్సు 45 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 35-439, ప్రకాష్ నగర్, మిర్యాలగూడ-508207, ఓ/ఎ. "మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్-రైల్వే డిపార్ట్‌మెంట్", జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్, "ఓఎస్"గా పనిచేస్తున్నారు, ఎంప్లాయి నెం. 246IJI30240, CTYL స్టేషన్, గుంటూరు డివిజన్. **3) కొలుకులపల్లి శంకరయ్య @అలియాస్ శంకరయ్య కొలుకులపల్లి, తండ్రి: నర్సింహ,** వయస్సు 66 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఇం.నెం. 2-04/1, నిడమనూరు, నల్గొండ-508001, చిరునామా-2: ఇం.నెం. 35-439, ప్రకాష్ నగర్, మిర్యాలగూడ, నల్గొండ-508207, 9908893753. **4) కోటగిరి పరమేష్, తండ్రి: నర్సింహ,** వయస్సు 36 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 5-172/1, ప్రశాంత్ నగర్, యాదగిరిగుట్ట, భువనగిరి-508115, ఓ/ఎ: "మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్-రైల్వే డిపార్ట్‌మెంట్", ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్, "ట్రాక్ MNTR-II"గా పనిచేస్తున్నారు, ఎంప్లాయి నెం. 246IJI30124, CTYL స్టేషన్, గుంటూరు డివిజన్, 7729852312, 9010005451. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధవారసులు

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: MTHKUTF2304290004** - స్థిరాస్తి వివరణ షెడ్యూల్ "ఎ": నల్గొండ జిల్లా, మిర్యాలగూడ టౌన్ మరియు మం॥, రవీంద్ర నగర్, నందిపహాడ్ రెవెన్యూ గ్రా॥ వద్ద నివాస ప్రాంతం లోపల సర్వే నెం. 201, 201/ఎ, బ్లాక్ నెం. 3 (143.52 చ॥గ॥లు దానికి సమానమైన 119.98 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 27 మరియు 336 చ॥గ॥లు దానికి సమానమైన 280.89 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 26) మొత్తం విస్తీర్ణము 479.52 చ॥గ॥లు దానికి సమానమైన 400.87 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 26 మరియు 27 భాగము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** ఖాళీ ఇంటి ప్లాట్ నెం. 25, **పడమర వైపు:** 33 అడుగుల వెడల్పు ఇంటర్నల్ రోడ్డు, **ఉత్తరం వైపు:** బీసం సాంబయ్య యొక్క ఖాళీ ఇంటి ప్లాట్ నెం. 27 భాగము, **దక్షిణం వైపు:** కారంపూడి నాగరత్నం యొక్క భూమి.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజు లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 10.04.2025, — అధీకృత అధికారి
ప్రదేశం: మిర్యాలగూడ, యాదాద్రి & గుంటూరు — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

HDFC BANK

బ్రాంచ్: బ్లాక్-బి, 3వ అంతస్తు, మీనాక్షి టెక్ పార్క్, గచ్చిబౌలి, హైదరాబాద్-500081.
టెలి: 18002100018 / 040-66588491, CIN L65920MH1994PLC080618 వెబ్‌సైట్: www.hdfcbank.com

### డిమాండ్ నోటీసు

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 (చట్టము) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్-13(2) క్రింద**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** (తేది: 17 మార్చి, 2023 నాటి గౌ॥ ఎన్‌సిఎల్‌టి-ముంబయి వారి ఉత్తర్వు ద్వారా ఆమోదం పొందిన విలీన పథకం క్రింద **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో** పూర్వపు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ వారు విలీనమైనారు) **(హెచ్‌డిఎఫ్‌సి)** యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము క్రింద తెలియజేసినట్లు సంబంధిత నోటీసు/లుల తేది నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీసు/లలలో తెలిపిన బకాయి మొత్తమును తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) లను కోరడమైనది. వివరములు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది. ఈ క్రింది సంతకందారు సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) తెలియబర్చిన ఆఖరి చిరునామాల యొక్క ప్రాంగణంలో ఈ నోటీసులను అతికించడమైనది. అంతేగాక సదరు నోటీసుల కాపీలు ఈ క్రింది సంతకందారు వద్ద లభ్యమగును మరియు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) సంబంధిత సదరు కాపీలు కావల్సిన వారు ఈ క్రింది సంతకందారు నుండి ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలయందు పొందవచ్చును.
ఇందుకు సంబంధించి సదరు రుణగ్రహీత(లు) అమలు చేయబడిన రుణ ఒప్పందము మరియు ఇతర డాక్యుమెంట్లు/వ్రాసిన దాని ప్రకారము ఏవైనా ఉన్నచో వీటితో చదువబడే బకాయి మొత్తము చెల్లింపు తేదీ మరియు/లేదా రాబట్టుకొను వరకు కాలమ్ (సి) నందు దిగువ తెలియజేయబడిన సంబంధిత తేదీల నుండి సదరు డిమాండ్ నోటీసులలో వివరించబడిన ప్రకారము సాలుకు 18% చొప్పున తదుపరి వడ్డీతో సహా వారి సంబంధిత పేర్లతో క్రింద తెలియజేయబడిన మొత్తములను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా **హెచ్‌డిఎఫ్‌సికి** చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) కు మరొక పర్యాయము ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. సదరు రుణగ్రహీత(లు)చే వరుసగా **హెచ్‌డిఎఫ్‌సికి** దిగువ సెక్యూర్డ్ చేయబడిన ఆస్తి(లు) రుణం తిరిగి చెల్లించుటకు తగిన విధంగా సెక్యూరిటీగా తనఖా పెట్టబడినవి.
మీ సెక్యూర్డ్ ఆస్తి/లను విడిపించుటలో లభ్యతనందు గల సమయమునకు సంబంధించి చట్టము యొక్క సెక్షన్ 13 నందలి ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) దృష్టికి తేవడమైనది.

| క్ర సం. | రుణగ్రహీత(లు) పేరు | మొత్తము రావలసిన బకాయిలు | డిమాండ్ నోటీసు తేదీ | సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|
| (a) | (b) | (C) | (d) | (e) |
| 1 | శ్రీ ఎయిర్పుల బాగప్ప (రుణగ్రహీత) శ్రీమతి ఎయిర్పుల బాకమ్మ (సహ-రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 25,78,046.46/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల నలభై ఆరు మరియు పైసలు నలభై ఆరు మాత్రమే) | 19 ఫిబ్రవరి-2025 | తెలంగాణ రాష్ట్రం, ఎస్ఆర్‌ఓ వికారాబాద్ జిల్లా వద్ద సమోదై వికారాబాద్ జిల్లా, వికారాబాద్ మండలం & మున్సిపాలిటీ, ఎన్నెపల్లి గ్రామంలోని సూర్యప్రకాష్ శాటిలైట్ టౌన్‌షిప్ వద్ద అసెస్‌మెంట్ నెం. 1058011469తో సర్వే నెం. 108/1, 108/4లతో ప్లాట్ నెం. 143లో 1093.2 చ.అ.లు లేదా 121.46 చ.గ.లు లేదా 101.56 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగిన గ్రౌండ్ ఫ్లోర్, 1093.2 చ.అ.లు లేదా 121.46 చ.గ.లు లేదా 101.56 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగిన 1వ అంతస్తు, 327.0 చ.అ.లు లేదా 36.33 చ.గ.లు లేదా 30.37 చ.మీ.ల విస్తీర్ణముతో పెంట్ హౌస్‌లతో ఓపెన్ ఏరియా 706.8 చ.అ.లు లేదా 78.53 చ.గ.లు లేదా 65.66 చ.మీ.ల విస్తీర్ణముతో ఓపెన్ ఏరియాతో కలుపుకొని గృహముతో గల మొత్తం ఏరియా 1800.0 చ.అ.లు లేదా 200.00 చ.గ.లు లేదా 167.22 చ.మీ.ల విస్తీర్ణములో నిర్మించి మున్సిపల్ ఇ.నెం. 3-2-93/143తో గల గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 122, **దక్షిణం:** 40' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 144, **పడమర:** ప్లాట్ నెం. 142. |
| 2 | శ్రీ సిలివేరి రాజ్‌కుమార్ (రుణగ్రహీత) శ్రీ సిలివేరి రాజ్‌కుమార్ (సహ-రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 16,11,412.95/- (రూపాయలు పదహారు లక్షల పదకొండు వేల నాలుగు వందల పన్నెండు మరియు పైసలు తొంభై ఐదు మాత్రమే) | 19 ఫిబ్రవరి-2025 | రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ ఉప జిల్లా నిజామాబాద్ వద్ద మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజామాబాద్, వినాయక నగర్, భవాని నగర్, మారుతీరాం రియల్ ఎస్టేట్ వద్ద బ్లాక్ నెం. 1, వార్డు నెం. (1)లో సర్వే నెం.లు 374, 406 & 407లలో నిజామాబాద్ శివారు వద్ద ఎల్‌పి నెం. 8/97తో (200.00) చ.గ.లు లేదా (167.22) చ.మీ.ల విస్తీర్ణములో 1213.12 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్ కలిగి ప్లాట్ నెం. (25) పై నిర్మించిన ఆర్‌సిసి గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 18, **దక్షిణం:** 33' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 24, **పడమర:** ప్లాట్ నెం. 26. |
| 3 | శ్రీ కందగట్ల అనిల్ కుమార్ (రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 40,02,773.99/- (రూపాయలు నలభై లక్షల రెండు వేల ఏడు వందల డెబ్బై మూడు మరియు పైసలు తొంభై తొమ్మిది మాత్రమే) | 19 ఫిబ్రవరి-2025 | బడంగ్‌పేట్ నగర పంచాయతీ క్రింద రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, అల్మాస్‌గూడ గ్రామం వద్ద సర్వే నెం. 88లో 110 చ.గ.ల విస్తీర్ణముతో ప్లాట్ నెం. 123పై 553 చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి రూఫ్ కలిగిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 25' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 100, **తూర్పు:** ప్లాట్ నెం. 123, **పడమర:** తూర్పు భాగము. |
| 4 | శ్రీ పత్రి వీరేష్ (రుణగ్రహీత) శ్రీమతి పత్రి స్వప్న (సహ-రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 38,74,173.03/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల నూట డెబ్బై మూడు మరియు పైసలు మూడు మాత్రమే) | 19 ఫిబ్రవరి-2025 | రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ అర్బన్ అధికార పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి క్రింద వరంగల్ అర్బన్ జిల్లా, కాజీపేట్ మండలం, శాయంపేట (జె) రెవెన్యూ గ్రామంలో (ఆటివలి పహాణీ సర్వే నెం. 568ఎ/3 ప్రకారం) సర్వే నెం. 568లో 200.00 చ.గ.లు లేదా 167.22 చ.మీ.ల విస్తీర్ణము గల ఓపెన్ ప్లాట్ నెం. 9 (భాగము)పై నిర్మించిన నివాస గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 12, **పడమర:** 30' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 9 (భాగము)తో విక్రయదారు, **దక్షిణం:** ప్లాట్ నెం. 8. |
| 5 | శ్రీ బండ లక్ష్మా రెడ్డి (రుణగ్రహీత) శ్రీ బండ నరేందర్ రెడ్డి (సహ-రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 26,79,214.67/- (రూపాయలు ఇరవై ఆరు లక్షలు డెబ్బై తొమ్మిది వేల రెండు వందల పద్నాలుగు మరియు పైసలు అరవై ఏడు మాత్రమే) | 19 ఫిబ్రవరి-2025 | రంగారెడ్డి జిల్లా, ప్రస్తుత పెద్ద అంబర్‌పేట పంచాయతీ క్రింద తట్టి అన్నారం గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 1/ఎలో ప్లాట్ నెం. 120.00 చ.గ.లు తత్సమానమైన 100.33 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 39 దక్షిణ భాగములో 567 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్ కలిగిన ఇ.నెం. 6-55తో గల గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 39 ఉత్తర భాగము, **దక్షిణం:** ప్లాట్ నెం. 38, **తూర్పు:** 25' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 53. |
| 6 | శ్రీ కత్తి నర్సిములు (రుణగ్రహీత) శ్రీమతి కత్తి లక్ష్మి (సహ-రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ.45,12,759.83/- (రూపాయలు నలభై ఐదు లక్షలు పన్నెండు వేల ఏడు వందల యాభై తొమ్మిది మరియు పైసలు ఎనభై మూడు మాత్రమే) | 19 ఫిబ్రవరి-2025 | మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నూతనముగా ఏర్పాటైన అల్వాల్ మండలం, రంగారెడ్డి జిల్లా పూర్వపు మల్కాజిగిరి మండలం, అల్వాల్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద మచ్చబొల్లారం, అక్బర్‌జా గ్రామం, పెద్దిపర్మారెడ్డి కాలనీ వద్ద సర్వే నెం. 13లో వార్డు నెం. 2 క్రింద కవర్‌చేయబడి బ్లాక్ నెం. 2లో 166.66 చ.గ.లు లేదా తత్సమానమైన 139.32 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 47లో 1385 చ.అ.ల కట్టబడి ప్రదేశముతో గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మించిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** ప్లాట్ నెం. 48, **తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 50. |
| 7 | మిస్ గోకల అనిత (రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 31,92,923.88/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల తొంభై రెండు వేల తొమ్మిది వందల ఇరవై మూడు మరియు పైసలు ఎనభై ఎనిమిది మాత్రమే) | 19 ఫిబ్రవరి-2025 | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్ఎంసి పరిధి క్రింద కుత్బుల్లాపూర్ మండలం, గాజుల రామారం గ్రామం, తిరుమల ఎన్‌క్లేవ్‌లోని శ్రీరాంనగర్ కాలనీ వద్ద సర్వే నెం. 21, 22, 29 నుండి 31, 34 నుండి 40 లలో ప్లాట్ నెం. 36/భాగము (ఉత్తరం వైపు) లో గల "శివసాయి ఎన్‌క్లేవ్" అను పేరుగల భవనములో (మొత్తం 770.83 చ.గ.లకు గాను) 38.0 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో 80.0 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా & 1015.0 చ.అ.ల (కామన్ ఏరియా కలుపుకొని) ప్లింత్ ఏరియాతో బ్లాక్-ఎలో 3వ అంతస్తులో సగం పూర్తి అయిన ఫ్లాట్ నెం. 301 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** స్టెయిర్ కేస్ మరియు ఖాళీ ప్రదేశము, **దక్షిణం:** ఖాళీ ప్రదేశము, **తూర్పు:** కారిడార్ మరియు ఖాళీప్రదేశము, **పడమర:** ఖాళీప్రదేశము. |
| 8 | శ్రీ బొల్ల అనురాధ (రుణగ్రహీత) శ్రీ బొల్ల నరసింహ (సహ-రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 52,59,347.75/- (రూపాయలు యాభై రెండు లక్షల యాభై తొమ్మిది వేల మూడు వందల నలభై ఏడు మరియు పైసలు డెబ్బై ఐదు మాత్రమే) | 19 ఫిబ్రవరి-2025 | ఇబ్రహీంపట్నం నగర పంచాయతీ క్రింద రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, ఇబ్రహీంపట్నం ఖల్సా గ్రామం వద్ద వార్డు నెం. 9లో సర్వే నెం. 345 మరియు 346లలో 121 చ.గ.లు తత్సమానమైన 101.16 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 17పై (990 చ.అ.లతో గ్రౌండ్ ఫ్లోర్ & 990 చ.అ.లతో 1వ అంతస్తు) మొత్తం 1980 చ.అ.ల ప్లింత్ ఏరియాతో నిర్మించిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 16, **దక్షిణం:** ప్లాట్ నెం. 15, **తూర్పు:** ప్లాట్ నెం. 12,**పడమర:** 20' రోడ్డు. |
| 9 | శ్రీ వింజనంపాటి రేవంత అంజనే (రుణగ్రహీత) శ్రీమతి వల్లూరి కుమారి (రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 37,02,438.21/- (రూపాయలు ముప్పై ఏడు లక్షలు రెండు వేల నాలుగు వందల ముప్పై ఎనిమిది మరియు పైసలు ఇరవై ఒకటి మాత్రమే) | 19 ఫిబ్రవరి-2025 | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్ఎంసి సర్కిల్ క్రింద కుత్బుల్లాపూర్ మండలం, జీడిమెట్ల గ్రామం, అపురూప కాలనీ వద్ద బ్లాక్ నెం. 6 క్రింద కవర్‌చేయబడి సర్వే నెం. 278/3లో (మొత్తం ఎ. 0.27.04 గుం. లేదా 0.676 ఎకరాలు) 51.66 చ.గ.ల భూమి అవిభాజ్యవాటాతో పాటు బ్లాక్-ఇలో 15.0 చ.అ.ల తో 1 స్కూటర్ పార్కింగ్ ఏరియా మరియు కామన్ ఏరియా కలుపుకొని 1280.0 చ.అ.ల కట్టబడి ప్రదేశముతో బ్లాక్-ఇలోని ది గార్డెనియా అను పేరుగల రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్‌లో జిహెచ్ఎంసి డోర్ నెం. 05-516/ఇ209, పిటిఐఎన్ నెం. 1150403055తో 2వ అంతస్తులో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 208 & 209 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశము, **తూర్పు:** ఫ్లాట్ నెం. 210, **పడమర:** ఫ్లాట్ నెం. 207. |
| 10 | శ్రీ పెద్ది వినోద్ కుమార్ (రుణగ్రహీత) శ్రీమతి పెద్ది విజయ లక్ష్మి (సహ-రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 35,91,503.87/- (రూపాయలు ముప్పై ఐదు లక్షలు తొంభై ఒక్క వేల ఐదు వందల మూడు మరియు పైసలు ఎనభై ఏడు మాత్రమే) | 19 ఫిబ్రవరి-2025 | తెలంగాణ రాష్ట్రం (మెస్సర్స్ హెచ్ఎండిఎ పర్మిట్ నెం. 14/MP2/P1g/HMDA/2014, తేది: 04.08.2014 ప్రకారం ఆమోదించిన లే-అవుట్ ప్రకారం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ మండలం మేడ్చల్ మున్సిపాలిటీ, మేడ్చల్ గ్రామం వద్ద మల్లికార్జున నగర్‌లోని సర్వే నెం.లు 1115, 1118, 1119, 1115/ఏ & 1119/ఎలలో కవర్‌చేయబడి ప్లాట్ నెం.లు 77 & 76లలో (మొత్తం 400 చ.గ.లకు గాను) 1110 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగి (కామన్ ఏరియా & కార్ పార్కింగ్‌లతో కలుపుకొని) 50.0 చ.గ.ల విస్తీర్ణము గల అవిభాజ్యవాటాతో "పేరల్" లోని (3వ అంతస్తులో) ఇ.నెం. I-I-Su0015, పిటిఐఎన్ నెం. 1179010002తో ఫ్లాట్ నెం. 302 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశము, **దక్షిణం:** స్టెయిర్‌కేస్ మరియు లిఫ్ట్ & ఫ్లాట్, **తూర్పు:** ఖాళీ ప్రదేశము, నెం. 301, **పడమర:** ఖాళీ ప్రదేశము. |
| 11 | శ్రీ మంత్రిప్రగడ శివ సత్యానంద్ (రుణగ్రహీత) శ్రీమతి వెంపటి రూపకల్పన (సహ-రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 37,30,368.82/- (రూపాయలు ముప్పై ఏడు లక్షలు ముప్పై వేల మూడు వందల అరవై ఎనిమిది మరియు పైసలు ఎనభై రెండు మాత్రమే) | 19 ఫిబ్రవరి-2025 | మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మల్కాజిగిరి మండలం మరియు సర్కిల్ క్రింద వాణీనగర్ (స్వామి జమేదార్‌గడ్డ) వద్ద సర్వే నెం. 886లో ప్లాట్ నెం. 97లో ఇ.నెం. 1-228లో (మొత్తం ఏరియా గల భూమిలో 33.15 చ.గ.లు లేదా 27.71 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో పాటు నిర్మించిన సౌభాగ్య అపార్ట్‌మెంట్స్‌లోని భాగములో 1125 చ.అ.లు (కామన్ ఏరియా కలుపుకొని) ప్లింత్ ఏరియాతో 3వ అంతస్తులో జిహెచ్ఎంసి నెం. 1-227/1/టి/305 (పిటిఐఎన్ నెం. 1170100834) తో ఫ్లాట్ నెం. 305 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఓపెన్ ఏరియా, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 304, **తూర్పు:** ఓపెన్ ఏరియా, **పడమర:** ఓపెన్ ఏరియా. |

*సాలుకు 18% చొప్పున వర్తించు భవిష్య వడ్డీతో, అనుషంగిక ఖర్చులు, ధరలు మరియు ఛార్జీలు మొదలగునవి నేటి వరకు చెల్లింపు తేది మరియు/లేదా తీరేవరకు చెల్లించవలెను.
సదరు రుణగ్రహీతలు ఒకవేళ **హెచ్‌డిఎఫ్‌సికి** పైన తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనట్లయితే అప్పుడు **హెచ్‌డిఎఫ్‌సి** వారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద వర్తించు రూల్స్ ప్రకారము సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) వారి స్వంత బాధ్యతపై ధరలతో కూడిన పర్యవసానముతో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు)పై ముందుకు సాగెదరు.
కావున సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) వారు సదరు చట్టం క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) **హెచ్‌డిఎఫ్‌సి** వారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా ఏవిధమైన అమ్మకము లేదా లీజు లేదా మరే ఇతర విధములైన బదిలీలు చేయుటకు నిషేధించడమైనది. ఎవరైనా వ్యక్తి సదరు చట్టము లేదా రూల్స్‌ను ఉల్లంఘించినట్లయితే అట్టివారు చట్టంలోని తెలిపిన రూల్స్ ప్రకారము కారాగారము మరియు/లేదా జరిమానాకు శిక్షార్హులు.

తేది: 10-ఏప్రిల్-2025 — హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున
ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి
రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరెల్ (వెస్ట్), ముంబయి-400020

# తీవ్ర పార్కిన్సన్స్ వ్యాధికి ‘డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్’ చికిత్స

**హైదరాబాద్, (నినాదం న్యూస్):**
ప్రపంచవ్యాప్తంగా పార్కిన్సన్స్ వ్యాధి రెండవ అత్యంత న్యూరోడీజెనరేటివ్ డిజార్డర్. సాధారణ భాషలో వణుకుడువ్యాధి (షేకింగ్ డిసీజ్) అనే ఈ వ్యాధి మెదడులో నాడీ కణాలు దెబ్బదినటం - క్షీణించటం కారణంగా వస్తుంది. దేశంలో వివిధ అధ్యయనాల ప్రకారం ప్రతి లక్ష మంది జనాభాకు 15 నుండి 43 మందిలో ఈ పార్కిన్సన్స్ వ్యాధి ప్రాబల్యం ఉంది. పెరుగుతున్న ఆయుర్దాయం వృద్ధాప్య జనాభాతో, పార్కిన్సన్స్ వ్యాధి భారం మన దేశంలో ఎక్కువగా ఉంటుందని న్యూరో వైద్య నిపుణులు భావిస్తున్నారు. ఈ “వణుకుడు” వ్యాధిని ముందుగా గుర్తించిన డాక్టర్. జేమ్స్ పార్కిన్సన్ పేరున ఈ వ్యాధికి “పార్కిన్సన్స్” వ్యాధిగా నామకరణం చేసి, ఆయన జన్మదినమైన ఏప్రిల్ 11న ప్రపంచ పార్కిన్సన్స్ డేగా జరుపుకుంటున్నారు.
ప్రపంచ పార్కిన్సన్స్ దినోత్సవం సందర్భంగా, హైటెక సిటీలోని యశోద హాస్పిటల్స్, 25 సంవత్సరాలకు పైగా అపారమైన అనుభవం ,వెయ్యి మందికి పైగా పార్కిన్సన్ రోగులు (దేశం, ప్రపంచవ్యాప్తంగా) ఐదీరీ చేయడంలో అనుభవం కలిగిన, సీనియర్ న్యూరాలజిస్ట్, డాక్టర్. రూపమ్ బోర్గోహైన్, మాట్లాడుతూ...
ఈ పార్కిన్సన్ వ్యాధి ప్రధానంగా మెదడులో డోపమైన్ ఉత్పత్తి చేసే న్యూరాన్‌లను కోల్పోవడం ,ఇతర న్యూరోట్రాన్స్మిటర్ ఉత్పత్తి చేసే న్యూరాన్‌లను కోల్పోవడం వల్ల వస్తుంది.
పార్కిన్సన్ వ్యాధికి ఖచ్చితమైన కారణం తెలియదు కానీ, జన్యు ,పర్యావరణ కారకాల మధ్య సంక్లిష్ట పరస్పర చర్య కారణంగా ఇది సంభవిస్తుందన్నారు. పార్కిన్సన్స్ వ్యాధి లక్షణాలు.. విశ్రాంతి సమయంలో వణుకు, అన్ని కార్యకలాపాలలో మందగమనం, దృఢత్వం కోల్పోవడం, నడక కష్టం, ప్రసంగం చేతివ్రాత మార్పులు, మలబద్ధకం, వాసన కోల్పోవడం, మూత్ర విసర్జనలో ఆటంకాలు, బిపి, హెచ్చు తగ్గులు, జ్ఞాపకశక్తి ఆటంకాలు వంటివి గుర్తించాలి. నేటికి పార్కిన్సన్స్ వ్యాధికి కచ్చితమైన చికిత్స లేదు. కానీ, లక్షణాలను మెరుగుపరచడానికి, రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నయన్నారు. డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ ఐదీరీ అనేది పార్కిన్సన్స్ వ్యాధికి ఒక అత్యాధునిక శస్త్రచికిత్స. పార్కిన్సన్స్ లక్షణాలు మందుల ద్వారా నియంత్రించబడని రోగులకు డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ ఐదీరీ పార్కిన్సన్స్ వ్యాధికి అందుబాటులో ఉన్న అత్యంత ప్రభావవంతమైన శస్త్రచికిత్సలో ఒకటిగా డాక్టర్. రూపమ్ బోర్గోహైన్ తెలిపారు. పార్కిన్సన్స్ వ్యాధికి ఈ అత్యంత ప్రభావవంతమైన చికిత్స గురించి డాక్టర్. రూపం బోర్గోహైన్ వివరిస్తూ “డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్” అంటే మెదడులో ఒక చిన్న పరికరం (పల్స్ జనరేటర్)ను అమర్చడం, ఇది కదలికను నియంత్రించే మెదడులోని నిర్దిష్ట ప్రాంతాలకు విద్యుత్ ప్రేరణలను పంపుతుంది. ఈ ప్రేరణలు పార్కిన్సన్స్ వ్యాధి వల్ల కలిగే అసాధారణ మెదడు కార్యకలాపాలను నియంత్రించడంలో సహాయపడతాయి, వెరీటారు పనితీరును,పార్కిన్సన్స్ రోగుల జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందని డాక్టర్. రూపం తెలిపారు. యశోద హాస్పిటల్స్ సీనియర్ న్యూరాలజిస్టు డాక్టర్. రుక్మిణి మృదుల, డాక్టర్. రాజేష్ అలుగోలు, డాక్టర్. శృతి కోలా, డాక్టర్. ప్రసాద్‌లతో ప్రొఫెసర్, డాక్టర్. రూపం బోర్గోహైన్ బృందం 25 సంవత్సరాల పాటు విస్తృత అనుభవాన్ని కలిగి ఉందని అన్నారు..




డా.రూపమ్ బోర్గోహైన్, సీనియర్ న్యూరాలజిస్ట్, డైరెక్టర్ - పార్కిన్సన్స్ డిసీజ్ మూవ్మెంట్ డిసార్డర్ రీసెర్చ్ సెంటర్ యశోద హాస్పిటల్స్

# రామిడి సుధీర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం



**మహేశ్వరం, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :** కుల మతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికీ అన్నివేళలా, కుటుంబ సభ్యుల అందుబాటులో ఉండి నేనున్నానని భరోసా కల్పించిన ఆదర్శవంతనేతగా రామిడి సుధీర్ రెడ్డి ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమ ని కడ్తాల్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కేతావత్ హిరా సింగ్ అన్నారు. గురువారం అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే నాయకులు రా మి డి సుధీర్ రెడ్డి 3 జన్మదిన వేడుకలు సందర్భముగా మైసిగండి మైసమ్మ దేవస్థానం పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రధాన రహదారిపై ఆయన ఫ్లెక్సీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు గడ్డపై అనేక కుల, మతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉండి తెలంగాణ ఉద్యమాలకు శ్రీకారం చుట్టి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చిన గొప్ప నేత అని తెలిపారు. అనంతరం బాలాపూర్ మండలం అల్మాస్ గూడ కు చెందిన రామిడి సుధీర్ రెడ్డి, తల్లిదండ్రులు రామిడి ఇంద్ర చంద్ర రెడ్డి, శిరీష నవ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ప్రతి సంవత్సరం జ్ఞాపకార్థం క హాస్టల్ విద్యార్థులకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వర్డ్ సభ్యులు కేతావత్ తులసి రామ్ నాయక్, సుధీర్, చందు, నరేష్, తులసి రామ్ నాయక్, బోనీ శంకర్, వినోద్, స్థానిక నాయకులు అభిమానులు పెద్దలు కార్యకర్తలు సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కులరాజకీయం ప్రమాదం!

సంపాదకీయం


కులరహిత సమాజాం కావాలని ఎలుగెత్తుతున్న వారికి..రాహుల్ లేదా కాంగ్రెస్ తీర్మానాలు చెంపపెట్టు లాంటివి. దేశంలో కులగణన అవసరమా లేదా అన్నది వీరు చెప్పాలి. ముఖ్యంగా లెఫ్ట్ పార్టీలు ఈ విషయంలో తమ అభిప్రాయం చెప్పాల్సిన అవసరం ఏర్పడిరది. కులాలతో సమాజాన్ని చీల్చడం అవసరమా అన్నది తేల్చాలి. రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంక్ కోసం చేసే దుర్మార్గపు ఎత్తులను అందురూ ఓ కన్నేసి నిలదీయాలి. అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మరోమారు కులగణనకు ప్రాముఖ్యతను ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి అద్భుతం చేసిందని రాహుల్ అన్నారు. ఇలా దేశమంతా కుల గణన చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. తెలంగాణలో చేశారు. ఏం సాధించారన్నదానికి సమాధానం లేదు. వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని రాహుల్ కన్నీరు ఒలకబోసారు. ముందుగా కాంగ్రెస్ నుంచే సంస్కరణలు రావాలి. తమ కుటుంబం నుంచి ముగ్గురు ఎంపిలు ఉన్నారు. సోనియా, రాహుల్, ప్రియాంకల్లో ఒకరుమాత్రమే ఎంపిలుగా ఉండి, మిగతా రెండి ఆదివాసీ లేదా దళితులకు కేటాయించి ఆదర్శం చాటాలి. అప్పుడే వారి మాటలకు అర్థం ఉంటుంది. కేవలం డమ్మీగా మల్లికార్జున ఖర్గేను కూర్చోబెడితే సరిపోదు. కులగణన, కటుంబ పాలన పోతే తప్ప ఈ దేశం బాగుడపదు. ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కూడా స్థాయికి మించి విమర్శలు చేశారు. మతాల మధ్య బ్రిటిషర్లు చిచ్చు పెడితే దానిని కొనసాగించిందే కాంగ్రెస్ పార్టీ. ఈ విషయం చరిత్ర చూస్తే తెలుస్తుంది. మోడీ కులగణన వద్దనే అంటున్నారు. సమాజాన్ని చీల్చవద్దని అంటున్నారు. చీల్చాలని చూస్తున్న కాంగ్రెస్ మోడీని ఎలా విమర్శిస్తుందన్నది సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్దాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యల్లో కూడా బలం లేదు. కేవలం రాహుల్ మెప్పుకోసం సిఎం రేవంత్ తంటాలు పడుతున్నారు. కులగణనపై తెలంగాణలో విమర్శలు వచ్చాయి. అసమగ్రంగా ఉందని అన్నారు. ముస్లింలను బిసిల్లో చేర్చడంపై బిజెపి విమర్శిస్తోంది. దీనికి సమాధానం లేదు. దేశ యువత ఏకం కావాల్సిన సమయం వచ్చిందంటున్న వారు...కులాలతో విభజించిన తరవాత ఇక ఎలా ఏకమవుతారో కాంగ్రెస్ పెద్దలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజల్లో ఐక్యత లేకుండా కులాల కుంపట్లు రాజేయడం ద్వారా రాజకీయ చలి కాచుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. ఈ ఉచ్చులో ప్రజలు పడకపోవడమే మంచిది. ఇప్పుడిప్పుడే విదేశాల్లో అవకాశాలతో అమెరికా,తదితర దేశాల్లో ఉద్యోగాలు పొందిన యువత, కులాల కుంపట్లకు దూరంగా ఉన్నారు. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అంటున్న రేవంత్ రెడ్డి..దేశాన్ని ఎవరు ఎప్పుడు ఎలా విభజించారో..దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో గుర్తిస్తే మంచింది. తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని అంటున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలబొప్పి కట్టిన విషయం మరచి పోయినట్లు ఉన్నారు. రాజకీయాల్లో హుందాగా మాట్లాడడం అవసరం అని గుర్తిస్తే మంచిది.

ఇకపోతే కాంగ్రెస్ సమావేశం ప్రధానంగా కులగణన చుట్టే తిరిగింది. కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పి , ఆయన దేశంలో విభజనకు బీజం వేస్తున్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్న భాష్యం చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని వాపోయారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీయాలన్నారు. తరచూ అమెరికా వెళుతున్న రాహుల్ అక్కడకి వెళ్లి భారత్ నుంచి ఎంపిక చేసుకునే వారిని కులాల వారీగా ఎంచుకోవాలని చెబితే బాగుంటుంది. ఆయా కంపెనీలత సిఇవోలతో సమావేశాలు పెట్టి ఇలాంటి డిమాండ్ చేయాలి. అంతెందుకు వారసత్వ పార్టీకి నాయకుడుగా ఉన్న రాహుల్ తమ కుటుంబానికి ఉన్న మూడు ఎంపి సీట్లు త్యాగం చేసి పోరాడితే బాగుంటుంది. కానీ ఆ పని మాత్రం చేయరు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించు కునేందుకు మనమంతా కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. నిజానికి రాజ్యాంగానికి వచ్చిన ప్రమాద మేమిటో చెప్పలేదు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నమ్మడానికి దేశ ప్రజలు సిద్ధంగా లేరు. దేశంలో కాంగ్రెస్ ఏలుబడిలో మెజార్టీ హిందువులు ఎలా ఊచకోతకు గురయ్యారో మననం చేసుకోవాలి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ పాలనలో మతకల్లోలాల్లో ఎంతమంది అమాయకులు బలయ్యారో గుర్తు చేసుకోవాలి. 370 ఉక్కు చట్రంలో కాశ్మీర్‌లో మెజార్టీ హిందువుల ఊచకోత ఎలా జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించినంత మాత్రాన కాంగ్రెస్ అరాచకాలు దాచితే దాగే సత్యాలు కావు. ఆధునిక సమాజంలో ఎవరికి వారు తమ కులవృత్తులను వదిలేశారు. తమకోసం అవసరమైన వృత్తులను ఎంచుకున్నారు. అలా వారు ప్రపంచంతో కలసి నడుస్తున్నారు. కులాల కుంపట్లకు దూరంగా ఉండాలని దేశంకోరుకుంటుంటే రాహుల్ కులాల కుంపట్లు పెట్టి రాజకీయ లబ్దికోసం పోరాడుతున్నారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. దాంతో ఏం చేస్తారు. ఎస్సీ,ఎస్టీ, బిసిల్లో కొందరు ఇప్పుడు రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగారు. వారిని ఫలాన కులం అని చెప్పగలమా అన్నది ఆలోచన చేయాలి. దళితులను. ఆదివాసీలను వారి కులాల పేరుతో ఆధునిక సమాజానికి దూరం చేయరాదు. ప్రజల్లో ఐక్యతకు మాత్రమే మనమంతా పనిచేయాలని గుర్తిస్తే మంచిది.

# నకిలీ విత్తనాలతో జాగ్రత్త

## గుర్తింపు దుకాణాల నుంచే కొనాలి

**నిజామాబాద్, (నినాదం):** ఎవరు విత్తనాలు కొనుగోలు చేసనా, దుకాణదారు నుంచి పక్కాగా రషీదు తీసుకోవాలని వ్యవసాయాధికారులు హెచ్చరించారు. విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయడంతోపాటు విధిగా



బిల్లు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. వ్యవసాయ వానాకాలం సీజన్‌లో రైతులకు అందజేసేందుకు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వరి, జీలుగు, పెసర, కందులు తదితర విత్తనాలను ఆయా మండలకేంద్రాల్లోని సహకార సంఘాలు ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేటుగా కొనుగోలు చేసేందుకు గానూ హైబ్రీడ్‌కు చెందిన పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇదిలావుంటే జిల్లాలోధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.రైతులు పండిరచిన ప్రతి ధాన్యంగింజ కొనడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు, ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో ధాన్యం కొనుగోలు వివరాలు పొందుపరిచేలా చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత నిలువ చేసింది, రైతులకు ఏ రోజు బిల్లులు చెల్లించనున్నారనే సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా రైతులు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించడానికే మొగ్గు చూపారు. జిల్లాలో రైతులు పండిరచిన పంట దళారుల భారీన పడి నష్టపోకుండా చర్యలు తీసుకున్నారు. రైతులు పండిరచిన పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నారు. ధాన్యానికి మంచి మద్దతు ధర ఇవ్వడంతోపాటు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసింది. ధాన్యం కొన్నాక రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారు. ప్రభుత్వం రైతు పండిరచిన పంటకు గిట్టుబాటు ధర చెల్లిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తోంది.

# ట్రంప్ సుంకాలకు అనుగుణంగా వ్యూహాలు

## వ్యవసాయ ఉత్పత్తులకు ఎగుమతులు పెంచాలి



**న్యూ ఢిల్లీ, (నినాదం):** ట్రంప్ సుంకాలు విధిస్తున్న తరుణంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. మన ఎగుమతులకు డిమాండ్ పెంచుకోవాలి. ట్రంప్ సుంకాలకు అనుగుణంగా మన ఉత్పత్తులకు డిమాండ్ పెంచుకోవాలి. దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నందున వాటిని ఎగుమతి చేయడం ద్వారా రైతులకు లబ్ది చేకూర్చాలి. ఒక్క అమెరికానే కాకుండా మిగా ప్రపంచం వైపు దృష్టి సారించాలి. వ్యవసాయరంగంలో విప్లవాత్మకనిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. స్వాతంత్ర్యం లభించి 78సంవత్సరాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంటపండిరచినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. వ్యవసాయభూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్దిగా ఎదిగేలా చేయాలి. సస్య విప్లవానికి నాంది పలకాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండిరచినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభిస్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి. అలాగే పండిన పంటలను ఎగుమతులకు ప్రోత్సాహం ఇవ్వాలి. అప్పుడే మనకు కూడా విదేవీ మారకం పెరగగలదు.

# ఓదార్పులతో మళ్లీ జగన్ రాజకీయం

## రాజకీయ పటాటోపం ప్రదర్శించేలా కార్యక్రమం - పోలీసులను తిట్టి చిల్లర నేతగావిమర్శలపాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాగా ఇష్టమైన ఓదార్పు ఇప్పుడు మళ్లీ మొదలు పెట్టారు. కేవలం ఓదార్పుకే పరిమితం కాకుండా ఓదార్పు రాజకీయాలు చేపట్టారు. ఇటీవల కాలంలో ఆయన తన పటాటోపం చూపేందుకు ఓదార్పులను ఎంచుకున్నారు. రాజకీయంగా బలప్రదర్శన చేస్తున్నారు. అంతేగాకుండా పోలీసులను బట్టలూడదీసి కొడతానని అంటున్నారు. ఐదేళ్ల పాటు సిఎంగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడి పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసారు. గతంలో తన రాజకీయ ప్రస్థానంలో ఆయన ఓదార్పు యాత్రలతో ప్రజల వద్దకు వెళ్లేవారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరు ఆపదలో ఉన్నా వారికి ఓదార్పు దక్కడలేదు. అంగన్‌వాడీలు రెండునెలలుగా సమ్మెచేస్తున్నా కనీసం వారిని ఓదార్చలేదు. అలాగే అమరావతి రైతులను ఐదేళ్లుగా దూరం పెట్టారు. అమరావతి రైతుల నుంచే ఆయన ఓదార్పు మంత్రాన్ని పక్కన పెట్టారు. అప్పుడు ఎలాంటి విషయంలోనూ ఓదార్పును ప్రకటించడం లేదు. అలాగే ఎవరు ఎలాంటి ఆందోళనతో ఉన్నా అస్సలు పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. పాదయాత్రతో అమరావతి ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుని వెళ్లినా చడీచప్పుడు లేకుండా పోయింది. అంగన్‌వాడీలు, మున్సిపల్ సిబ్బంది, టీచర్ల ఆందోళన వంటి విషయాల్లో కూడా జగన్ ఏనాడు కూడా ఓదార్పు చేపట్టలేదు. అప్పుడు ఆందోళనలపై ఎక్కడా స్పందించకుండా ఉన్నారు. ఆందోళన చేసిచేసిన అమరావతి రైతులకు కూడా నీరసం వచ్చేలా చేయడంలో జగగన్ విజయం సాధించారనే చెప్పాలి. మొత్తంగా ఐదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా చేసుకున్న ఘనత జగన్‌కే దక్కుతుంది. ఇకపోతే సమస్య ఏదైనా ప్రజలు ఆందోళన చేస్తున్నా వారిని పలకరించి ఓదార్చ లేదు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిరోజూ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలిసి విజ్ఞప్తులు స్వీకరించేవారు. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఇందుకు పూర్తి భిన్నంగా పాలనా వ్యవహార శైలి సాగింది. తనకు నచ్చిన లేదా అవసరమైన అతి కొద్దిమంది వ్యక్తులను మినహా ఎవరినీ ఆయన కలవరన్న విమర్శలు ఉన్నాయి. రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు ఇతర వర్గాల ప్రజలు ఆందోళన బాట పట్టినా జగన్మోహన్ రెడ్డి



చలించ లేదు. వారిని కలసి ఓదార్చ లేదు. రైతులకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి కూడా ఆయన ముందుకు రాలేదు. రైతులకు ఏమి కావాలో కనుక్కొని సమస్య పరిష్కరించండని కూడా చెప్పలేదు. వారిని పెయిడ్ ఆర్టిస్టులుగానే చూశారు. రాజధాని విషయమై ప్రజలలో గందరగోళం నెలకొన్నప్పటికీ ఈ విషయంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తాను పట్టిన రాజధానికి మూడు పట్టణాలు అన్న తీరులో కాలం గడిపారు. అధికారంలో లేనప్పుడు రాష్టరమంతా ఓదార్పు చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారు. మొత్తంగా సిఎం అయ్యాక జగన్ వైఖరి చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించమని ఆదేశాలు ఇచ్చారే తప్ప పిలిచి మాట్లాడాలని ఎక్కడా చెప్పలేదు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేకవర్గావారు మదనపడ్డ రోజలు చూశాం. ఇదంతా గతం. ఇప్పుడు మళ్లీ ఓదార్పులు అసవరం. రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే నిలవాలి. గెలవాలంటే ప్రజలను ఓదార్చాలి. అందుకే రాప్తాడు పర్యటనలో డ్రామాలకు తెరలేపారు. నానా హంగామా సృష్టించారు. ఓదార్పుగా కాకుండా తన రాజకీయ దర్పం ప్రదర్శించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై నోరు పారేసుకున్నారు. వారిని అనరాని భాషలో తిట్టారు. దీనికి ఓ మాజీ సిఎంగా సిగ్గుపడాలి. విమర్శలకు సమాధానం చెప్పాలి.

### నేడు ఒంటిమిట్టలో

# వైభవంగా బ్రహ్మోత్సవాలు

## - నేడు కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు హాజరు

కడప: ఒంటిమిట్టలో రమణీయంగా కోదండరామయ్య వార్షిక బ్రహ్మోత్సవాలు సాగుతున్నాయి.. ఐదవ రోజు ఉదయం మోహిని అలంకారంలో సీతారామ లక్ష్మణులు విహరించారు.. స్వామి అమ్మవార్లకు పుష్ప మాలికలు, స్వర్ణాభరణాలతో అలంకరించారు పండితులు.. మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో కోలాహలంగా జగదభిరామయ్య వాహన సేవ నిర్వహించారు.. భక్తులు అడుగడుగునా స్వామి వారికి కర్పూర హారతులు సమర్పించారు.. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.. ఈ క్రమంలో శుక్రవారం ఒంటిమిట్ట కోదండ రాముని కళ్యాణోత్సవం జరగనుంది.. సాయంత్రం 6:30 నుంచి రాత్రి 9:30 మధ్య పండు వెన్నెలలో పౌర్ణమి రోజున రాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.. సీతారాముల కల్యాణోత్సవానికి సర్వం సిద్ధం చేసింది టీటీడీ.. భక్తులకు పంపిణీ చేయడానికి లక్ష ముత్యాల తలంబ్రాలు ప్యాకెట్లు- సిద్ధం చేశారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడపకు రానున్నారు.. ఒంటిమిట్ట కోదండ రామాలయం కల్యాణోత్సవంలో పాల్గొననున్నారు. ప్రభుత్వం తరఫున రాములవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు.. రాత్రికి ఒంటిమిట్టలోని స్ట్ హౌస్ లో బస చేయనున్నారు సీఎం చంద్రబాబు.. 12వ తేదీన తిరిగి కడప ఎయిర్‌పోర్ట్ నుంచి విజయవాడ బయలుదేరి వెళ్లనున్నారు.. కాగా, ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.. రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ రామనవమి, హనుమత్సేవ, ఈ రోజు గరుడసేవ, రేపు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు- వస్త్రాలతో పాటు- ముత్యాల తలంబ్రాలను స్వామివారికి సమర్పించనున్నారు. అనంతరం గజ వాహన సేవ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 12వ తేదీన రథోత్సవం నిర్వహిస్తారు. ఏప్రిల్ 14వ తేదీన ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. అలాగే, ఏప్రిల్ 15న సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

# పీడిత జన బాంధవుడు జ్యోతి రావు పూలే

భారత జాతిపిత మోహన్ దాస్ గాంధీ కన్నా ముందే "మహాత్మునిగా""" భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ చే, """గురువుగా" భావింప బడి, ప్రకటింప బడి, జన నీరాజనాలు అందుకున్న జ్యోతిరావు పూలే భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు, వారి హక్కుల కోసం, నిరంతరం అననుకూల పరిస్థితులలో పోరాటాలు చేసి సత్య ధర్మ శోధక మండలిని స్థాపించి, పలు సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మహనీయుడు పూలే. సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారునిగా, సంస్కరణవాదిగా, సాంఘిక సేవా తత్పరునిగా, బాలికా విద్య ప్రోత్సాహకునిగా, మహిళా హక్కుల పరిరక్షకునిగా, కార్మిక పక్షపాతిగా, దీన జన బాంధవునిగా, లింగ వివక్షకు వ్యతిరేకిగా అణగదొక్కబడిన వర్గాల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు పూలే. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర ( బ్రిటిష్ ఇండియా)లో జన్మించిన పూలే. తండ్రి గోవిందరావు పీష్వాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి పూలే అని పేరు వచ్చింది. చిన్నతనంలో చదువు మానేసి, తిరిగి పుణేలో 1941లో క్రైస్తవ ముస్లిం మిత్రుల సహకారంతో , స్కాటిష్ మిషన్ లో చేరి విద్యాభ్యాసం కొనసాగించారు. పుస్తకపఠనం పై మక్కువ ఎక్కువ చూపారు. చదువుకునే సమయాన 1948లో బ్రాహ్మణ స్నేహితుని వివాహానికి హాజరైన సందర్భంగా బిసి "మాలి" కులానికి చెందిన పూలే కుల వివక్ష కు లోనై తీవ్ర మానసిక వ్యధ చెందారు. సదాశివ బిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణ మిత్ర పరిచయం, సాన్నిహిత్యం, "థా మస్" రచన మానవ హక్కుల ప్రభావం, ఆయనపై ఎంతగానో ప్రభావం చూపింది. కులం, వర్గం, ప్రాంతం, లింగాది, వివక్షతలకు అవిద్యే కారణమని భావించి, తన భార్య సావిత్రిని బడికి పంపా రాయన. 1848 ఆగస్టులో బాలికల పాఠశాలను 51--52 లో మరో రెండు పాఠశాలలను ఆదర్శ దంపతులు స్థాపించారు. 1853లో దేశంలోనే మొదటిదిగా పూలే వితంతువుల అనాథ శిశువుల కోసం సేవా సదనం స్థాపించారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు.1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి, వితంతువులైన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారు.1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చారు. బాల హత్య ప్రతిబంధక్ గృహలో జన్మించిన బ్రాహ్మణ వితంతు కుమారున్ని 1872 లో దత్తత స్వీకరించారు. తాను అనుభవించిన కుల వివక్ష ఇతరులకు అనుభవానికి రాకూడదని ఆకాంక్షించారు. సహ ధర్మ చారిణి సావిత్రి తో కలిసి 40 ఏళ్ల పాటు నిర్వహించిన సామాజిక ఉద్యమాలు, పూలే దంపతులకు పేద జనోద్ధారకులుగా సమాజంలో గుర్తింపు తెచ్చాయి. ఎక్కడ అన్యాయం, వివక్ష చోటు చేసుకుంటే, అక్కడ ఉద్యమం నడిపారు. అణగారిన వర్గాలకే కాదు, బాధితులైన అగ్రకుల వితంతు పునర్వివాహాలకు విశేష కృషి సలిపారు. బ్రాహ్మణ వితంతువులకు శిరోముండనాలు చేయమని క్షురకులచే సమ్మెలు చేయించారు.1871 లో సత్యశోధన పక్షాన దీనబంధు పత్రిక నడిపాడు. శోధక సమాజాన్ని పూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. బొంబాయి నిర్మాణానికి తెలంగాణ నుండి వలస వెళ్ళి ఎదిగిన మున్నూరుకాపులే అధికం. బొంబాయిలో సత్యశోధక్ సమాజ్ శాఖ పుట్టింది సయాజీ నాగు మున్నూరుకాపు ఇంటిలోనే. పూలే సామాజిక సంస్కరణోద్యమానికి తుదిశ్వాస వరకు చేదోడు వాదోడై నిలిచిన జాయా కారాడీ లింగు తెలంగాణం కన్న మున్నూరు కాపు బిడ్డ. కారాడి లింగు తండ్రి జాయా ఎల్లప్పలింగు ముంబైలో భవన నిర్మాణ కాంట్రాక్టరు. పూలే కొంతకాలం భవన నిర్మాణ కాంట్రాక్టరుగా పనిచేశారు. అప్పుడే ఆయనకు ముంబై తెలుగు ప్రజల పితామహునిగా ప్రసిద్ధులైన కాంట్రాక్టరు రామయ్య వెంకయ్య అయ్యవారితో పరిచయమైంది. వెంకయ్య పూలేను ముంబైకి ఆహ్వానించి, తోటి కాంట్రాక్టర్లతో కలిసి సత్యశోధక సమాజాన్ని విస్తరింప జేయడానికి, పాఠశాలలను ఏర్పాటుచేసి నడపడానికి ఆర్థిక, హార్దిక సహాయాలను అందించారు. సత్యశోధక సమాజానికి తెలుగు వారి విరాళాలే ప్రధాన ఆర్థిక వనరుగా ఉండేవి. వెంకయ్య ఇల్లే అనాథ బాలల ఆశ్రమంగా ఉండేది. వారిని గొప్ప విద్యావంతులుగా, సత్యశోధకులుగా చేసిన ఘనత వెంకయ్యదే. పూలే ప్రసిద్ధ గ్రంథం "గులాంగిరి" పుస్తక ప్రచురణ 1873లో వెంకయ్యనే ప్రచురించారు. 1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు. 83 లో కల్టివేటర్ విప్ కార్డ్ ( సేద్య గాడిపై చర్నాకోల) ముప్పై మూడు వ్యాసాల పుస్తకాన్ని సార్వజనిక సత్య ధర్మ పేరున ప్రచురించారు. బ్రాహ్మణేతరులచే జరిపించిన కులాంతర వివాహాలు చెల్లవని బ్రాహ్మణులు తీర్మానాలు చేస్తే, సత్యశోధన మండలి ద్వారా కోర్టుకు వెళ్లారు. 1990లో కోర్టు పూలే వాదనను సమర్థించింది. తద్వారా పూలే అమితానందం చెందారు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల "సార్వజనిక్ సత్యధర్మ" పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. పూలేకు కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉన్నాయి. అనారోగ్యానికి గురై పడకకే పరిమితం అయిన సమయాన, తాను మృతి చెందాక, ఎవరు ఏ బాధ్యతలు స్వీకరించాలో వివరించి సామాజిక ఉద్యమాలు, విస్తరింపచేసి, ప్రగతి మార్గంలో ప్రజలను తీసుకెళ్లాలని నొక్కి చెప్పి, తన ఆదర్శాలను కొనసాగించాలని హితవు పలికి 63వ ఏట 1890 నవంబర్ 28న గురువారం రాత్రి ప్రార్థనా గీతాల మధ్య దీర్ఘ నిద్రకు మహాత్మ పూలే ఉపక్రమించారు. భారతావనిలో గొప్ప సాంఘిక సంస్కర్తగా ఆచంద్ర తారార్కం మహాత్మ పూలే మిగిలి పోనున్నారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది




సమావేశానికి హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు దిశా నిర్దేశం చేశారు. మంచి చేశాం కాబట్టే ఇవాళ వైసీపీ నేతలు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడిరది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లామన్నారు. ఆ ప్రస్థానంలో వైసీపీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా ఎదిగింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ విలువలు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన వైసీపీలో ఈ రెండిరటిని చూసి తనతో పాటుగా అందరూ అడుగులో అడుగు వేశారన్నారు.. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. పదిశాతం ప్రజలు జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబుకూడా చేస్తాడని నమ్మారు కాబట్టే 50 శాతం నుంచి 40 శాతానికి వైసీపీ ఓటు షేరు తగ్గింది.. చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు పెట్టిన చంద్రబాబు హామీలు నెరవేరుస్తాడని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నా... హామీలు అమలు చేయాలంటే భయం వేస్తుందంటూ చంద్రబాబు రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నారన్నారు. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆయన ఆరోపించారు.. వైసీపీ అన్నా.. వైసీపీ కార్యకర్త అన్నా కూడా చంద్రబాబుకు భయం. హామీల అమల్లో, పాలనలో ఘోరంగా ఆయన విఫలమయ్యారు. టీడీపీ కేడర్, నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలకు దగ్గరకు వెళ్తే కచ్చితంగా నిలదీస్తారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతి గ్రామంలోనూ మద్యం షాపులు, బెల్టుషాపులు యధేచ్ఛగా వెలిశాయి. పేకాట క్లబ్బులు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు నడుస్తున్నాయి. వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. చంద్రబాబు పాలనలో ఆరు నెలలు తిరక్కముందే ప్రజలకు తోడుగా మనం నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది.. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో వైసీపీ 10కి 9 చోట్ల గెలిచింది.. అక్కడ గెలవాల్సింది వైసీపీ అయితే అక్కడ ఎన్నికను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరించే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై, ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్‌లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ టీడీపీకి అనుకూలంగా ఓటేయమని బెదిరించారు. వైసీపీ పార్టీ ఎంపీటీ-సీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బ్యెండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే పార్టీ జిల్లా అధ్యక్షురాలు విరీద, ఇన్‌ఛార్జి విరీద కేసులు పెట్టారు. దీని తర్వాత మన పార్టీ తరఫున యాక్టివ్‌గా ఉన్న లింగమయ్యను హత్యచేశారని ఆరోపించారు.. ఇంతలా దిగజారిపోవాల్సిన అవసరం ఉందా.. ఇలాంటి పరిస్థితుల మధ్య మనం యుద్ధం చేస్తున్నాం.. కష్టాలు అనేవి శాశ్వతంగా ఉండవు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడాలి.. వైసీపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది.. జగన్ 2. లో ప్రతి కార్యకర్తకు జగన్ భరోసాగా ఉంటాడని స్పష్టం చేశారు.. సమావేశానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు..

# నేటినుంచి సలేశ్వరం జాతర

### ఉదయం 7 నుంచి అటవీ ప్రాంతంలో అనుమతి

**అచ్చంపేట,ఏప్రిల్10(నినాదం న్యూస్):** చుట్టూ అడవి.. కొండలు.. కోనలు.. జలపాతాలు.. ప్రకృతి రమణీయతకు అద్దంపట్టే నల్లమల అటవీ ప్రాంతంలో దట్టమైన లోయ గుహలో వెలసిన లింగమయ్య దర్శనం పూర్వజన్మసుకృతంగా భావిస్తారు. అలాంటి సలేశ్వరం జాతర ఉత్సవాలు శుక్రవారము నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నెల11 నుంచి 13 వరకు జాతర ఉత్సవాలు జరుగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులకు అడవిలోకి అనుమతి ఇవ్వనున్నట్లు- అటవీశాఖ అధికారులు ప్రకటించారు. ఉత్సవాలకు సంబంధించి అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. జాతరకు వివిధ రాష్ట్రాల నుండి లింగమయ్య స్వామివార్లను దర్శించుకునేందుకు లక్షల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నది. సలేశ్వరం వెళ్లే దారిలో చెంచు గుడారాల మీదుగా దట్టమైన అడవి మధ్య నుంచి రాళ్లు, రప్పలు, లోయలలోదిగి వెళ్లాల్సి ఉంటు-ంది. అక్కడికి వెళ్లడానికి వాహనాల సౌకర్యం ఉండదు. ఇది శ్రీశైలం అడవులలోని ఒక ఆదిమవాసి యాత్ర స్థలము. ఇక్కడ ప్రతి ఏడాది ఒకసారి మాత్రమే జాతరజరుగుతోంది. ఈ జాతర ఉగాది వెళ్లిత తర్వాత తొలిచైత్రపౌర్ణమికి మొదలౌతుంది. శ్రీశైలనికి 60కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. అడవిలో నుంచి ఫరహబాద్ మీదుగా 30 కిలో మీటర్ల వరకువాహన ప్రమాణం చేయాల్సి ఉంటుంది. ఇందులో 30 కిలో మీటర్లు వాహన ప్రయాణం, అక్కడి నుంచి 5 కిలో మీటర్లు కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ ఈశ్వరుడు లింగరూపంలో దర్శనమిస్తాడు. ఇక్కడ శంకరుడు లోయలో ఉన్న గుహలో దర్శనమిస్తాడు. ఇక్కడ సంవత్సరంలో 3 రోజులు మాత్రమే ఈ అడవిలోకి అనుమతి ఉంటుంది. ఇక్కడ జలపాతానికి సందర్శకులు, భక్తులు అందరు ముగ్ధులుఅవుతారు. ఇది నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అడవులలో ఉంది. శ్రీ శైలం - హైదరాబాద్ వెళ్లే రహదారిలో శ్రీశైలం అటవీప్రాంతంలో శ్రీశైలం దారినుండి పక్కదారిలో ఫరహబాద్ పులిబొమ్మ నుండిలోపలికి వెళ్లాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుండి వచ్చేవారు 130 కి.మీ. ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రం నుండి వచ్చేవారు 100 కి.మీ, నల్లగొండ జిల్లా నుండి వచ్చే వారు 150 కి.మీ దూరం ప్రయాణం చేసిన తర్వాత మన్ననూర్ గ్రామానికి చేరుకోవాల్సి ఉంటు-ంది. అక్కడి నుండి శ్రీశైలం- హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారి మీదుగా మన్ననూర్ నుండి 15 కి.మీ దూరంలో ఉన్నఫరహాబాద్ చౌరస్తాకు చేరుకోవాలి. అక్కడి నుంచి పూర్తిగా దట్టమైన అటవీమార్గన సుమారు 30 కిలో మీటర్ల దూరంలో దట్టమైన అడవిప్రాంతంలో రాంపూర్పెంటకు చేరుకోవాలి. అక్కడి నుండి మరో 2 కి.మీ. దూరం ఆటోల ద్వారా వెళ్లే ప్రధాన మార్గం వద్దకు చేరుకోవాలి. అక్కడినుండి మరో 3 కి.మీ దూరం కాలినడకన కొండలు, గుట్టలు దాటు-కుంటూ సలేశ్వరం గుడివద్దకు సాహసయాత్ర చేయాల్సి ఉంటు-ంది. రెండో మార్గం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని అప్పాయిపల్లి గ్రామం మీదుగా కాలినడకనతో పాటు- ట్రాక్టర్ల ద్వారా కొండలు, గుట్టల నుండి సాహసంగా సలేశ్వరం చేరుకోవాల్సి ఉంటు-ంది.

### నేటినుంచి రెండ్రోజులు

# తుంబురతీర్థ ముక్కోటి

**తిరుమల,ఏప్రిల్10(నినాదం న్యూస్):** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి సన్నిధి తిరుమలలో రెండు రోజుల పాటు- 'తుంబురతీర్థ ముక్కోటి' జరగనుంది. తిరుమల శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి 11,12వ తేదీల్లో ఘనంగా జరుగనుంది. తీర్థానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా టిటిడి విస్తృత ఏర్పాట్లు- చేపట్టింది. ఇందులో భాగంగా తుంబురు తీర్థానికి ఈ రెండురోజుల్లో ఉదయం 5 నుండి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, త్రాగునీరు అందిస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటు-లో ఉంచనున్నారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండటంతో 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు.భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టె-లు తీసుకురాకూడదని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. పోలీసుశాఖ, అటవీశాఖ, విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. తీర్థానికి వెళ్లే మార్గంలో సూచి బోర్డులు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గోగర్భం డ్యామ్ సర్కిల్ నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తారు. ప్రైవేట్ వాహనాలకు అనుమతి ఉండదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాల్సిందిగా భక్తులకు టిటిడి విజ్ఞప్తి చేయడమైనది. ముక్కోటికి వచ్చే భక్తులను పాపవినాశనం నుంచి తిరుమలకు అనుమతించనున్నట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తామని అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చేందుకు అవకాశం ఉన్నందున తిరుమల-పాపవినాశనం మార్గంలో ప్రైవేటు- వాహనాలకు అనుమతి నిలిపివేశామని తితిదే అధికారులు తెలిపారు. తుంబురతీర్థ ముక్కోటికి భక్తులు ఆర్టీసీ బస్సుల ద్వారా వెళ్లాలని సూచించారు. పౌర్ణమి సందర్భంగా తుంబురుతీర్థంలో పుణ్యస్నానాలు చేస్తే అంతా శుభం కలుగుతుందని భక్తకోటి విశ్వాసం. తిరుమలకు ఉత్తర దిక్కులో 16 కి.మీ. దూరంలో అటవీ ప్రాంతంలో ఉంటుందీ క్షేత్రం.

# లింగమయ్య దర్శనం పూర్వజన్మసుకృతం



**అచ్చంపేట,(నినాదం న్యూస్):** చుట్టూ అడవి.. కొండలు.. కోనలు.. జలపాతాలు.. ప్రకృతి రమణీయతకు అద్దంపట్టే నల్లమల అటవీ ప్రాంతంలో దట్టమైన లోయ గుహలో వెలసిన లింగమయ్య దర్శనం పూర్వజన్మసుకృతంగా భావిస్తారు. అలాంటి సలేశ్వరం జాతర ఉత్సవాలు శుక్రవారము నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నెల11 నుంచి 13 వరకు జాతర ఉత్సవాలు జరుగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులకు అడవిలోకి అనుమతి ఇవ్వనున్నట్లు- అటవీశాఖ అధికారులు ప్రకటించారు. ఉత్సవాలకు సంబంధించి అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. జాతరకు వివిధ రాష్ట్రాల నుండి లింగమయ్య స్వామివార్లను దర్శించుకునేందుకు లక్షల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నది. సలేశ్వరం వెళ్లే దారిలో చెంచు గుడారాల విరీదుగా దట్టమైన అడవి మధ్య నుంచి రాళ్లు, రప్పలు, లోయలలోదిగి వెళ్లాల్సి ఉంటు-ంది. అక్కడికి వెళ్లడానికి వాహనాల సౌకర్యం ఉండదు. ఇది శ్రీశ్కెలం అడవులలోని ఒక ఆదిమవాసి యాత్ర స్థలము. ఇక్కడ ప్రతి ఏడాది ఒకసారి మాత్రమే జాతరజరుగుతోంది. ఈ జాతర ఉగాది వెళ్లిత తర్వాత తొలిచ్కెత్రపౌర్ణమికి మొదలౌతుంది. శ్రీశ్కెలనికి 60కిలో విరీటర్ల దూరంలో ఉంటుంది. అడవిలో నుంచి ఫరహబాద్ విరీదుగా 30 కిలో విరీటర్ల వరకువాహన ప్రమాణం చేయాల్సి ఉంటుంది. ఇందులో 30 కిలో విరీటర్లు వాహన ప్రయాణం, అక్కడి నుంచి 5 కిలో విరీటర్లు కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ ఈశ్వరుడు లింగరూపంలో దర్శనమిస్తాడు.ఇక్కడ శంకరుడు లోయలో ఉన్న గుహలో దర్శనమిస్తాడు. ఇక్కడ సంవత్సరంలో 3 రోజులు మాత్రమే ఈ అడవిలోకి అనుమతి ఉంటుంది. ఇక్కడ జలపాతానికి సందర్శకులు, భక్తులు అందరు ముగ్ధులుఅవుతారు. ఇది నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అడవులలో ఉంది. శ్రీ శ్కెలం - హైదరాబాద్ వెళ్లే రహదారిలో శ్రీశ్కెలం అటవీప్రాంతంలో శ్రీశ్కెలం దారినుండి పక్కదారిలో ఫరహబాద్ పులిబొమ్మ నుండిలోపలికి వెళ్లాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుండి వచ్చేవారు 130 కి.విరీ. ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రం నుండి వచ్చేవారు 100 కి.విరీ, నల్లగొండ జిల్లా నుండి వచ్చే వారు 150 కి.విరీ దూరం ప్రయాణం చేసిన తర్వాత మన్ననూర్ గ్రామానికి చేరుకోవాల్సి ఉంటు-ంది. అక్కడి నుండి శ్రీశ్కెలం- హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారి విరీదుగా మన్ననూర్ నుండి 15 కి.విరీ దూరంలో ఉన్నఫరహాబాద్ చౌరస్తాకు చేరుకోవాలి. అక్కడి నుంచి పూర్తిగా దట్టమైన అటవీమార్గన సుమారు 30 కిలో విరీటర్ల దూరంలో దట్టమైన అడవిప్రాంతంలో రాంపూర్పెంటకు చేరుకోవాలి. అక్కడి నుండి మరో 2 కి.విరీ. దూరం ఆటోల ద్వారా వెళ్లే ప్రధాన మార్గం వద్దకు చేరుకోవాలి. అక్కడినుండి మరో 3 కి.విరీ దూరం కాలినడకన కొండలు, గుట్టలు దాటు-కుంటూ సలేశ్వరం గుడివద్దకు సాహసయాత్ర చేయాల్సి ఉంటు-ంది. రెండో మార్గం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని అప్పాయిపల్లి గ్రామం విరీదుగా కాలినడకనతో పాటు- ట్రాక్టర్ల ద్వారా కొండలు, గుట్టల నుండి సాహసంగా సలేశ్వరం చేరుకోవాల్సి ఉంటు-ంది. ఫరహాబాద్ నుండి పదికిలోవిరీటర్ల దూరం వెళ్లగానే రోడ్డు ప్రక్కన నిజాం కాలం నాటి పురాతన కట్టడం కనబడుతుంది. నల్లమల అటవీప్రాంతం, వన్యప్రాణులను సంరక్షణకు సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ అధికారులు అన్నారు. ఆరోగ్యంగా ఉన్న వాళ్లు మాత్రమే రాగలరు. ఈ నెల 11, 12, 13 వరకు మూడు రోజులపాటు- సలేశ్వరం జాతరకు అనుమతి ఉంటుంది. చెంచుల ఆచార వ్యవహారాల ప్రకారం జాతరలు నిర్వహించుకునేందుకు ఆటవీశాఖ ఆటంకం కల్గించదు. సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులు అటవీ పరిసరప్రాంతాల్లో ఎ÷%-%లాస్టిక్ వాడకం, బీడీ, చుట్ట, సిగరేట్ కాల్చడాన్ని పూర్తిగా నిషేధించారు.

# ఓదార్పులతో మళ్లీ జగన్ రాజకీయం

### రాజకీయ పటాటోపం ప్రదర్శించేలా కార్యక్రమం

### పోలీసులను తిట్టి చిల్లర నేతగావిమర్శలపాలు



**అమరావతి,ఏప్రిల్10(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాగా ఇష్టమైన ఓదార్పు ఇప్పుడు మళ్లీ మొదలు పెట్టారు. కేవలం ఓదార్పుకే పరిమితం కాకుండా ఓదార్పు రాజకీయాలు చేపట్టారు. ఇటీవల కాలంలో ఆయన తన పటాటోపం చూపేందుకు ఓదార్పులను ఎంచుకున్నారు. రాజకీయంగా బలప్రదర్శన చేస్తున్నారు. అంతేగాకుండా పోలీసులను బట్టలూడదీసి కొడతానని అంటున్నారు. ఐదేళ్ల పాటు సిఎంగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడి పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసారు. గతంలో తన రాజకీయ ప్రస్థానంలో ఆయన ఓదార్పు యాత్రలతో ప్రజల వద్దకు వెళ్లేవారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరు ఆపదలో ఉన్నా వారికి ఓదార్పు దక్కడలేదు. అంగన్‌వాడీలు రెండునెలలుగా సమ్మెచేస్తున్నా కనీసం వారిని ఓదార్చలేదు. అలాగే అమరావతి రైతులను ఐదేళ్లుగా దూరం పెట్టారు. అమరావతి రైతుల నుంచే ఆయన ఓదార్పు మంత్రాన్ని పక్కన పెట్టారు. అప్పుడు ఎలాంటి విషయంలోనూ ఓదార్పును ప్రకటించడం లేదు. అలాగే ఎవరు ఎలాంటి ఆందోళనతో ఉన్నా అస్సలు పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. పాదయాత్రతో అమరావతి ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుని వెళ్లినా చడీచప్పుడు లేకుండా పోయింది. అంగన్‌వాడీలు, మున్సిపల్ సిబ్బంది, టీచర్ల ఆందోళన వంటి విషయాల్లో కూడా జగన్ ఏనాడు కూడా ఓదార్పు చేపట్టలేదు. అప్పుడు ఆందోళనలపై ఎక్కడా స్పందించకుండా ఉన్నారు. ఆందోళన చేసిచేసిన అమరావతి రైతులకు కూడా నీరసం వచ్చేలా చేయడంలో జగగన్ విజయం సాధించారనే చెప్పాలి. మొత్తంగా ఐదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా చేసుకున్న ఘనత జగన్‌కే దక్కుతుంది. ఇకపోతే సమస్య ఏదైనా ప్రజలు ఆందోళన చేస్తున్నా వారిని పలకరించి ఓదార్చ లేదు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిరోజూ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలిసి విజ్ఞప్తులు స్వీకరించేవారు. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఇందుకు పూర్తి భిన్నంగా పాలనా వ్యవహార శైలి సాగింది. తనకు నచ్చిన లేదా అవసరమైన అతి కొద్దిమంది వ్యక్తులను మినహా ఎవరినీ ఆయన కలవరన్న విమర్శలు ఉన్నాయి. రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు ఇతర వర్గాల ప్రజలు ఆందోళన బాట పట్టినా జగన్మోహన్ రెడ్డి చలించ లేదు. వారిని కలసి ఓదార్చ లేదు. రైతులకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి కూడా ఆయన ముందుకు రాలేదు. రైతులకు ఏమి కావాలో కనుక్కొని సమస్య పరిష్కరించండని కూడా చెప్పలేదు. వారిని పెయిడ్ ఆర్టిస్టులుగానే చూశారు. రాజధాని విషయమై ప్రజలలో గందరగోళం నెలకొన్నప్పటికీ ఈ విషయంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తాను పట్టిన రాజధానికి మూడు పట్టణాలు అన్న తీరులో కాలం గడిపారు. అధికారంలో లేనప్పుడు రాషట్‌రమంతా ఓదార్పు చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారు. మొత్తంగా సిఎం అయ్యాక జగన్ వైఖరి చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించమని ఆదేశాలు ఇచ్చారే తప్ప పిలిచి మాట్లాడాలని ఎక్కడా చెప్పలేదు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేకవర్గావారు మదనపడ్డ రోజులు చూశాం. ఇదంతా గతం. ఇప్పుడు మళ్లీ ఓదార్పులు అసవరం.

# నేడు ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



**కడప,ఏప్రిల్10(నినాదం న్యూస్):** ఒంటిమిట్టలో రమణీయంగా కోదండరామయ్య వార్షిక బ్రహ్మోత్సవాలు సాగుతున్నాయి.. ఐదవ రోజు ఉదయం మోహిని అలంకారంలో సీతారామ లక్ష్మణులు విహరించారు.. స్వామి అమ్మవార్లకు పుష్ప మాలికలు, స్వర్ణాభరణాలతో అలంకరించారు పండితులు.. మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో కోలాహలంగా జగదభి రామయ్య వాహన సేవ నిర్వహించారు.. భక్తులు అడుగడుగునా స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు.. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.. ఈ క్రమంలో శుక్రవారం ఒంటిమిట్ట కోదండ రాముని కళ్యాణోత్సవం జరగనుంది.. సాయంత్రం 6:30 నుంచి రాత్రి 9:30 మధ్య పండు వెన్నెలలో పౌర్ణమి రోజున రాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.. సీతారాముల కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం చేసింది టీటీడీ.. భక్తులకు పంపిణీ చేయడానికి లక్ష ముత్యాల తలంబ్రాలు ప్యాకెట్లు- సిద్ధం చేశారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడపకు రానున్నారు.. ఒంటిమిట్ట కోదండ రామాలయం కళ్యాణోత్సవంలో పాల్గొననున్నారు. ప్రభుత్వం తరపున రాములవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు.. రాత్రికి ఒంటిమిట్టలోని స్ట్ హౌస్ లో బస చేయనున్నారు సీఎం చంద్రబాబు.. 12వ తేదీన తిరిగి కడప ఎయిర్‌పోర్ట్ నుంచి విజయవాడ బయలుదేరి వెళ్లనున్నారు..కాగా, ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.. రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ రామనవమి, హనుమత్సేవ, ఈ రోజు గరుడసేవ, రేపు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు- వస్త్రాలతో పాటు- ముత్యాల తలంబ్రాలను స్వామివారికి సమర్పించనున్నారు. అనంతరం గజ వాహన సేవ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 12వ తేదీన రథోత్సవం నిర్వహిస్తారు. ఏప్రిల్ 14వ తేదీన ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. అలాగే, ఏప్రిల్ 15న సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

# ట్రంప్ సుంకాలకు అనుగుణంగా వ్యూహాలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్10(నినాదం న్యూస్):** ట్రంప్ సుంకాలు విధిస్తున్న తరుణంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. మన ఎగుమతులకు డిమాండ్ పెంచు కోవాలి. ట్రంప్ సుంకాలకు అనుగుణంగా మన ఉత్పత్తులకు డిమాండ్ పెంచుకోవాలి. దేశీ యంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నం దున వాటిని ఎగుమతి చేయడం ద్వారా రైతులకు లబ్ది చేకూర్చాలి. ఒక్క అమెరికానే కాకుండా మిగా ప్రపంచం వైపు దృష్టి సారించాలి. వ్యవసాయరంగంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. స్వాతంత్ర్యం లభించి 78సంవత్సరాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమీ సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. వ్యవసాయభూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. సస్య విప్లవానికి నాంది పలకాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు.

# వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు

### టిడిపి కార్యకర్త కిరణ్ అరెస్ట్

**అమరావతి,ఏప్రిల్10(నినాదం న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతి రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ, ఇబ్రహీంపట్నం ప్రాంతంలో కిరణ్ ఉన్నట్లు గుర్తించిన గుంటూరు జిల్లా పోలీసులు అతన్ని పట్టుకున్నారు. సోమవారం రోజున వైఎస్ భారతిపై నిందితుడు అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అతని వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో విషయం కాస్త టీడీపీ పెద్దల వద్దకు చేరింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఆదేశాలతో గురువారం కిరణ్ కుమార్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని గుంటూరు జిల్లా పోలీసులకు ఏపీ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. దీంతో కిరణ్ కుమార్ లొకేషన్‌ను గుర్తించిన పోలీసులు వెంటనే ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం చేరుకుని అరెస్టు చేశారు. కిరణ్ అసభ్యకర వ్యాఖ్యల వీడియో పెద్దఎత్తున రాజకీయ దుమారాన్ని రేపింది. దీనిపై అధిష్ఠానం సీరియస్ అయిన వెంటనే.. అతను క్షమాపణలు కోరాడు. తాను క్షమించరాని నేరం చేశానని అన్నాడు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

- రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా
- నిజామాబాద్ ఏసీపీ

**రాజా వెంకట రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి హెచ్చరించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ 5వ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీషీటర్ల ప్రవర్తన లో మార్పు కోసం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆదేశాలు మేరకు గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏసీపీ రౌడీషీటర్ల నేర చరిత్ర, వారిపై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..ఇప్పటి నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారి పేర్లు గాని, మొహాలు గాని ఎలాంటి కేసులోనైనా, గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్భలంతో, ప్రభలంతోనైనా, ఎవరైనా ఫోన్లులలో చెప్పడం వలన గాని నేరాలలో పాలుపంచుకోకూడదని తెలిపారు. ఈ కౌన్సిలింగ్‌కు హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టంలో ఉన్న ఆక్ట్‌ల ప్రకా రం శాశ్వతంగా జైలు జీవితం గడప వలసి వస్తుందని హెచ్చరించారు. కౌన్సెలింగ్ నిర్వహించడానికి ప్రధాన కారణం మీ నేర ప్రవృత్తిని విడిచి కుటుంబ సభ్యులతో కలిసి మంచి జీవన ఉపాధి ఏర్పరచుకొని సత్ప్రవ ర్తన డం మెలగాలని అన్నారు. చెడు బుద్ధితో కొంత మంది చెప్పిన మాటలు విని,నమ్మి చట్ట వ్యతిరేకమైన కార్యకాలపాలు పాల్పడితే.... జైలు పాలు అవడం తప్పదని, బిర్యానీ ప్యాకెట్లు, మందు, కొంత డబ్బు లభిస్తుందేమో కానీ అది శాశ్వతమైనది కాదన్నారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేకంగా ప్రతిరోజు పోలీస్ స్టేషన్ పిలిపించవచ్చు, రాత్రి, పగలు సమయంలో మీ ఇండ్లను సందర్శించి మిమ్మల్ని చెక్ చేయడం జరుగుతుందన్నారు. మీపై ఒక ప్రత్యేక టీం చేత నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది మిమ్మల్ని గమనిస్తూ ఉంటాం అన్నారు. కొంతమంది తమ ఫ్రెండ్స్ ను కొ ట్టారని, కొంతమంది మెప్పు కోసం, డబ్బుల కోసం జల్సాలకి, మత్తు పదార్థాలకు అలవాటు పడి గొడవ లకు, నేరాలకు పాల్పడుతు, చట్టాన్ని చేతులకు తీసు కొంటున్నారు అది చట్టరీత్యా నేరం అన్నారు. స్నేహితులు, ఇతరుల కోసం చట్ట వ్యతిరేకమైన కార్యాకల పాలకు పాల్పడి కేసులు న మోదు అయి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఏదైనా సమస్య ఉన్న, అపాయం ఉన్న, ఎవరైనా దాడులకు పాల్పడిన, ఇబ్బందికి గురి చేసిన పోలీస్ వారిని సంప్రదించాలని, డయాల్ 100కి కాల్ చేయాలని సూచించారు. వెంటనే పోలీస్ స్పందిస్తారు అన్నారు. చాలా కాలం నుండి రౌడీషీటు ఓపెన్ అయి ఉండి గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాల్లో పాల్గొనకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్న వ్యక్తులను గుర్తించి వారి యొక్క రౌడీషీట్లను తీసేసే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, 5వ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు నిర్వహించిన వ్యవసాయ అధికారులు




**ఖమ్మం, ఏప్రిల్10(నినాదం న్యూస్):** రఘునాథపాలెం మండల పరిధిలోని వి వెంకటాయపాలెం గ్రామంలో ఖమ్మం అర్బన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాల సేకరణ అంశం మీద రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా ఏడిఏ మాట్లాడుతూ రైతులు పత్తి, మిరప మరియు మొక్కజొన్న పంటలలో అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడటం వలన మరియు సేంద్రియ ఎరువులు వాడకపోవడం వలన భూమిలో పోషకాల సమతుల్యం లోపించి రైతులు ఆశించిన దిగుబడులు సాధించక పెట్టుబడి ఎక్కువ ఆదాయం తగ్గుతుందని సూచించారు. కావున రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకొని వాటికి అనుగుణంగా సిఫారసు మేరకు రసాయనికి ఎరువులు మరియు సేంద్రియ ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. అదేవిధంగా భూమిలో సేంద్రీయ కార్బనాన్ని పెంపొందించుకోవడం వలన మొక్కకు కావలసినటువంటి సూక్ష్మ పోషకాలు లభ్యత పెరుగుతుందని దాని వలన పంట దిగుబడులు పెరుగుతాయని సూచించడం జరిగింది. ఖమ్మం అర్బన్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి 14 వ్యవసాయ విస్తరణ అధికారి క్లస్టర్లలో సమస్యాత్మక భూములు లో భూసార పరీక్షలు నిర్వహించదల్చామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె ఉమామహేశ్వర్ రెడ్డి వివి పాలెం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బి శిరన్మయి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం, ఏప్రిల్10(నినాదం న్యూస్):** నేడు (ఏప్రిల్ 11న) నిర్వహించు శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవ కార్య క్రమము అధికారికంగా నిర్వహించనున్నట్లు, ఏప్రిల్ 11న ఉదయం 9.00 గంటలకు శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఉన్న శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలాంకరణ, తదుపరి ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారి చిత్రపటానికి పూలమాలాంకరణ నిర్వహించబడును. జిల్లాలోని బి.సి. కులస్థులు, బి.సి. సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ప్రజలు ఇట్టి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా చలి వేంద్రం ఏర్పాటు

**- ప్రభుత్వ వైద్యులు డిడి డాక్టర్ సంఘమిత్ర, రేవంత్**



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** వేసవిని దృష్టిలో ఉంచుకొని, వైద్యశాలకు విచ్చేస్తున్న రోగులతో పాటుగా, మండల ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా గురువారం చలివేంద్రాన్నీ ఏర్పాటు చేయడం జరిగిందని, స్థానిక ప్రభుత్వ వైద్యురాలు డిడి, డాక్టర్ సంఘమిత్ర ,రేవంత్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండు టెండల్లోనూ సుధూర ప్రాంతాల నుండి ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులు ప్రజానీకానికి చలివేంద్రం ఏర్పాటు చేయడమే వైద్యారోగ్య ప్రధాన కర్తవ్యమని తెలిపారు.మండలంలోని 12 గ్రామపంచాయతీలో గల 44 గ్రామాల్లో నుండి రోజువారీగా గర్భిణీ మహిళలు, వైద్య చికిత్సల కోసం, వడదెబ్బకు గురైన ప్రజలకు, అనివార్య కారణాలతో ప్రమాదాలకు గురైనా రోగులకు, ప్రజలకు, కూలీలకు పాదాచారులకు సైతం సౌకర్యవంతంగా చలివేంద్రం ఏర్పాటుతో త్రాగునీరు మంచినీటి సదుపాయాన్ని కల్పించడం జరిగిందన్నారు. మండుటెండల్లోని వైద్యశాలకు, మండల వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు విచ్చేస్తున్న ప్రజానీకానికి, ప్రజాసేవే తమ ప్రధాన లక్ష్యంగా భావించి, చలి వేంద్ర ఏర్పాటును చేయడం జరిగిందని గుర్తు చేశారు. వైద్య కేంద్రంలోని చలివేంద్రం మంచి నీటి సౌకర్యాన్ని రోగులు, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సంఘమిత్ర విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎద్యుకేటర్ రమాదేవి, సూపర్వైజర్ సులోచన, మొబైల్ సిబ్బంది నరేష్, స్టాఫ్ నర్స్ ఆశ వర్కర్లు సులోచన, పార్వతి,రేవతి,రోజా,సునీత, సంజీత,నరేష్, శ్రీధర్, నాగేశ్వరరావు,యాకుబి మాలు, సుగుణవతి, సావిత్రి,రమణ, కావేరి, కృష్ణ కుమారి, చంద్రకళ, సుగుణ, విజయలక్ష్మి, దేవకుమారి, సుక్కమ్మ, సునీత, సావిత్రి, శిరోమణి, రమణ, సీత, సుశీల, ఈశ్వరి, లక్ష్మీకాంత, బుచ్చమ్మ, సుందరమ్మ, వెంకటమ్మ, మౌనిక, అనసూర్య, సమ్మక్క, భారతీ, తిరుపతమ్మ, పద్మ, సత్యవతి, రాంబాయ్, రమాదేవి, బాయమ్మ, రాజకుమారి, రేవతి, సమత, చంద్రకళ, అనసూర్య, బాలమ్మ, సావిత్రి, రాంబాయ్, అనసూర్య, బుచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ ర్యాలీ నిర్వహించాలి

**- హనుమాన్ జయంతి ర్యాలీ ఆర్గనైజర్లతో సీపీ సమావేశం**



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :** జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ నుండి ప్రారంభమై ఆర్ ఆర్ చౌరస్తా వరకు జరగనున్న హనుమాన్ జయంతి ర్యాలీని ప్రశాంతంగా, అధ్యాత్మికతో జరుపుకోవాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య సూచించారు. గురువారం పోలీసు కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ హల్ లో సీపీ హనుమాన్ ర్యాలీ నిర్వహకులతో, వివిధ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా పాటించవలసిన నియమ నిబంధనలు, చేయవలసినవి, చేయకూడనివి వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవం జరుపుకోవాలని ర్యాలీ ఆధ్యాత్మికంగా నిర్వహించుకోవాలని అదే సమయంలో ఇతరులకు,సామాన్యులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరైనా సరే చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, డ్రోన్ల ను నిషేధించటం జరిగిందన్నారు. సమావేశంలో విశ్వహిందూ పరిషత్,బజరంగదళ్,ఆర్య సమాజ్,ఏబీవీపీ,హిందు వాహిని తదితరులు పాల్గొని తమ సమస్యలు అభిప్రాయాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సాయి కిరణ్ పత్తిపాక,అదనపు పోలీస్ కమీషనర్ ( స్పెషల్ బ్రాంచ్ ) శ్రీనివాస్ రావ్,ఇంచార్జి అదనపు డీసీపీ(అడ్మిన్ ) మస్తాన్ అలీ, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, నిజామాబాద్ ఇన్స్పెక్టర్ లు,సబ్ ఇన్స్పెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## గుడుంబా పానకాన్ని ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీసులు



**మణుగూరు ఏప్రిల్ 10( నినాదం న్యూస్) :** పినపాక నియోజకవర్గం లో మణుగూరు మండలం పినపాక మండలం ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో, ఇప్ప పువ్వు బెల్లం పానకాన్ని ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తులో పానకాన్ని ధ్వంసం చేశారు. మణుగూరు మండలంలో పగిడేరు శివారు ప్రాంతాల్లో ఉన్న పెద్ద పెల్లి గూడెంలో ఆదివాసి గిరిజనులు తయారు చేసిన ఎనిమిది వందల లీటర్లు ఇప్ప పువ్వు బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అలాగే పినపాక మండలంలో దిగినేపల్లి అటవీ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గుడాల్లో తయారు చేసిన 500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్టు సిఐ రాజిరెడ్డి పేర్కొన్నారు. అక్రమ మద్యం తయారుకి ఉపయోగించే బెల్లం ఇప్పపువ్వు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అక్రమ మద్యం తయారీకి ఉపయోగించే బెల్లం ఇప్ప పువ్వును సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా అక్రమ మద్యం తయారీలో పాల్గొన్న గిరిజనులను అదుపులో తీసుకుని కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణలో భవిష్యత్ అంతా బిజెపిదే

- మొన్నటి ఎమ్మెల్సీ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** తెలంగాణలో బిజెపి ఎక్కడుందన్న గత ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమయ్యారని, బిజెపి ఏంటో కెసిఆర్ కు తెలిసి వచ్చిందని, నేడు కెసిఆర్ ధోరణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతు న్నారని, ఆయన కూడా బిజెపి సత్తా ఏంటో తెలిసి వచ్చేలా చేస్తామని, మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి శక్తి ఏంటో చూపెట్టామని, భవిష్యత్తు అంతా బిజెపి దే నని , తెలంగాణలో తిరుగులేని శక్తిగా బిజెపి అవతరించిందని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జామనపల్లి గ్రామంలోని గందె రామారావు కళ్యాణ మండపంలో క్రియాశీలక సభ్యుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత 44 సంవత్సరాలుగా బిజెపిని నిలువరించాలని, అడ్డుకోవాలని చూసినా అనేక రాజకీయ పార్టీలు కనుమరుగయ్యాయని తెలిపారు. బిజెపిని అడుగుపెట్టనీయమని రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగటి కలలు కంటుందన్నారు. అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీగా బిజెపికి ప్రపంచంలోనే రికార్డు ఉందన్నారు. ప్రజలకు బిజెపి పట్ల ఉన్న విశ్వాసంతోనే దేశంలోని 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఇంకో 6 భాగస్వామ్య ప్రభుత్వాలు (ఎన్డీఏ) కొనసాగుతు న్నాయన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, అందుకే స్థానిక సంస్థలకు కూడా ఎన్నికలు నిర్వహించడానికి భయపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాండ్ల గోపాల్ గూడెం శ్రీనివాస్ గుర్రం కమలాకర్ రెడ్డి మాదాసు శివరామకృష్ణ శ్రీనివాస్ సునీల్ శేఖర్ యుధిష్టర్ శ్రీనివాస్ శంకరయ్య అమరేందర్ రమేష్ సాయి శ్రీకాంత్ సంజీవ్ శ్రీనివాస్ రాజు హరీష్ వినయ్ రవి అరవింద్ పాల్గొన్నారు.


## అమృత్ - 2 పనులను త్వరతగతిన పూర్తి చేయాలి

**- ప్రజా ఆరోగ్య శాఖాధికారులతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సమీక్ష**



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్) :** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిజామాబాద్ కార్పొరేషన్ కి అమృత్ -2 కింద జరుగుతున్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 162 కోట్లు వాటర్ సప్లై 217 కోట్ల మంజూరు అయినా పనులపై నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సమీక్షా నిర్వహించారు. గురువారం నగరంలోని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రజా ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో 150 మాన్ హెూల్స్ పునః నిర్మాణం చేసినట్లు అలాగే 45 కొత్తవి నిర్మాణం చేసినట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక కిలోమీటర్ పైప్ లైన్ వేసినట్లు అలాగే వాటర్ సప్లై కొరకు రెండు కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పనులు జరుగుతున్నట్లు అధికారులు ఎమ్మెల్యే కి నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరత గతిన పూర్తి చేయాలనీ పనులు నాణ్యతతో పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. వేసవి కాలంలో నగర వాసులు మంచినీటికి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగు చర్యలు తీసుకోవాలని మంచినీటి ట్యాంక్ లు నాలా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతం చేసి వేసవిలోగ పూర్తి చేసి ప్రజా ఉపయోగంలో తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ తిరుపతి, డిఈ నగేష్ రెడ్డి,మేఘ ఇంజినీర్ యువరాజ్, ఎఈ వీనావాణి, సుకుమార్, సాయి చంద్, శివ కృష్ణ తదితరులున్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని అన్నం సేవా సంస్థకు తరలింపు



**ఖమ్మం, ఏప్రిల్10( నినాదం న్యూస్):** మతిస్థిమితం లేని వ్యక్తిని అన్నం సేవా సంస్థకు గురువారం తరలించారు.ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ మెయిన్ గేట్ ముందు ఉన్నటువంటి బస్ స్టాప్ లో నడవలేని మతిస్థిమితం లేని 45 ఏళ్ల మగ వ్యక్తి కొన్ని రోజులుగా బస్ స్టాప్ లో ఉంటున్నాడని ప్రజలు డి డబ్ల్యూ వారికి సమాచారం ఇవ్వగా డి డబ్ల్యూ ఓ రాంగోపాల్ రెడ్డి ఆదేశం మేరకు బి డబ్ల్యు పనిచేస్తున్న ఎఫ్ఆర్ఓ సునీల్ సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ అనాథ వద్దకు చేరుకొని బి డబ్ల్యు ఓ సిబ్బంది అయినా ఎఫ్ ఆర్ వో సునీల్ ఆడమ్ సమక్షంలో అన్నం ఫౌండేషన్ కి తరలించటము జరిగినది ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ షెటర్ల అవకతవకలపై విచారణ చేయాలి

- రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలి
- మొగిలిసతీష్ ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** కరీంనగర్ పట్టణంలో కలెక్టరేట్ ఎదురుగా వున్న రెవెన్యూ షెటర్లలో అవకతవకల పై విచారణ చేసి రెవెన్యూ అధికారులను రిమూవ్ చేయాలి. జిల్లా కలెక్టర్ , కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ, ఫిర్యాదు చేయడం జరిగింది.పట్టణంలో మడిగలు షెటర్లు దుకాణ సముదాయాలు ,రెవెన్యూ షెటర్ల లో అవకతవకలపై విచారణ చేసి రెవెన్యూ అధికారుల పై చర్య తీసుకోవాలి. రెవెన్యూ క్లబ్ రెవెన్యూ ప్రాపర్టీ లో బ్యాంకు, హెూటల్, 37 ఇంటి నెంబర్లతో ఉన్న రెవెన్యూ ఆస్తులు. ఈ ఇంటి నెంబర్లపై మున్సిపల్ టాక్స్ 2002 నుండి 2024 సంవత్సరం వరకు,23 సంవత్సరాల నుండి 87,25, 532/-లక్షల రూపీలు.కట్టాల్సింది. ఉండగా, నామమాత్రంగా కొంత కట్టి ఓపెన్ చేపించుకోవడం జరిగింది. సంబంధిత అధికారులు వెంటనే మూసివేయాలని అదేవిధంగా మూడు సంవత్సరాలకు ఒకసారి టెండర్లు పెట్టాలి. నిబంధనలు ఉన్నా కూడా పట్టించుకోని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న, రెవెన్యూ, అధికారులు పై చర్య తీసుకుంటూ ఎలాంటి టెండర్లు పిలవకుండా 23 సంవత్సరాల నుండి ఒకే వ్యక్తిలపై షెటర్లు ఉండటం. దీనికి సహకరించిన రెవెన్యూ అధికారుల పై పూర్తి విచారణ చేసి అధికారులను రిమూవ్ చేయాలని కోరుతున్నాం. పల్లెల దేవరాజు సమాచార హక్కు చట్టం కార్యకర్త,, మొగిలిసతీష్ ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్. సభ్యులు ఫిర్యాదు చేశారు.

## పూలే స్ఫూర్తితో ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు పోతుంది

**మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా, బీసీ సంక్షేమ శాఖ**



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. దేశానికి జ్యోతిబాపులే అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్మరించుకున్నారు. వర్ణవివక్షను రూపుమాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం ,మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన కార్యచరణ మహెూన్నతమైందని తెలిపారు. భారతదేశంలో అట్టడుగు వర్గాల పై జరుగుతున్న దాష్టికాలపై పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే. తన జీవితాన్ని భార్య సావిత్రిబాయి సహకారంతో పోరాటం ప్రతిఘటన సంస్కరణకు అంకితం చేసిన మహెూన్నతుడాయన.కుల లింగ వివక్షతకు తావు లేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని పూలే ఆలోచన విధానాన్ని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకుతీసుకెళుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతిబాపులే ను స్మరించుకుంటూ ప్రగతి భవన్ కు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసుకున్నామని గుర్తు చేశారు. జ్యోతిబాపూలే విద్యా కు ఇచ్చిన ప్రధాన్యతతో వెనబడిన తరగతుల గురుకులాలకు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలుగా ముందుకు వెళ్తున్నాయి. తెలంగాణలో సామాజిక న్యాయం కోసం దేశానికే దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసుకున్నామని వెల్లడించారు. బీసీలకు 42% రాజకీయ విద్య ఉద్యోగాలు రిజర్వేషన్లు పెంచడానికి చట్టం చేసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోతూ సామాజిక న్యాయం ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలతో ముందుకు పోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు



**ఖమ్మం, ఏప్రిల్10( నినాదం న్యూస్):** అనాధ శవానికి అన్నం సేవా సంస్థ నిరాకులు అంత్యక్రియలు గురువారం నిర్వహించారు. ఇటీవల ఏన్కూర్ పోలీస్ పరిధిలో గుర్తుతెలియని 45 సంవత్సరాల మగ మృతదేహం లభ్యం కాగా పత్రికల ద్వారా గుర్తుపట్టిన కుటుంబ సభ్యులు ఏనుకూరు పోలీసు వారిని సంప్రదించి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల శవగారానికి వచ్చి మృతదేహాన్ని గుర్తుపట్టి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మృతుడి వివరాలు తెలిసిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన చుంచుపల్లి వాసి గోడి విజయబాబుగా ఇతను మతిథిమితం కోల్పోయి 15 సంవత్సరాలుగా ఊళ్ళ మీద తిరుగుతున్నాడని కుటుంబ సభ్యుల కథనం స్వస్థలానికి తరలించి అంత్యక్రియలు చేసుకునే స్తోమత లేక అన్నం ఫౌం దేషన్‌ని సంప్రదించగా కుటుంబ సభ్యుల సమక్షంలో వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని మార్చరీ నుండి స్వాధీనం చేసుకొని కుటుంబ సభ్యుల సమక్షంలో తెల్ల వస్తువులు చుట్టి పూలదండలతో గౌరవించి కుటుంబ సభ్యుల సమక్షంలో భలేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ అన్నం ఫౌండేషన్ చైర్మన్అన్నంశ్రీనివాసరావుపాటుసిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న హనుమాన్ జయంతికి పటిష్ట బందోబస్తు

**కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఈ నెల 12వ తేదీ శనివారంనాడు కరీంనగర్ లో నిర్వహించనున్న శ్రీ వీరహనుమాన్ విజయ యాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు ఏర్పాట్లు చేయనున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్, టౌన్ ఏసీపీ కార్యాలయంలో గురువారంనాడు డివిజన్ లోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. శోభాయాత్ర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ యాత్ర కరీంనగర్లోని వైశ్య భవన్ ప్రక్కన గల రామాలయం నుండి ప్రారంభమై రాజీవ్ చౌక్ , టవర్ సర్కిల్ , గంజ్ రోడ్ , రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా , కమాన్ రోడ్ మీదుగా , బస్టాండ్ , తెలంగాణ చౌక్ , ఐబీ చౌరస్తా , కోర్ట్ చౌరస్తా , మంచిర్యాల చౌరస్తా , గాంధీ స్టాట్యూ తిరిగి రామాలయం వద్ద ముగుస్తుందని తెలిపారు. దాదాపు ఆరు కిలోమీటర్ల మేర నిర్వహించు ఈ యాత్రకు 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పోలీసు కమీషనర్ తెలిపారు. యాత్ర నిర్వహించు మార్గం అంతా పోలీసు కమీషనర్ గురువారం నాడు ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనర్‌తో పాటు అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, ఏసీపీలు వెంకటస్వామి టౌన్ , యాదగిరిస్వామి ట్రాఫిక్ , టౌన్ ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ , సృజన్ రెడ్డి , జాన్ రెడ్డి , ఖరీముల్లాఖాన్ లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకి కళ్యాణలక్ష్మి గొప్ప వరం



**నేరేడుచర్ల ఏప్రిల్ 10(నినాదం న్యూస్:** కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే వరమని నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కును లబ్ధిదారులు 11వ వార్డుకు చెందిన కల్లూరి పద్మకు మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి లతో కలిసి వారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తంకుమార్ రెడ్డి నాయకత్వంలో నేరేడుచర్ల పట్టణం అన్ని విధాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దూసుకెళ్తుందని, అర్హులైన పేదలందరూ సన్న బియ్యం తింటున్నారని, నేడు మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారని,ఉచిత విద్యుత్‌తో పేదలందరికీ ఉచిత కరెంటు ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకారపు వెంకటేశ్వర్లు, చింతమల్ల సైదులు,బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణారెడ్డి,షేక్ ఇస్తియాక్, శ్రీరామ్ రెడ్డి, సుఖేందర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాసం కల్పించాలని నిర్వాసితుల ధర్నా



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఓసీపీలో నిత్యం చేపడుతున్న బ్లాస్టింగ్ లతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని, వెంటనే తమకు పునరావాసం కల్పించాలంటూ సింగరేణి భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి సింగరేణి పరిధిలోని పరుశురాంపల్లి ఓసి-3 వద్ద భూనిర్వాసితులు రహదారిపై ధర్నా చేపట్టారు. ఓసిలో చేపడుతున్న బ్లాస్టింగ్ వలన ఇండ్లు ధ్వంసం అవుతున్నాయని, మైన్ లో నుండి ఎగిసిపడే దుమ్ము, ధూళితో అనారోగ్యాల బారిన పడుతున్నామని, పంటలు సైతం నష్టపోతున్నామని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన 1200 ఎకరాల వ్యవసాయ భూమి ఓసిలో కోల్పోయామని, భూమి విలువ రూ.20 నుండి 25 లక్షలు ఉండగా సింగరేణి కేవలం రూ.15 లక్షలు చెల్లించిందని దీంతో తీవ్రంగా నష్టపోయామని వాపోయారు. ఓసి ద్వారా గ్రామంలోని ప్రజలు యువత ఉపాధిని కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. సింగరేణి సంస్థకు సర్వం ధారపోసిన తాము ఈనాడు రోడ్డుమీద పడాల్సిన పరిస్థితికి తీసుకువచ్చారని వారు అసహనం వ్యక్తం చేశారు. తమ గ్రామాన్ని వెంటనే మరోచోటికి తరలించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా ప్రధాన రహదారిపై నిర్వాసితులు ధర్నా చేపట్టడంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ధర్నా స్థలానికి చేరుకొని నిర్వసితులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, భూ నిర్వాసితులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సాయంత్రం వరకు ధర్నా కొనసాగడంతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**మంగపేట, ఏప్రిల్ 10 ( నినాదం న్యూస్ ) :** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డి అన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ ( సీతక్క), కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మంగపేట మండల కేంద్రంలోని పొదుమూరు ఎస్సీ కాలనీలో ముత్యాలమ్మ గుడి ప్రాంతంలో సిసి రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డి మాట్లాడుతూ రూపాయలు ఇరవై ఐదు లక్షల నిధులతో ఈ సి సి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. సిసి రోడ్డు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు పొదుమూరు ఎస్సీ కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు టివి హిదయతుల్లా,మాజీ జడ్పిటిసి సిద్ధంశెట్టి వైకుంఠం, మాజీ ఎంపీటీసీ మండవ రామకృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, మహబూబ్ ఖాన్, పూనెం ప్రశాంత్, తోట తిరుపతి, సంఘం కోటి, కృష్ణ, సయ్యద్ హుస్సేన్, చీర నరసింహారావు, బొల్లె రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ కోసం పెసా గ్రామసభ నిర్వహించాలి


### -కత్తిగూడెం గిరిజనులు డిమాండ్



**మంగపేట, ఏప్రిల్ 10 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని కత్తి గూడెం గ్రామంలో ఇసుక రీచ్ నిర్వాహణ కోసం పెసా గ్రామ సభ నిర్వహించాలని కత్తి గూడెం గ్రామానికి చెందిన గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. గురువారం మండలంలోని కత్తిగూడెంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో గ్రామానికి చెందిన పలువురు గిరిజనులు మాట్లాడుతూ ఇసుక రీచ్ ల ద్వారా గిరిజనులు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం సొసైటీలకు ఇసుక రీచ్ నిర్వహణ ఇస్తుంటే ఇప్పటివరకు కత్తి గూడెంలో ఇసుక ర్యాంపు నిర్వహణపై గ్రామ సభను అధికారులు నిర్వహించకపోవడం దారుణమన్నారు. 2025 మార్చి 28వ తేదీన గ్రామ సభ నిర్వహిస్తాం అని సర్కులర్ ఇచ్చిన అధికారులు అర్ధంతరంగా గ్రామసభను వాయిదా వేశారని, గ్రామసభను ఎందుకు వాయిదా వేశారో కూడా ఇప్పటి వరకు అధికారులు సమాధానం చెప్పడం లేదని అన్నారు. ఒక అధికారి గ్రామసభ నిర్వహిస్తాం అని చెప్పినా కూడా జిల్లా ఉన్నతాధికారి అడ్డుకుంటున్నారని, అధికారులు గ్రామసభ పెట్టకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక రీచ్ నిర్వహణ కోసం పెసా గ్రామ సభ ఏర్పాటు చేయకపోవడం వెనక అంతర్యం ఏమిటని, గిజనుల ఆర్థికంగా ఎదగడం పట్ల అధికారులకు ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. గ్రామంలో ఇసుక రీచ్ నిర్మాణ కోసం గ్రామ సభ పెట్టాలని అధికారుల చుట్టూ, కలెక్టర్ కార్యాలయం, ఎంపీడీఓ ఆఫీస్ చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నా ఇప్పటి వరకు గ్రామసభ పెట్టడం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెసా గ్రామ సభను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బాడిశ మోహన్ రావు, పున్నెం సాంబశివరావు, నాగుల శిరీష, కొమరం సత్యవతి, నక్కా మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన ప్రతీ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

### -మన్యసీమ పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడు తాటి నాగరాజు



**మంగపేట, ఏప్రిల్ 10 ( నినాదం న్యూస్ ) :** అకాల వర్షంతో నష్టపోయిన ప్రతీ రైతు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకో వాలని మన్యసీమ పరిరక్షణ సమితి ( డోలు దెబ్బ) మంగపేట మండల అధ్యక్షు డు తాటి నాగరాజు డిమాండ్ చేశారు. గురు వారం స్థానిక విలేకరులతో తాటి నాగరాజు మాట్లా డుతూ మంగపేట మండలం లోని నరసింహ సాగర్, శనగకుంట, మల్లూరు, మొట్లగూడెం, తిమ్మంపేట, నరేంద్రరావుపేట గ్రామాల రైతులు వడగండ్ల వర్షానికి నష్టపోయారని అన్నారు. మొట్లగూడెం గ్రామానికి చెందిన యాలం నరసింహారావు అనే గిరిజన రైతు వడగండ్ల వర్షం కారణంగా వరి పంట నేల రాలిందని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని అన్నారు. రైతులు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం కురవడం వల్ల ఎకరానికి 60 వేల వరకు నష్టపోయారని వాపోయారు. అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికి ఎకరానికి 60 వేల రూపాయలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మామిడి, మిర్చి, బొప్పాయి, అరటి రైతులు కూడాఎక్కువగా నష్టపోయారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 9100 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు నివేదిక ఇచ్చారని, పంటను బట్టి నష్టపరిహారం అందే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు. ఈదురుగాలి వర్షానికి దెబ్బతిన్న రేకుల ఇండ్లకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అమ్ముకోవడానికి వచ్చే రైతులకు అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు. అకాల వర్షం కురిస్తే ధాన్యం కాపాడుకోవడానికి కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

# ఆంగ్లబాష పట్ల ఆత్మస్థైర్యాన్ని పెంచాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఆంగ్ల బాష పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 54 ప్రాథమిక పాఠశాలల్లో రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు దిశ ఫౌండేషన్, ఈఎల్ ఎఫ్ ఇంగ్లీష్ సహకారంతో చేపట్టిన 80 రోజుల లెర్న్ టు రీడ్ ముగింపు సందర్భంగా జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకలో ఆయన పాల్గొన్నారు. వివిధ మండలాల నుండి వచ్చిన 1 నుండి 5 వ తరగతి చదివే విద్యార్థులు ఇంగ్లీష్ లో వారి సెల్ఫ్ ఇంట్రడక్షన్, రోల్ ప్లే, సంభాషణ మొదలగు అంశాలను ప్రదర్శించగా కలెక్టర్ సంభ్రమాశ్చర్యానికి గురై పిల్లలను, ఉపాధ్యాయులను దిశా ఫౌండేషన్ వారి కృషిని కొనియాడారు. అనంతరం ఉత్తమ ప్రతిబ కనపరిచిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కలెక్టర్ మెమెంటో, సర్టిఫికెట్ లను అందచేశారు. మొదటి దశలో తీసుకున్న 54 పాఠశాలల్లో ఈసిఐఎల్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం అయినందున మరో 54 పాఠశాలల్లో చేపట్టాలని, లెవెల్ 1 లో ఉన్న పిల్లలను లెవెల్ 8 వరకు తీసుకెళ్లే వరకు ఈ కార్యక్రమం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. కాగా దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ వారు మొదటగా గత నవంబర్ లో 54 ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వీడియో లెసన్స్ తో కూడిన డిజిటల్ మెటీరియల్ వర్క్ బుక్ లను సమకూర్చడం జరిగింది. ఈ మెటీరియల్ ను ఉపయోగించి ఉపాధ్యాయులు గత డిసెంబర్ నుండి పిల్లలకు బోధన చేయడం, యాక్టివిటీ లు చేయించడం ద్వారా పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని ఇంగ్లీష్ పట్ల భయం పోయి అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారు. గత నెలలో మంత్రి సీతక్క చల్వాయి పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థులు ఇంగ్లీష్ లో మాట్లాడడం చూసి మంత్ర ముగ్ధులయ్యారు. ఈ లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ బోధన కార్యక్రమం 80 రోజులు పూర్తి చేసుకొని విజయవంతం అయినందున కలెక్టర్ ఆడిటోరియంలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి జి పాణిని, సెక్టోరల్ అధికారి అర్షం రాజు, సాంబయ్య, దిశా ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, వివిధ మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఏప్రిల్ 10(నినాదం)::** నర్సంపేట నియోజకవర్గం లోని ఖానాపురం మండలంలోని అకాల వర్షం కారణంగా నష్టపోయిన పంటలను గురువారం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరంగల్ జిల్లా పాకాల ఆయకట్టు రైతులకి తీవ్రమైన నష్టం జరిగిందన్నారు. గత 3 రోజులుగా 2 సార్లు కురిసిన వడగళ్ల వర్షం 200 కిలోమీటర్ల వేగంతో వచ్చిన గాలి బీభత్సం వల్ల పొట్టకి వచ్చి ఈనినటువంటి వరి పంట పూర్తిగా నష్టం జరిగిందని పేర్కొన్నారు.వేలాది ఎకరాల్లో నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం , వ్యవసాయ శాఖ వెంటనే దిగి వచ్చి పంటల పరిశీలన చేసి వెంటనే సర్వే నిర్వహి%శీ%చలాని వివరించారు. నష్టపోయిన ప్రతి రైతు ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన డిమాండ్ చేస్తుందన్నారు.క్షేత్ర స్థాయి పరిశీలనకు 3 రోజులు అయినప్పటికీ జిల్లా యంత్రాంగం స్థానిక శాసన సభ్యుడు కనీసం స్పందించక పోవడం దురదృష్టంకరమన్నారు.రైతులకు పెట్టుబడి పూర్తి అయింది దిగుబడి చేతికి వచ్చే ఈ సమయంలో తీవ్రమైన నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.తీర్చలేని నష్ట పరిహారం ఎంత ఇచ్చిన రైతుకి నష్టమే జరిగిందన్నారు.రైతు భరోసా ఇవ్వకపోయినా పెట్టుబడి పెట్టీ పంటలు సాగు చేస్తే అకాల వర్షబావంతో రైతులు తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు.ఈ ప్రాంత బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు రైతు కుటుంబాలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన

- మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి
- డిజిటల్ విద్యాబోధనపై విద్యార్థులకు అవగాహన




**మహాముత్తారం, ఏప్రిల్ 10,(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన లభిస్తుందని మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి అన్నారు. ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా మహా ముత్తారం మండలం బోర్ల గూడెం, నిమ్మగూడెం, కొర్లకుంట, నర్సింగాపూర్ గ్రామాల ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంను సందర్శించారు. మండల విద్యా వ్యవస్థను నడిపించే కేంద్రంలో వివిధ ప్రత్యేకతలను చూసిన అనంతరం కస్తూరిబా గాంధీ పాఠశాల, మోడల్ స్కూల్ లను సందర్శించి డిజిటల్ విద్యాబోధనను, పాఠశాలలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం మహాముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని రకాల వసతులు ప్రభుత్వం సమకూరుస్తుందని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు, రాత పుస్తకాలు, రెండు జతల దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యా బోధన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్య బోధన జరుగుతుందని అన్నారు. మహాముత్తారం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు లావడ్యా ప్రకాష్ మాట్లాడుతూ మండలంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాలలో విద్యాబోధన జరుగుతోందని, తల్లితండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే అన్ని రకాల విద్యాపరమైన సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్రావు, పాపయ్య, కృష్ణమోహన్, శ్రీలేఖ, రవీందర్, రాంసింగ్, దేవ సింగ్, మంజుల, మౌనిక, రఘుపతి రెడ్డి, జయ మధుకర్ రావు, ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి తో పాటు స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



**మహాముత్తారం, ఏప్రిల్ 10(నినాదంన్యూస్):** బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య అందుతుందని మహాముత్తారం మండల విద్యాధికారి ములుగుపల్లి పాఠశాల హెచ్ఎం పాశం సంజీవరెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ములుగుపల్లిలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో అంకితభావం అనుభవం గల ఉపాధ్యాయులచే విద్యాబోధన కొనసాగుతుందని, రుచికరమైన మధ్యాహ్న భోజనం వారానికి మూడు కోడిగుడ్లు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫామ్స్ బాలబాలికలకు ప్రత్యేకమైన పరిశుభ్రమైన మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం వ్యాయామ విద్య సైన్స్ క్లబ్ ప్రయోగాల ద్వారా విద్యాబోధన జరుగుతుందని, గ్రామంలోని బడిఈడు పిల్లలందరూ ములుగుపల్లె ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలకు గ్రామాల్లోని పిల్లలను పంపడం మీ బాధ్యతగా భావించి పంపాలని వారిని ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తమదేనని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంకల గీతారెడ్డి, ఉపాధ్యాయులు అనిల్ నాయక్, కామిడి సతీష్ రెడ్డి, చంద్రకళ, పెనుకుల యాదగిరి సుధాకర్ రెడ్డి, వెంకటేష్, సంపంగి సదయ్య, అంగన్వాడి టీచర్ సమక్క, ఆయా నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం హైద్రాబాద్‌లో మే 7 నుంచి 31వరకు నిర్వహించే ప్రపంచ సుందరి పోటీలను రద్దు చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమల, రంగవల్లి, స్వర్ణక్క, బెల్లి లలిత లాంటి వీరనారీమణులకు పుట్టినిల్లు అని. ఎంతో పోరాట చరిత గల్ల తెలంగాణలో ఈ అందాల పోటీలను మహిళ లోకం అడ్డుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కార్పొరేట్ సంస్థల నుండి పెట్టుబడుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఆడవాళ్ళ అందాలను ఎరగా వేయడం శోచనీయమన్నారు. మహిళలు నిత్యం అత్యాచార హత్యలకు బలవుతున్న తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి అందాల పోటీలు నిర్వహించడం తగదన్నారు. కనీస ఉపాధి కరువైన పేదమహిళలు కుటుంబాలను పోషించే బాధ్యత తీసుకుని రెస్టారెంట్లు, బార్లలో రాత్రిపూట కూడా పని చేయడానికి సిద్ధపడుతున్నారని అలాంటి చోట్ల వారిపై అన్ని రకాలు వేదింపులు, అత్యాచార హత్యలు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. కూటికి లేని నిరుపేద మహిళల్లో కూడా అందం పట్ల శ్రద్ధను పెంచి వారీ చేత కాస్మోటిక్స్, పౌడర్లు, మేకప్ సామాన్లు కొనిపించాలని చూస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. పురుషుల శ్రమ మద్యం పాలైతే , మహిళల శ్రమ సౌందర్య సరుకుల పాలు చేస్తారన్న మాట వాస్తవమనే విషయాన్ని గ్రహించాలన్నారు. మహిళల్లో అంద గత్తెలు అనాకరులు అనే విభజన పెంచి మహిళలలో ఆత్మన్యూనత భావాన్ని పెంచే కుట్రలు చేస్తున్నారని, ఈ న్యూనత భవానికి మహిళలు కూలి డబ్బుల్ని వ్యాపారాల్లో తగలేసే కుట్రలు పన్నుతున్నారనారు.

## ఎస్ఎఫ్ఐ నేరేడుచర్ల మండల కమిటీ ఎన్నిక



**నేరేడుచర్ల ఏప్రిల్10(నినాదం న్యూస్):** ఎస్ఎఫ్ఐ నేరేడుచర్ల మండల నూతన కమిటీని 15 మందితో గురువారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా ఎన్.వర్షిత్,పోలె బోయిన జశ్వంత్,కమిటీ సభ్యులుగా నిమ్మల గణేష్,కమల్,సాయి పవన్,రాహుల్,రేవంత్, సైదా శివ,శ్రీరామ్ అజయ్,అభి తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా సంఘ నిర్మాణం చేస్తూ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తామని,విద్యారంగ సమస్యల పైన సమరశీల పోరాటాలు నిర్వహిస్థామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్,చిగుర్ల రాజు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కోదండ రామాలయ తొలి వార్షికోత్సవ వేడుకలు

### - నేత్రపర్వంగా శాంతి కళ్యాణం



**నేరేడుచర్ల ఏప్రిల్10(నినాదం న్యూస్)** నేరేడుచర్లలో నిర్మించిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయం తొలి యేడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి,ధర్మకర్త రాచకొండ నాగ మాధవ్ ల నేతృత్వం లో ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసా శాస్త్రి,ఉపేంద్ర శర్మ ల ఆధ్వర్యంలో మొదట గణపతి పూజ,పుణ్యాహవచనం,పంచగవ్య ప్రవసనం అనంతరం పంచామృతాల కళాశాలతో స్వామివారిలను అభిషేకించారు. అనంతరం పట్టు వస్త్రాలతో స్వామివారిని అలంకరించారు. తదనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై సీతారాముల శాంతి కళ్యాణ వేడుకలు శాస్త్రోక్తంగా సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నేత్రపర్వంగా జరిగిన కళ్యాణ వేడుకలను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ అన్న ప్రసాద వితరణ చేశారు. ఆయా కార్యక్రమాలలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రామ్మోహన్ రావు,కోశాధికారి టి ఎన్ స్వామి,పులిజాల వెంకట రమణారావు,గోళ్ళ సుధాకర్, యాగా శ్రీనివాస రావు,ఉప్పల కృపాకర్,నాగండ్ల శ్రీధర్,యడవల్లి వెంకటరెడ్డి,రాగిరెడ్డి గోపాల్ రెడ్డి,మాశెట్టి సైదయ్య,పివిటి,చిత్తనూరు సత్యనారాయణ,గుండా సత్యనారాయణ,రాచకొండ శ్రీనివాసరావు,పొనుగోటి జంగయ్య ,రెడ్డిమల్ల వెంకట రమణారెడ్డి,నిమ్మగడ్డ సుబ్బారావు, మురారిశెట్టి రమేష్,కొణతం చిన్న సీతారామ్ రెడ్డి,భువనగిరి అంజయ్య,చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి,జెట్టి వెంకటేశ్వర్లు,జింకల భాస్కర్,బాలెన సైదులు,కుంకు చిన్నయ్య, మర్రు శ్రీనివాసరావు,కాలం సైదులు పాల్గొన్నారు.

## విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేస్తాం

**కోదాడ, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల పైన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలను ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు.గురువారం అరిబండి లక్ష్మీనారాయణ స్మారక భవన్‌లో జరిగిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వాలు మారిన పాలకుల బుద్ధి మారడం లేదన్నారు.విద్యారంగంపై ఏ ప్రభుత్వం వచ్చినా సవతి తల్లి ప్రేమను చూపిస్తుందన్నారు.గత నాలుగు సంవత్సరాల నుండి 4,500 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని,సంక్షేమ వసతి గృహాలకు గురుకులాలకు పక్కా భవనాలు లేవని,మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల కాకపోవడం విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు.ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా హంగు ఆర్భాటంతో ప్రచారాలు నిర్వహిస్తూ లక్షలాది రూపాయల ఫీజుల దోపిడీ కి పాల్పడుతున్నారన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులు లేవని మౌలిక వసతులు కల్పించి,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,అధ్యాపక పోస్టులను మరియు యూనివర్సిటీలలో ప్రొఫెసర్ అసిస్టెంట్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు.ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడి విద్యారంగ సమస్యలను పరిష్కరించని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తాం అని వారు హెచ్చరించారు.

## రాజ్యాంగ వ్యవస్థను కాపాడుకోవాలి

**కోదాడ/అనంతగిరి,ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ పిలుపు మేరకు ,కార్యక్రమ కోదాడ హుజూర్నగర్ సమన్వయకర్త ముత్తినేని వీరయ్య ఆధ్వర్యంలో అనంతగిరి మండల కేంద్రంలో జై బాబు జై భీమ్ జై సం విధాన్ యాత్రను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపల్లి వాసు మాట్లాడుతూ....బీజేపీ ప్రభుత్వం ఒక ప్రక్క రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తూ, మరో ప్రక్క రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలందరూ కి సమానంగా హక్కులు కల్పించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ని ఉద్దేశించి నిండు సభలో అమిత్ షా కించ పరుస్తూ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ , రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా గ్రామ గ్రామాన ఈ యాత్ర చేస్తున్నట్లుగా తెలిపారు. ప్రజల హక్కులను, ముఖ్యంగా 'భావ ప్రకటనా స్వేచ్ఛ'ను కాపాడటం రాజ్యాంగాన్ని రక్షించడం లక్ష్యమే కాంగ్రెస్ పార్టీహింస లేని శాంతియుత విప్లవం భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టింది అన్నారు.

శుక్రవారం, తెలంగాణ
11 ఏప్రిల్ 2025
www.ninadam.co.in

# నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం



మహేశ్వరం, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) : రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన పోలే పల్లి జ్యోతి కుమార స్వామి గార్ల పిల్లలు సుప్రి య మణిదీక్షిత్ మరియు మాదాయ పల్లి గ్రామానికి చెందిన భూషమోని మాధవి శ్రీను గార్ల పిల్లల చదువుల కొరకు గత నాలుగు సంవత్సరాల నుండి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుండి పిల్లల్ని చదివిస్తున్నారు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భరత వైస్ చైర్మన్ మరియు తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఈరోజు 50000 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందిలి పిల్లల తల్లులు జ్యోతి మాధవి ఆనందంతో వెళ్లే వెళ్లలా మీకు రుణపడి ఉంటాము అని చెప్పారు వెంకటేష్ అన్న గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతారం గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య రాములు యాదవ్, ప్రొద్దుటూరు కిషోర్, బూర్గు శ్రీధర్, శ్రీను, నరేష్ నరసింహ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవాలు



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : కొండాపూర్ డివిజన్ గచ్చిబౌలి వడ్డెర బస్తీలో బొడ్రాయి ప్రతి ష్టాపన మహోత్సవాలు గురు వారం ఘనంగా ప్రారంభ మ య్యా యి. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామ సంస్కృతి, సాంప్రదాయాలకు, భద్ర తకు సంబంధించిన అనేక అంశా లకు ముఖ్యపాత్ర బొడ్రాయి పోషిస్తుం దని అన్నారు. బొడ్రాయిని అన్ని గ్రామాలలో నెలకొల్పుకుని దుష్టశక్తులను గ్రామంలోకి రాకుండా ఆపదల నుండి కాపాడు తుందని మనందరి నమ్మకమని అన్నారు. గ్రామాల ఐక్యతకు, శుభకార్యాలకు చిహ్నంగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు బొడ్రాయి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, వెంకటేష్, నారాయణ, బాలరాజ్, సాయి తిరుపతి, శ్రీను, పాండు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదవారి ఇంట్లో ఆనందం చూడాలన్నదే

# మా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం

- కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



జవహర్ నగర్ ఏప్రిల్10 (నినాదం న్యూస్): రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంట్లో ఆనందం చూడా లన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. గురువారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సన్న బియ్యంతో అన్నం తినాలన్నా లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన నేపథ్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లబ్ధిదారుడు రమ ణయ్య ఇంట్లో ఆ కుటుంబ సభ్యులతో కలిసి టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్ యాదవ్ ఇతర ప్రము ఖులతో స్వయంగా సహపంక్తి భోజనం చేశారు. అనంతరం మాట్లాడుతూ, సన్న బియ్యం ఎలా ఉన్నాయంటూ లబ్ధిదారుల్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వజ్రేష్ యాదవ్ లబ్ధిదారులతో మాట్లాడుతూ ఉచిత కరెంటు పథకం గ్యాస్ సిలిండర్ పథకం తదితర ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అంటూ ఆరా తీశారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొ రేషన్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫహీమ్, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ జైపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని సహపంక్తి భోజనాలు చేశారు.

# యువత సమాజ సేవలో ముందుండాలి

- ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్



మహేశ్వరం, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) : సమాజ సేవలో యువత అన్ని రంగాల్లో ముందుం డాలని యాకుత్ పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్ అన్నారు. హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని కలిందానగర్ కమిటీ హాల్ లో ఈద్ మిలాప్ ఏఐఎంఐఎం ప్రైమరీ యూనిట్ అధ్యక్షులు సయ్యద్ కరీం వుద్దీన్ అక్రమ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు కమిటీ సభ్యులు పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ సేవలో యువత ముందుకు ప్రజాసేవకు రావాలని పిలుపునిచ్చారు. సంతోష్ నగర్ కాలనీలో ప్రతి ఒక్కరు అభివృద్ధిపై సహకారం అందించాలన్నారు. స్థానిక సమ స్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్ర మంలో మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి,మలక్ పేట్ ఇంచార్జి రహమత్ ఉల్లా తయ్యబ్, సంతోష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ ముజఫర్ హుస్సేన్, కుర్మగూడ డివిజన్ కార్పొరేటర్ షఫత్ అలీ సభ్యులు, పెద్దలు అభిమానులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




అల్వాల్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) : మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ డివిజ న్లో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి నంది కంటి శ్రీధర్ తో కలిసి పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓల్డ్ ఆల్వాల్ ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రమును కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి తో కలిసి ప్రారంభించారు. వెంకటా పురం డివిజన్లో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ఈ చలివేంద్రాలు బాటసారులకు దహార్తి నుండి ఎంతో వెసులుబాటు అన్నారు. వెంకటాపురం ఆదర్శనగర్ లో ఏర్పాటుచేసిన డ్రైన్ బాక్స్ పనులను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డోలి రమేష్, సూర్య ప్రకాష్ రెడ్డి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు

# వేసవికాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

- నిర్వాహకులను ప్రశంసించిన అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతలను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రశంసించారు. గురువారం మాదా పూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో సీనియర్ నాయకులు సురేష్ నాయక్ జ్ఞాపకార్థం సురేష్ నాయక్ చారిట బుల్ ట్రస్ట్ అధినేత నగేష్ నాయక్ వారి ఆధ్వ ర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేం ద్రంను ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్ తో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం చల్లని మజ్జిగను కాలనీ వాసులకు, బాటసా రులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసుకోవడం చాలా అభినదించదగ్గ విషయం అని అన్నారు. నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నా యని ప్రజలు ఈ వేసవి కాలంలో నీళ్లకు ఇబ్బంది పడకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేసవి కాలంలో ప్రజలకు ఉపయోగపడేలా ఇలాంటి చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి కార్య క్రమం అని ఈసందర్భంగా చలి వేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను సురేష్ నాయ క్ చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందిం చారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినదిం చడం జరిగినది .అందరూ స్వచ్చందంగా ముందుకు వచ్చి చలి వేంద్రలు ఏర్పాటు చేయాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు మార్గదర్శి

- టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్






జవహర్ నగర్, ఏప్రిల్10 (నినాదం న్యూస్) : ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు మేడ్చల్ నియోజకవర్గం లోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో గురువారం జై బాబు,జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ రక్షణ పాదయాత్ర ను కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాం గం ప్రపంచ దేశాలకు ఒక మార్గదర్శి లాంటిదని, ప్రపం చం లోని అన్ని రాజ్యాంగాలకు దిక్సూచి లాంటిదని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని అలాంటి రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొ న్నారు. రాజ్యాంగ రక్షణ పాదయాత్ర రాజ్యాంగ విలువలను రాజ్యాంగ సూత్రాలను రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ప్రజలకు వివరించడానికి, ప్రజలు భారత రాజ్యాంగానికి ఉన్న గొప్ప విలు వలను అందరికీ తెలియజేయాలని ఉద్దేశంతోనే జై భీమ్ జై సమి దాన్ రాజ్యాంగ రక్షణ పాదయాత్ర ముఖ్య ఉద్దేశమని తెలి పారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ కు కట్టుబడి ఉంటామంటూ ప్రమాణం చేశారు. అనంతరం అంబేద్కర్, గాంధీజీ చిత్రపటా లకు పూలమాలలు వేసి వందనం సమర్పిం చారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫహీమ్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లె పూల శ్రీకాంత్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సి పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సదానంద్, శంకర్ గౌడ్, సంగుసూరు అశోక్ గుప్తా, బల్లి శ్రీనివాస్, నాయకం భాస్కర్ పటేల్, దయాక రాచారి, బూడిద వెంకటేష్, కార్పొరేటర్లు ,మాజీ ప్రజా ప్రతిని ధులు, సీనియర్ నాయకులు, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా,దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పా రామ రావు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తా

- రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి
- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనం తరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూ లంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనునిత్యం అణగారిన వర్గాల అభివృద్ధికి అండగా ఉంటానని, నియోజకవర్గంలో స్థానిక సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వం సహకారం వల్ల కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుందాన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కూడళ్లకు నూతన సొబగులు

- ఆహ్లాదకరంగా మారనున్న ప్రయాణం



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : శేరిలింగంపల్లి నియో జకవర్గం పరిధిలోని గచ్చిబౌలి జంక్షన్, నల్లగండ్ల తెల్లాపూర్ చౌరస్తా జంక్షన్ లు, రహదారులు నూతన హంగులను సంతరిం చుకుంటున్నాయి. ప్రధాన కూడళ్ల అభివృద్ధితో వాహనదారులకు ప్రయాణం ఆహ్లాదకరంగా మారనున్నది. గురువారం శేరిలిం గంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి జంక్షన్, నల్లగండ్ల తెల్లాపూర్ చౌరస్తా జంక్షన్ లను పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, గంగాధర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి కూడలిని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని, అభివృద్ధి చేసిన జంక్షన్ల ను ప్రారంభించు కోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. అన్ని హంగు లతో, సకల సౌకర్యాలతో కూడలిని అభివృద్ధి చేయడం జరిగిందా న్నారు. ప్రజలు, వాహనదారులను, చూపరులను ఆకట్టుకునేలా అద్భుతంగా కూడలిలను తీర్చిద్దిద్దడం జరిగిందని, పిల్లలు, వృద్ధులు ,ప్రజలు కాసేపు సేద తిరడానికి అనువుగా, కూర్చోడా నికి వీలుగా బల్లలు ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి కూడలిని సుందర శోభిత వనంగా తీర్చి దిద్దుతామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సంస్కృతి పాఠశాల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

- విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి
- కార్పొరేటర్ జగన్, సీఐ నరసింహులు






కుత్బుల్లాపూర్, ఏప్రిల్10 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియో జకవర్గం జగద్గిరిగుట్ట లోని సంస్కృతి పాఠశాల 15వ వార్షి కోత్సవ వేడుకలు పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకలకు జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలు కుల జగన్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవ హరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో పిల్లలు అనాలోచితంగా పెడదారులు పట్టి జీవితాలను నష్టపోవడం బాధాకరమన్నారు. తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా పిల్లలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాజీవ్ గృహాల ప్రాంతంలో సంస్కృతి పాఠశాల ఉన్నత విలువలతో కూడిన మారుతున్న కాలానుగుణంగా పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా విద్యాబుద్ధులను నేర్పిస్తుందని తెలిపారు. ఇలాంటి పాఠశాలలో చదివించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ట్రాపసా గ్రేటర్ కుతుబులాపూర్ నాయకులు వినోద్ జాదవ్, వెంకటేష్, నరసింహులు గౌడ్, దయాకర్, శ్రీశైలం, వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నరసింహులు గౌడ్, సంస్కృతి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు గౌడ్, కరస్పాండెంట్లు ప్రవీణ్, నరేందర్, మధు, శ్యాం, స్థానిక నాయకులు వెంకటేష్, ఎర్ర లక్ష్మయ్య, ఆంజనేయులు, పరుశురాం, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ డివిజన్లో ఎమ్మెల్యే పాదయాత్ర



అల్వాల్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) : అల్వాల్ డివిజన్ పరిధి లోని ఆదర్శ్ నగర్లో కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డితో పర్యటించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి పర్యటన సందర్భంగా ఆదర్శనగర్ కాలనీవాసులు స్థానికులు విద్యుత్ తీగలు విద్యుత్ స్తంభాలు పక్కకు మార్చాలని, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యను పరిష్కరించాలని, ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు.ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచాలని కాలనీవాసులు ఎమ్మెల్యే కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సంబం ధిత అధికారులను వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కాలనీవాసులు పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థులకు దోహదపడతాయి

- ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్ రెడ్డి




కొడంగల్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :ఎన్ ఎస్ ఎస్ కార్యక్ర మాలు విద్యార్థులకు దోహదపడతాయని కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలం లోని చిట్లపల్లి గ్రామంలో వారం రోజుల పాటు ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలు చరిత్ర అధ్యాపకులు డాక్టర్ ఈ.సోమ్లనాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులు కొనసాగించారు. ముగింపు రోజు కార్యక్రమానికి హాజరైన ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వారం రోజుల పాటు విద్యా ర్థులు కొనసాగించిన స్వచ్ఛ భారత్, చెట్లునాటడం, డాపౌట్స్ విద్యార్థుల ను గుర్తించడం, మూఢనమ్మకాల నిర్మూలన పై గ్రామస్థులకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు కొనసాగించడం పట్ల విద్యార్థులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థులు నాయ కత్వ లక్షణాలు, సామాజిక సేవా దృక్పథం, అంకితభావం, వంటి అనేక నైపుణ్యాలు అలవాటు అవుతాయన్నారు. ఈసందర్భంగా విద్యార్థుల కు సర్టిఫికేట్ లు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఎన్. శ్రీనివాస్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి

# పేదలకు వరం లాంటిది

- మేడ్చల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వజ్రేష్ యాదవ్



జవహర్ నగర్ ఏప్రిల్ 10 (నినాదం న్యూస్): ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. గురువారం మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా నిలుస్తుందని, మేడ్చల్ నియోజ కవర్గం పరిధిలోని వివిధ మండలాల వారికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కింది లబ్ధిదారులకు అందజేశారు. వారిలో బట్ట కవిత జగన్ గూడా గ్రామం, శామీర్పేట్ మండలం రూ .60,000. జనగామ బాల కృష్ణ బాలాజినగర్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ రూ.60,000 కంసమ్మ కేశపూర్ గ్రామం, శామీర్పేట్ మండలం రూ. 44,000 కయ్యం సునీత జగన్ గూడ గ్రామం, శామీర్పేట్ మండలం రూ. 60,000 సాదిక్ ఇక్బాల్ కేశారం గ్రామం, శామీర్పేట్ మండలం రూ. 60,000 కప్పల వెంకటేష్ దమ్మాయిగూడ మున్సిపాలిటీ రూ.44,000 లు లబ్ధిదారులకు మంజూరయ్యాయని ఇవి వారికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు పల్లపు రవి కుతాడి సాయి గొడుగు వేణు, సీనియర్ నాయకులు కోటేష్ గౌడ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గొర్రెల మందపై కుక్కల దాడి

- 50 గొర్రెలు మృతి




చేవెళ్ల ఏప్రిల్ 10( నినాదం న్యూస): అర్ధరాత్రి గొర్రెల మం దపై కుక్కలు దాడి చేసిన ఘటనలో దాదాపు 50 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. చేవెళ్ల మండలం తంగడపల్లికి చెందిన అనంతయ్య (50) గొర్రెల కాస్తూ జీవనం కొనసాగి స్తున్నాడు. రోజూలాగే గొర్రెలను ఇంటి పక్కన మందలో కొట్టి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గొర్రెల మందపై కుక్కలు దాడిచేశాయి. 47 గొర్రె పిల్లలు, 6 గొర్రెలపై దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. గురువారం తెల్ల వారుజామున లేచి చూడగా అప్పటికే గొర్రెలు చనిపోయి ఉన్నట్లు అనంతయ్య తెలిపాడు. ప్రభుత్వం తనను ఆదుకో వాలని కోరుతున్నాడు.



# ధాన్యం కొనుగోళ్లలో తరుగు, కోతలు విధించవద్దు

**చొప్పదండి శాసనసభ్యులు**
**మేడిపల్లి సత్యం**



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యంలో ఎలాంటి తరుగు, కోతలు విధించవద్దని, ధాన్యం కల్లాల వద్ద రైతులకు అన్ని వసతులు కల్పించాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాల శాఖ అధికారులతో, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ప్రభుత్వం ఎటువంటి లోటూ రానివ్వడం లేదని అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గంలో ఒక్క గుంట భూమి కూడా ఎండిపోకుండా చివరి ఆయకట్టు వరకు సాగు నీళ్లు ఇస్తున్నామని తెలిపారు. గత కొనుగోళ్లలో రైతుకు 48 గంటల్లోగా ధాన్యం విక్రయ సొమ్ము చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతుకు కావలసిన అన్ని వసతులు, సౌకర్యాలను కల్పించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లాలో గత పంట సీజన్లలో ఎలాంటి కోతలూ లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరి గిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా ప్రస్తుత యాసంగిలోనూ అదే తరహాలో కొనుగోళ్లు జరపాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కట్టింగ్ విధిం చవద్దని మిల్లర్లను ఆదేశించారు. రైతులు శుభ్రమైన, పక్వానికి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా గతంలోనే హార్వెస్టర్లకు సమావేశం నిర్వహించామని తెలిపారు. షెడ్యూల్ హార్వెస్టింగ్ పై కూడా అవగాహన కల్పించామని అన్నారు. కాబట్టి ఈసారి మిల్లర్లకు ఇబ్బందులు ఉండవని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచిం చారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీ కాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు పాల్గొన్నారు.

## గౌడ మహిళా ఆడపడుచును అవమానించిన వారిని శిక్షించాలి



**ఖమ్మం, ఏప్రిల్10(నినాదం న్యూస్):** గౌడ మహిళా ఆడపడుచున్న అవమానించిన వారిని శిక్షించాలని మేకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి తూలుపునూరు దానయ్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతి పతుం అందించారు. ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రా మ రామాలయములో వీడీసీ సబ్యులు, రామాలయం పూజారి ఇరువురు కూడా గౌడ మహిళలను శ్రీరామ నవమి రోజున దేవాలయ ములో కుంకుమార్చన చేస్తుండగా వారిని అడ్డుకొని వెళ్ళగొట్టినారు. గౌడ ఆడబిడ్డలను అవమానిచిన సంఘ టనపై రాష్ట్ర వ్యాప్తముగా గౌడ సంఘాలు రగిలిపోతున్నాయి. డబ్బులు ఇవ్వనిదే చెట్లు గీయ రాదని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం వారు చెట్ల పన్ను రద్దు చేసినా గాని వీరి ఆగడాలకు అంతులేకుండా పోయినది గౌడ మహిళల మనోభావాలు దెబ్బ తినేల ప్రవర్తించిన వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలి. బాధితు లకు రక్షణ కల్పించాలి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తముగా ఆందోళనలు చేపట్టిన్నాము వీడీసీ వ్యావస్తను రద్దుచేయాలని ఇట్టి విషయాన్ని సీఎం గారికి టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్‌కి మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకవెళ తాము ఐన న్యాయం జరగకపోతే మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌కి పిర్యాదు చేయటము జరు గుతుంది . ఈ వీడీసీ ఆగడా లపై మేధావులు ప్రజలు ప్రజా స్వా మిక వాదులు ప్రజా సంఘాలు అన్ని కుల వర్గ సంఘాలు తీవ్రంగా ఖండించాలని కోరుతున్నాను.

## పాఠశాల వార్షికోత్సవం



**వెల్గటూర్,ఏప్రిల్10(నినాదం న్యూస్):** రాజక్కపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు విద్యార్థుల కేరింతలు, ఆటపాటల మధ్య గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గురుకుల విద్యాలయాల్లో సీట్ సాధించిన ఐదుగురు విద్యార్థులను మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులలో మానసిక ఒత్తిడిని తగ్గించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగరాజు, సహోపాధ్యాయురాలు రోజా, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వైద్య వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల లక్ష్యం

**ఎంపీడీవో వెంకటేశ్వరరావు**



**వెల్గటూర్,ఏప్రిల్10(నినాదం న్యూస్):** గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పైడిపల్లి ఉపాధ్యాయులు ముద్రించిన ముందస్తు బడిబాట కరపత్రాన్ని గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మండల విద్యాధికారి భోనగిరి ప్రభాకర్, ప్రాథమిక పాఠశాల పైడిపల్లి ప్రధానోపాధ్యాయులు తులసి ఆగమయ్యలతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అందించే ఉచిత నాణ్యమైన విద్య మరియు వివిధ రకాల సౌకర్యాలను గ్రామంలోని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్, పైడిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి ఆగమయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్-1 లో ప్రీ స్కూల్ మేళా



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల జమ్మికుంట మం డలంలోని మడిపల్లి అంగన్వాడి సెంటర్-1లో ఏప్రిల్ మాసం సందర్భంగా సంవత్సరంలో మొత్తం అంగన్వాడి సెంటర్ నందు జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాలు ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల మానసిక శారీరక నైపుణ్యాలను ప్రదర్శిం పజేసి ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా నర్సరీ ఎల్కేజీ యూకేజీ ఇం గ్లీష్ మీడియం విద్యను బోధిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడు తామని అవగాహన కల్పించారు. పిల్లల తల్లి దండ్రుల సమక్షంలో పిల్లల అభివృద్ధి నివేదిక కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శిరీష అంగన్వాడి టీచర్లు భోగ కరుణ నమిండ్ల కవిత గంగారపు తిరుపతమ్మ, అంగన్వాడి ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దుష్ప్రభావాలు లేని సహజ వైద్యం హోమియోపతి

**ప్రముఖ హోమియో వైద్యులు**
**డా: శ్రీనివాస్**



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్)** ప్రపంచవ్యాప్తంగా హోమియోపతి వైద్య విధానానికి అధిక ప్రజాదరణ ఉందని, సహజ ప్రకృతి వనరుల నుంచి సేకరించిన ఔషధాలతో రోగ కారణ మూలాలను గుర్తించి ఖచ్చితమైన వైద్యం అందించేందుకు హోమియోపతి ఉపయుక్తంగా ఉంటున్నదని, ఈ విధానంలో హోమియో ఔషధాలు వాడడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని నగర ప్రముఖ హోమియోపతి వైద్యులు డా శ్రీనివాస్ అన్నారు. లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ప్రపంచ హోమియోపతి దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కాల క్రమంలో హోమియోపతి వైద్యంలో సకారాత్మక మార్పులు రావడంతో రోజు రోజుకు హోమియో పై ప్రజలకు నమ్మకం పెరగడం హర్షణీయమని అన్నారు. లీడ్ ఇండియా అధ్యక్షుడు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ హోమియోపతి పితామహుడు డా: శామ్యూల్ హెన్‌మన్ చొరవతో వెలువడిన హోమియోపతి వైద్య విధానంలో ఆధునిక పరిశోధనల ఫలితంగా మెరుగైన వైద్య సేవలు అందించ బడుతున్నాయని, ప్రజలకు ఈ వైద్య పట్ల క్రమంగా నమ్మకం పెరుగు తున్నదని హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి డా: ఎస్ మనోహరాచారి, కార్యవర్గ సభ్యులు మహేందర్‌లు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా హోమియోపతి వైద్యుల సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషదాయకం అని అన్నారు. తర్వాత డా శ్రీనివాస్‌ను లీడ్ ఇండియా బాధ్యులు ఘనంగా సన్మానించారు.

## పిల్లల భవిష్యత్ కోసం రేకుల షెడ్డు నిర్మాణం

- దాతలు ముక్క నవీన్ స్వాతి చేతుల మీదుగా ప్రారంభం
- సాయి మానసిక పాఠశాల సేవలు అభినందనీయం




**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగపడే రెండు లక్షల 50 వేల రూపా యలతో నిర్మించిన ఐరన్ రేకుల షెడ్డు, వరం డాను హుజురాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ ముక్క నవీన్,,డాక్టర్ శ్రీమతి స్వాతి పుణ్య దంపతుల ప్రథమ పుత్రుడు కీర్తిశేషులు ముక్క నివేష్ జ్ఞాపకార్థం నిర్మించిన రేకుల షెడ్డు, వరండాను వారి తాతయ్య డాక్టర్ కృష్ణమూర్తి , నానమ్మ ముక్క అరుణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ, అమెరికాలో రోడ్డు ప్రమాదంలో ముక్క నివేష్ చనిపోవడం ఎంతో బాధాకరమైన విషయం అని, ఆయన జ్ఞాపకార్థం మా దివ్యంగా పిల్లల ఆశ్రమంలో ఆయన పేరుపై పిల్లలకు ఉపయోగపడే పెద్ద రేకుల షెడ్డు, వరండా నిర్మించడం ఎంతో గొప్ప విషయం, గొప్ప నిర్ణయం అని ఆయన అన్నారు. కీర్తిశేషులు ఒక్క నివేష్ ఆ పరమాత్మని సన్నిధిలో ప్రశాంతంగా ఉండాలని, ఆయన ఆత్మ ఆ భగవంతుని సన్నిధిలో సేద తీరాలని, ఇంత పెద్ద సహకారాన్ని అందించిన డాక్టర్ ముక్క నవీన్ డాక్టర్ శ్రీమతి స్వాతి దంపతులకు మా పేరెంట్స్ కమిటీ తరఫున ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దళిత బంధు రెండో విడత గ్రౌండింగ్ ప్రక్రియ త్వరగా చేయండి

- సమస్య పరిష్కారం కాకుంటే రోడ్డెక్కి పోరాటం చేస్తాం
- అధికారులకు వినతి పత్రం ఇచ్చిన దళిత బందు సాధన సమితి



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో గురువారం దళిత బందు రెండవ విడత నిధులకు సంబందించిన గ్రౌండింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ ఎంపీడీఓ లకు యూనిట్ వెరిఫికేషన్ వెంటనే చేయాలని వినతి పత్రం అందించినట్లు దళిత బంధు సాధన సమితి కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

జిల్లా కలెక్టర్ నుండి యూనిట్ వెరిఫికేషన్ చేయాలనీ ఆదేశాల వచ్చిన కూడా అధికారులు దళితబందు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇది ముమ్మాటికీ దళితులను మభ్యపెట్టాలని ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని వారు పేర్కొన్నారు. గతంలో దళిత బంధు రెండో విడత నిధుల కోసం దళితులంతా ఏకమై రోడ్డు ఎక్కి ఎన్నో పోరాటాలు చేసి చివరికి ప్రభుత్వమే దిగివచ్చి దళిత బందు నిధులు మంజూరు చేయాలనీ జనవరి 27 న ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఆర్డర్ కాపీ రిలీజ్ చేసిందని వారు అన్నారు. అయిన కూడా అధికారులు దీనపై ఏలాంటి ప్రక్రియ మొదలుపెట్టడం లేదు అంబేద్కర్ జయంతి లోపు దళితబందు గ్రౌండింగ్ మొదలు ట్టకపోతే మళ్ళీ 5000 కుటుంబాలతో రోడడెక్కి పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వచ్చేలోపే దళితబందు మంజూరు పూర్తిస్థాయిలో అయిపోయే విదంగా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి నియోజకవర్గ ఇంచార్జ్ కోలుగూరి సురేష్ కోలుగూరి నరేష్ అకినపల్లి ఆకాష్ సరిగోమ్ముల విజయ్ అకినపల్లి శిరీష ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజల నీరాజనం

**సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు**
**కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సుభాష్ నగర్ మెయిన్ రోడ్డులో గల హనుమాన్ టెంపుల్ నుండి పాదయాత్ర ప్రారంభమై 1,2,20,23 డివిజన్ల మీదుగా రెడ్డి గార్డెన్ వరకు కొనసాగింది. ఈ పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కి వంద సంవత్సరాల క్రితం మహాత్మా గాంధీ అధ్యక్షుడిగా ఉండి స్వాతంత్ర్య పోరాటం చేసిన సంగతి ఈ తరానికి తెలుపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర కొనసాగుతుందని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, తాజా మాజీ కార్పొరేటర్ ఆర్ష కిరణ్మయి మల్లేశం, మెతుకు కాంతయ్యా, చింతల కిషన్, అటెపు వేణు, కోడూరి రవీందర్ గౌడ్, లింగమూర్తి, జంగపెల్లి మల్లయ్య, కాశెట్టి శ్రీనివాస్, దామోదర్, గుండటి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆప్టిట్యూడ్ ఒలంపియాడ్లో అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** రీజనింగ్ ఆప్టిట్యూడ్ వలన విద్యార్థులకు చాలా కీలకమైన అంశాలని వారికి విజయాలను అందించడంలో విశేష పాత్ర పోషిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఇంటర్నేషనల్ రీజనింగ్, ఆప్టిట్యూడ్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రేత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ముఖ్యంగా వారి మేధస్సుకు కొలమానంగా రీజనింగ్ ఆప్టిట్యూడ్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఈ అంశాలలో విద్యార్థులకు చాలా లాభాలు చేకూరుతాయని అభిప్రాయపడుతూ ముఖ్యంగా విద్యార్థులకు సృజనాత్మకతతో పాటు కొత్త ఆలోచనలు పెంపొందిస్తూ నిర్ణయాత్మక శక్తిని పోషిస్తుందని తెలుపుతూ వారు అవలంభిస్తున్న విద్యా విధానానికి గొప్ప ప్రతీకా అని అభివర్ణించారు. ఈ విషయానికి ఉన్న విశిష్టతను దృష్టిలో పెట్టుకొని పలు సం స్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటూ ప్రపంచ స్థాయి ప్రమాణాలను పాటిస్తు ఈ విద్యను అందిస్తున్నామని చెప్పారు. పతకాలు సాధించిన విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని ఘన విజయాలను సాధించి పాఠశాలకు వన్నె తెవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఫొటో స్టూడియోల బంద్



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** కరీంనగర్ పట్టణంలో ఫోటో స్టూడియోల పెరిగిన పేపర్ ఇంకు, ప్రింటింగ్ ధరలు పెరగడం వల్ల ఒకరోజు బందు పాటించడం జరిగింది దీనికి సహకరించిన ల్యాబ్ ఫోటో ఫ్రేమ్స్ అనుబంధ దుకాణాలు సహకరించడం జరిగింది కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ వారే స్వచ్ఛందంగా దుకాణాలను మూసి వేయడం జరిగింది. పెరిగిన రేట్లు గురువారం నుండి అమలులోకి వస్తాయని తెలియజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రధాన కార్యదర్శి లాడేరవి, సలహాదారుడు కేదార్ రెడ్డి, కరీంనగర్ టౌన్ ప్రెసిడెంట్ కొప్పుల కనకారావు, నాగిశెట్టి రమేష్ ,నైస్ రఫీ, రాజ్, వేణు, మాటురిరంజిత్ , గాలి పల్లి స్రవంతి, స్రవంతి జిల్లా ప్రెసిడెంట్ తుమ్మ చందు భూమన్న పటేల్, మధుసూదన్ గౌడ్, ఫోటో వీడియో గ్రాఫర్స్ఆల్బమ్ డిజైనర్స్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఏఎంసీ చైర్ పర్సన్


**ఓదెమ్మ మృతి బాధాకరం పుల్లూరి స్వప్న సదానందం...**



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన పుల్యాల వినోద్ నానమ్మ అయిన పుల్యాల ఓదెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుటుంబ సభ్యులను గురువారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతురాలు పుల్యాల ఓదెమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాయంపేట తాజా మాజీ సర్పంచ్ ఆకినపల్లి సుజాత భద్రయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాసాడి కిషన్ రావు యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా ఆలయ ఫౌండేషన్ సేవలు

**ఆలయ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గాదె గుణసాగర్**



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** అభాగ్యులకు అండగా ఆలయ ఫౌండేషన్ సేవలు అందిస్తుందని ఆలయ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినసాగర్ అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిదిలోనీ దర్మారం ప్రాంతానికి చెందిన శనిగరపు రాజయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికి పరిమితమై నడవడానికి కూడా కష్టంగా వుండి ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో శనిగరపు సమ్మయ్య కు వీల్ చైర్ ను అందజేశారు. విద్యా వైద్యం ఉపాధి లక్ష్యంగా గత పది సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ వరంగల్ ఆదిలాబాద్ జిల్లాలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామనిమధ్యప్రదేశ్ రాష్ట్రంలో వుండి జన్మభూమి పై మమకారంతో సేవ చేయడం చాలా సంతోషకరమైన విషయం అని కాలు కోల్పోయిన వికలాంగులకు జైపూర్ ఫుట్ ను అందించడం తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు గ్రామీణ ప్రాంతాలు ఏజెన్సీ ప్రాంతాలలో మెగా వైద్యశిబిరాల తో పాటు కంటి చూపు లేని వారికోసం ఉచితంగా శస్త్రచికిత్స లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ రెండవ వార్డు కార్పోరేటర్ మారెపల్లి బుక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## భాగస్వామ్య గ్రామీణ అంచనాపై అవగాహన



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం మోత్కులగూడెం గ్రామంలో ఎస్ఆర్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (పిఆర్ఏ) గ్రామీణ విశ్లేషణాత్మక తులనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం నుండి విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ మరియు అశోక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పిఆర్ఏ లో విద్యార్థులు సోషల్ మ్యాపింగ్ వెన్ రేఖ చిత్రాలు వంటి వివిధ భాగస్వామ్య పద్ధతులను ఉపయోగించి స్థానిక సంఘంతో సమావేశమయ్యారు. ఈ పద్ధతులు సామాజిక, ఆర్థిక పరిస్థితులు, వనరుల పంపిణీ, సమాజ గతిశీలతను అర్థం చేసుకోవడంలో సాయపడుతుంది అన్నారు. డీన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ భూపాలరాజ్, కో-ఆర్డినేటర్ శ్రీకర్ రెడ్డి, శాస్త్రవేత్త డా,,మహేష్, కెవికె కో-ఆర్డినేటర్ విష్ణువర్ధన్, అశోక్ గార్ల మార్గదర్శకత్వంతో విద్యార్థులు సాయి వెన్నెల, కీర్తన, అభినయ, వందన, విశేష ప్రీతి, అనూష, మేఘన, అభినయ, దక్షిత, సాయి ప్రసన్న, హరిణి, హారిక, హర్షిత, శృతి, వర్షిత, నిషా, సద్విత, మల్లీశ్వరి తదితరులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించరా

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** తెలంగాణలో భారీ వర్షాలు ఉన్నాయని ఒకవైపు వాతావరణ శాఖ హెచ్చరిస్తు న్నప్పటికీ కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం, కొనుగోలు కేంద్రాలకు చేరుకున్న ధాన్యాన్ని తడవకుండా తాడిపత్రిలు సమకూర్చకపోవడం .రైతాం గం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణమని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపా ధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బిజెపి కిసాన్ మోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డితో కలిసి ఆయన కరీం నగర్ జిల్లా కలెక్టర్ కు తక్షణం కొనుగోలు కేంద్రాలు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని, హమాలీలు, గోనే సంచులు, సుతిలి రవాణా ఏర్పాటు చేసేలా అధికార యంత్రాంగాన్ని ఆదేశించాలని , ప్రతి కొనుగోలు కేంద్రం లో టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని ఈమెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఏ రోజు కూడా ముందు జాగ్రత్తలు తీసుకున్న పాపాన పోలేదని అధికార పార్టీ మంత్రులు గానీ, శాసనసభ్యులుగాని జిల్లా అధికార యంత్రాంగం ను హెచ్చరించక పోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిస్తే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

### మహిళల్లో మొటిమలు

# ఎలా వస్తాయో తెలుసా..?

### షాకింగ్ విషయాలు మీకోసం..!



మొటిమలు ఒక సాధారణమైన చర్మ సమస్య అయినా మహిళలలో ఇది ఆత్మవిశ్వాసాన్ని తగ్గించేలా మారుతుంది. ముఖ్యంగా ముఖంపై వచ్చే మొటిమలు అందాన్ని దెబ్బతీసేలా ఉంటాయి.

ఇది కేవలం బయట చర్మాన్ని ప్రభావితం చేసే సమస్య కాదు దాని వెనుక ఆరోగ్య సంబంధిత, హార్మోన్లతో సంబంధమున్న పలు కారణాలు ఉంటాయి. మహిళల్లో మొటిమలు ఏర్పడే ముఖ్యమైన కారణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

పాలీసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ అనేది మహిళల్లో సాధారణంగా కనిపించే హార్మోన్ల సమస్య. ఇది సంతానం పొందే శక్తికి సంబంధించిన అవయవాలపైనే కాదు.. ముఖం మీద కూడా ప్రభావం చూపుతుంది. ఈ పరిస్థితిలో ఆండ్రోజెన్ అనే పురుష హార్మోన్ స్థాయి ఎక్కువవుతుంది. ఫలితంగా చర్మంలో సెబమ్ అనే ఆయిల్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఇది చర్మపు రంధ్రాలను మూసివేసి మొటిమలుగా మారుతుంది.

మెనోపాజ్ దశలో మహిళల శరీరంలో ఎస్ట్రోజన్, ప్రొజెస్టెరాన్ వంటి హార్మోన్ల స్థాయిలు గణనీయంగా మారుతుంటాయి. ఈ హార్మోన్లలో వచ్చే తేడాలు చర్మాన్ని ప్రభావితం చేస్తూ మొటిమలకు దారి తీస్తాయి. ఎస్ట్రోజన్ స్థాయి తగ్గితే చర్మం పొడిబారుతుంది.. సెబమ్ ఉత్పత్తి ఎక్కువై మొటిమల రూపంలో బయటపడుతుంది.

చాలా మంది మహిళల్లో నెలసరి రాకముందు లేదా సమయంలో మొటిమలు వచ్చే సమస్య కనిపిస్తుంది. దీనికి కారణం శరీరంలోని హార్మోన్ల మార్పులు. ఈ దశలో సెబమ్ ఉత్పత్తి పెరిగి చర్మాన్ని ఆక్రమించేసే బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

మానసిక ఒత్తిడి శరీరంలోని కార్టిసోల్ అనే హార్మోన్‌ను ఉత్పత్తి చేయిస్తుంది. ఈ హార్మోన్ సెబమ్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. దీని వల్ల చర్మం ఆయిలీగా మారి మొటిమల ఏర్పాటుకు దోహదం చేస్తుంది. రోజూ ఒత్తిడిని ఎదుర్కొంటున్న మహిళలు ఈ సమస్యను ఎక్కువగా ఎదుర్కొనవచ్చు.

సంతాన నియంత్రణ మాత్రలు శరీరంలోని హార్మోన్ల నిర్మాణాన్ని మార్చగలవు. తరచూ పిల్స్ తీసుకోవడం వలన హార్మోన్ల సమతుల్యత తప్పిపోయి మొటిమలు వచ్చే అవకాశం పెరుగుతుంది. కొన్ని సందర్భాల్లో మాత్రలు ఆండ్రోజెన్ స్థాయిని పెంచేలా పనిచేయవచ్చు.

చర్మానికి సరిపడని స్కిన్ కేర్ ఉత్పత్తులు వాడటం కూడా మొటిమలకు కారణం అవుతుంది. రాత్రివేళ మేకప్ తీసి శుభ్రం చేయకపోవడం వల్ల చర్మపు రంధ్రాలు మూసివేయబడి మలినాలు చేరతాయి. అలాగే రసాయనాలతో తయారైన క్రీములు, ఫౌండేషన్‌లు కూడా చర్మానికి హానికరం కావచ్చు.

ఎక్కువగా చక్కెర, కొవ్వు పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోవడం వల్ల శరీరంలో ఇన్సులిన్ స్థాయి పెరిగి అది చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. ఇలా జంక్ ఫుడ్ ఎక్కువగా తినేవారిలో మొటిమలు రావడం కామన్‌గా కనిపిస్తుంది.

మొటిమల సమస్య కొన్ని కుటుంబాల్లో వారసత్వంగా వస్తుంది. మీ తల్లిదండ్రుల్లో ఎవరైనా ఈ సమస్యతో ఇబ్బంది పడ్డారా అంటే మీకూ వచ్చే అవకాశం ఉంది. పర్యావరణ కాలుష్యం, దుమ్ము, ధూళి వంటివి కూడా చర్మానికి హాని చేసి మొటిమలుగా మారుతాయి. ఈ కారణాలను గుర్తించి వాటిని నియంత్రించగలిగితే మొటిమల సమస్యను సులభంగా తగ్గించుకోవచ్చు.

## చేపలు బాగా తింటున్నారా?



**నాన్ వెజ్ ప్రియులకు చికెన్, మటన్‌తో పాటు చేపలు కూడా ఇష్టంగా తింటూ ఉంటారు.. చేపలు ఆరోగ్యానికి చాలా మంచివి. తరుచుగా చేపలు తీసుకోవడం వలన గుండె జబ్బులు రావని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.**

ఎందుకంటే.. అందులో ఉండే ఒమేగా-3 కొవ్వులు, ఇతర పోషకాలు హార్ట్?కి ఎంతో మేలు చేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఒమెగా ఫ్యాటీ యాసిడ్స్ గుండె జబ్బుల నుంచి రక్షిస్తాయి.. చేపల్లో శరీరానికి అవసరమయ్యే మంచి ప్రొటీన్ ఉంటుంది. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. చేపల్లో ఉండే విటమిన్ డి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. షుగర్ లెవల్స్‌ను అదుపు చేస్తుంది. ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

చేపల్లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తనాళాలను శుద్ధి చేస్తూ వాటిలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా చూస్తాయి. కాబట్టి వారానికి రెండు రోజులు చేపలను తినడం చాలా మంచిదని చెబుతున్నారు. అంతేకాదు, చేపలను తినని వారి కంటే వారానికి రెండు సార్లు చేపలు తినే వ్యక్తులలో గుండెపోటు, గుండె జబ్బుల ముప్పు ఎందుకు తక్కువగా ఉంటుందో వివరించడానికి కూడా ఇది సహాయపడవచ్చని సూచిస్తున్నారు.


తరచూ చేపలు తినడం వల్ల శారీరక ఆరోగ్యమే కాదు.. మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ చేపలను తినే వ్యక్తులు ఎలాంటి మానసిక ఆరోగ్య సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ఉంటున్నారని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాకుండా, చేపలు ఒత్తిడి,



# గుండె ఆరోగ్యాన్ని కాపాడే 7 డ్రై ఫ్రూట్స్..

## ఇవి తింటే మీ గుండె సేఫ్..!

**ప్రస్తుత రోజుల్లో అధిక మానసిక ఒత్తిడి, తినే ఆహారం సరైన విధంగా లేకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం వల్ల చాలా మంది గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. అయితే ప్రతి రోజు కొద్దిగా ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకుంటే గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా కొన్ని రకాల డ్రై ఫ్రూట్స్ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో అద్భుతమైన ఫలితాలు ఇస్తాయి. ఇప్పుడు అలాంటి ముఖ్యమైన 7 డ్రై ఫ్రూట్స్ గురించి వివరంగా తెలుసుకుందాం.**



వాల్‌నట్స్ మన గుండెకు కావలసిన ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మెండుగా కలిగి ఉంటాయి. ఇవి గుండెకు మంచిగా పనిచేస్తూ శరీరంలో వాపులను తగ్గిస్తాయి. వాల్‌నట్ తినడం వల్ల రక్త నాళాల ఆరోగ్యం మెరుగవుతుంది.. ఇది గుండె సంబంధిత సమస్యలు రావడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే వాల్‌నట్స్‌లో యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నందున ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగించి హృదయానికి రక్షణ కల్పిస్తాయి.

బాదాంలో విటమిన్-ఇ, మెగ్నీషియం, హెల్తీ ఫ్యాట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. ప్రతి రోజు 5-6 బాదాం పప్పులు తినడం వల్ల గుండె పని తీరు మెరుగవుతుంది. అంతేగాక ఇవి గ్లూకోజ్ స్థాయిలను కూడా నియంత్రించగలవు.

చిన్నదిగా కనిపించే ఎండు ద్రాక్షలు పెద్ద ప్రయోజనాలను ఇస్తాయి. వీటిలో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు గుండెకు మంచివిగా పనిచేస్తాయి. పొటాషియం కూడా పుష్కలంగా ఉండటంతో రక్తపోటు నియంత్రణలో ఇవి సహాయపడతాయి. అలాగే ఇవి గుండెపై ఒత్తిడిని తగ్గించే గుణం కలిగి ఉన్నాయి. ఆప్రికాట్‌లలో ఫైబర్, విటమిన్-ఎ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె నాళాలను శుభ్రంగా ఉంచడంలో సహాయపడతాయి. ఫలితంగా గుండెకు రక్తప్రవాహం సజావుగా జరుగుతుంది. ఆహారంలో ఆప్రికాట్‌ను చేర్చడం గుండె ఆరోగ్యానికి మంచిది.. ఇతర శారీరక వ్యవస్థలకు కూడా మేలు చేస్తుంది.

డేట్స్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది.. ఇది రక్తపోటును సమతుల్యంలో ఉంచడంలో సహాయపడుతుంది. అలాగే ఇవి ప్రాకృతిక చక్కెరలను కలిగి ఉండటంతో శక్తిని ఇస్తాయి.

గుండెపోటు, రక్తనాళాల్లో ఒత్తిడి తగ్గించే గుణాలు డేట్స్‌లో ఉంటాయి. రోజు ఒకటి లేదా రెండు ఖర్జూరాలు తీసుకుంటే చాలు.

పిస్తా పప్పులు ఒమేగా-3 ఫ్యాట్స్‌తో పాటు ఫైబర్, యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరచి గుండెకు మద్దతు ఇస్తాయి. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి, గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజుకు అరగంట నానబెట్టిన 5-6 పిస్తా తినడం మంచిది.

జీడిపప్పులో మెగ్నీషియం, జింక్, ఐరన్ వంటి ఖనిజాలు ఉండటంతో ఇవి గుండెకు మేలు చేస్తాయి. ఇవి శరీరంలో రక్తప్రవాహాన్ని మెరుగుపరిచి, హృదయ సంబంధిత సమస్యల నుంచి రక్షణ కల్పిస్తాయి. అయితే వీటిలో కొవ్వు ఎక్కువగా ఉండటంతో తగిన పరిమితిలో మాత్రమే తీసుకోవడం మంచిది. ఇవన్నీ సహజంగా లభించే ఆరోగ్యకరమైన డ్రై ఫ్రూట్స్. వీటిని ప్రతి రోజు కొద్దిగా తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది.



# భారత్-అమెరికా మిషన్ 500



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చైనా మినహా ప్రపంచదేశాలపై తన టారిఫ్స్ మోతను 90 రోజుల పాటు వాయిదా వేసి ఒక కొత్త అధ్యాయానికి తెరతీశారు. దీంతో ప్రపంచ మార్కెట్లు ఊపిరి తీసుకుని ముందుకు సాగుతున్నాయి. ఇదిలాఉంటే, అమెరికా-భారత్ మధ్య భవిష్యత్ వాణిజ్య సంబంధాల్లో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సాఫీగా ముందుకు సాగేందుకు ఇరుదేశాలు ఒక అంగీకారానికి రావడానికి సిద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో ఆటో టారిఫ్ కోతలకు బదులుగా వ్యవసాయ ఉత్పత్తులపై రాయితీలను భారతదేశం కోరుతోంది. ఈ మేరకు అమెరికా నుంచి ఆమోదం లభిస్తే మంచిదని భారత్ అనుకుంటోంది.

భారత్ ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో తమ వ్యవసాయ ఉత్పత్తులపై అమెరికా టారిఫ్స్ తగ్గించాలని భారత్ కోరుకుంటోంది. బదులుగా ఆటో దిగుమతులపై విధించే టారిఫ్ తాము తగ్గిస్తామని ఇండియా చెబుతోంది. ఇది కీలకమైన వ్యవసాయ ఉత్పత్తులకు తగిన రక్షణను కల్పిస్తుందని భావిస్తున్నారు. దీనికి సంబంధించి లెక్కల్ని ఖరారు చేయడానికి భారత ఆర్థిక, వ్యవసాయ, వాణిజ్య మంత్రిత్వ శాఖల మధ్య ప్రతిరోజూ సమావేశాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఆగస్టు-సెప్టెంబర్ నాటికి వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయాలని భారత్ కసరత్తు చేస్తోంది. ఐదు నుండి ఏడేళ్లలో దశలవారీగా సుంకం తగ్గింపులను భారత్ ప్రతిపాదిస్తోంది.

ఇదిలా ఉండగా ఇప్పటికే భారత్ - అమెరికా ప్రస్తుతం పరస్పర ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (BTA) యొక్క రూపురేఖలపై చర్చిస్తున్న సంగతి తెలిసిందే ఇది “మిషన్ 500” అనే కొత్త లక్ష్యంలో భాగం. ఫిబ్రవరి 13న మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా పర్యటన సందర్భంగా దీనికి ఇరు దేశాలు అంగీకరించాయి. 2030 నాటికి రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని రెట్టింపు కంటే ఎక్కువ అంటే, $500 బిలియన్లకు చేర్చడమే దీని లక్ష్యం. కాగా, 2024 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు భారతదేశపు వ్యవసాయ వస్తువుల ఎగుమతులు $6.04 బిలియన్లుగా ఉన్నాయి.

నినాదం మార్కెట్

### భారత వృద్ధి అంచనాను

# తగ్గించిన మూడీస్




ప్రముఖ రేటింగ్ సంస్థ మూడీస్ అనలిటిక్స్ భారత జీడీపీ వృద్ధి అంచనాలను తగ్గించింది. అమెరికా ప్రకటించిన పరస్పర సుంకాల ప్రభావం కారణంగా ప్రస్తుత ఏడాదిలో దేశ జీడీపీ 6.1 శాతానికి తగ్గుతుందని అభిప్రాయపడింది. భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్నందున అమెరికా సుంకాలు అమలు చేస్తే ఎగుమతులు తీవ్రంగా దెబ్బ తినే అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా రత్నాభరణాలు, వైద్య పరికరాలు, టెక్స్‌టైల్స్ పరిశ్రమలు ఎక్కువ నష్టాలను ఎదుర్కొనక తప్పదు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మార్చిలో అంచనా వేసిన 6.4 శాతం నుంచి 6.1 శాతానికి వృద్ధి అంచనాను సవరించినట్టు మూడీస్ అనలిటిక్స్ తన నివేదికలో పేర్కొంది. ఇదే సమయంలో ఈ ఏడాది ప్రారంభంలో యూనియన్ బడ్జెట్‌లో ప్రకటించిన పన్ను ప్రోత్సాహకాల ద్వారా ఆర్థికవ్యవస్థలో వినియోగం పెంచేందుకు మద్దతు లభిస్తుందని, ఫలితంగా ఇతర ఆర్థికవ్యవస్థలతో పోలిస్తే భారత్ వృద్ధిపై తక్కువ ప్రభావంగా ఉంటుందని వివరించింది. ఇది అమెరికా సుంకాల ఒత్తిడి తగ్గించడంలో సహాయపడుతుందని మూడీస్ అభిప్రాయపడింది. తాజాగా పరస్పర సుంకం అమలును 90 రోజుల పాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాయిదా వేశారు. అయితే, చైనా దిగుమతులపై మాత్రం 125 శాతం సుంకాన్ని తక్షణం అమలు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయినప్పటికీ ట్రంప్ ప్రభుత్వం అనుసరించే తీరు కారణంగా అనిశ్చితి కొనసాగుతుందని, ఈక్విటీ మార్కెట్లలో అల్లకల్లోలం తప్పదని మూడీస్ తెలిపింది. ఈ పరిణామాల వల్ల కొనుగోలు శక్తి బలహీనపడటం, వ్యాపారాలు అదనపు పెట్టుబడుల విషయంలో వెనక్కి తగ్గవచ్చు. సుంకాలు వాణిజ్య వ్యయాన్ని పెంచడంతో అవి ప్రపంచ వృద్ధి అవకాశాలను కూడా బలహీనపరుస్తాయని మూడీస్ పేర్కొంది.

# ఫలితాల్లో టీసీఎస్ విఫలం.. కానీ డివిడెండ్ రూ.30

భారతదేశ అతిపెద్ద ఐటీ సేవల సంస్థ, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS) 2024-25 ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో (Q4FY25) నికర లాభం 1.69 శాతం తగ్గింది. ఈ క్రమంలో గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో (Q4 FY24) కంపెనీ రూ. 12,502 కోట్ల నికర లాభాన్ని ప్రకటించగా, తాజాగా రూ.12,293 కోట్లకు చేరినట్లు తెలిపింది. ఈ క్షీణతకు గల కారణాలను కంపెనీ తన ఫైల్ చేసిన స్టాక్ ఎక్స్ఛేంజ్ నివేదికలో వెల్లడించింది. అలాగే, నికర లాభం త్రైమాసికం ఆధారంగా 1.3 శాతం తగ్గింది.

**కొత్త వ్యూహాలు**

TCS ఆర్థిక స్థితిగతులపై ఉన్న ఈ తగ్గింపును అధిగమించడానికి సంస్థ కొత్త వ్యూహాలు, పెట్టుబడులపై దృష్టి పెడుతూ మార్కెట్లో మరింత విస్తరించాలని భావిస్తోంది. ఇదే సమయంలో TCS FY25 సంవత్సరానికి ఈక్విటీ షేరుకు రూ.30 తుది డివిడెండ్ ప్రకటించింది. ఇది ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో కంపెనీ ఇప్పటికే మూడు మధ్యంతర డివిడెండ్‌లు, ఒక ప్రత్యేక



డివిడెండ్ ద్వారా చెల్లించిన రూ.96కి అదనంగా ఉంది.

**ఐదు రోజుల్లోపు డివిడెండ్ చెల్లింపు**

30వ వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదానికి లోబడి, AGM ముగిసిన ఐదు రోజుల్లోపు డివిడెండ్ చెల్లింపు జరుగుతుందని TCS తెలిపింది. అయితే, కంపెనీ ఆదాయంలో సానుకూల వృద్ధి కనిపించింది. మార్చి త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 5.3 శాతం వృద్ధి చెంది రూ.64,479 కోట్లకు చేరుకుందని టీసీఎస్ వెల్లడించింది. గత ఏడాది ఇదే కాలంలో ఈ ఆదాయం రూ.61,237 కోట్లుగా ఉంది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి, TCS రూ.2,55,324 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది.

**గత ఏడాదితో పోలిస్తే..**

ఇది గత సంవత్సరంతో పోలిస్తే 6 శాతం వృద్ధి (YoY). ఈ సంవత్సరానికి నికర లాభం రూ. 48,553 కోట్లుగా ఉంది. వార్షిక ఆదాయంలో $30 బిలియన్లను అధిగమించడం ద్వారా TCS ఒక ప్రధాన మైలురాయిని సాధించిందని కంపెనీ తెలిపింది. ఫలితాల ప్రకటనకు ముందు, ఏప్రిల్ 9న నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (NSE) TCS షేర్లు 1.64 శాతం తగ్గి రూ.3,239 వద్ద ముగిశాయి. మహావీర్ జయంతి సందర్భంగా గురువారం భారత ఈక్విటీ మార్కెట్లకు సెలవు.

**పబ్లిక్ లిస్టెడ్ కంపెనీగా**

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌ఒక భారతీయ బహుళజాతి సమాచార సాంకేతిక (IT) సంస్థ. ఇది టాటా గ్రూప్ అనుబంధ సంస్థ. ఫలితాల్లో టీసీఎస్ విఫలం.. కానీ డివిడెండ్ రూ.30 ప్రకటన1968లో ‘టాటా కంప్యూటర్ సిస్టమ్స్’ గా స్థాపించబడింది. 2004 ఆగస్టు 25న, ఫలితాల్లో టీసీఎస్ విఫలం.. కానీ డివిడెండ్ రూ.30 ప్రకటన పబ్లిక్ లిస్టెడ్ కంపెనీగా మారింది. ఏప్రిల్ 2018లో ఇది 100 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో దేశంలోనే మొట్టమొదటి ఐటీ కంపెనీగా అవతరించింది. కంపెనీ ప్రస్తుత మార్కెట్ క్యాప్ రూ.14.17 లక్షల కోట్లు.

## రోగులకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన సేవలు అందించాలి

- 46 లక్షలతో నిర్మించిన నవ జాత శిశు కేంద్రం ప్రారంభం
- 55 లక్షలతో 40 పడకల ప్రత్యేక వార్డు ఏర్పాటు
- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్10(నినాదం):** రోగులకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.గురువారం ఐఓసిఎల్ సౌజన్యంతో 46 లక్షలతో పెద్దపల్లి జిల్లా మాతా శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నవ జాత శిశు కేంద్రం, 55 లక్షలతో ఏర్పాటు చేసిన 40 పడకల ప్రత్యేక వార్డు,12 లక్షలతో కొనుగోలు చేసిన మెకానైజడ్ లాండ్రీ లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఐఓసిఎల్ సంస్థ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద అందించిన 10 వార్మర్స్ , 2 డబుల్ సర్ఫర్ ఫోటో థెరపీ, ఆటోక్లేవ్,సక్షన్ అపారేటస్, బబ్ల్ సి పాప్, వెంటిలేటర్, పోర్టబుల్ ఎక్స్ రే వంటి పరికరాలతో నవ జాత శిశు కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు.నవ జాత శిశు కేంద్రం ఏర్పాటు చేసినందున ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య మరింత పెరిగేలా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చర్యలు తీసుకుంటున్నారని, రిస్క్ కేసులను, ప్రీ మెచ్యూర్డ్ ప్రసవాలను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నారని కూడా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మనం తీసుకుంటున్న చర్యల కారణంగా అవుట్ పేషెంట్ సంఖ్య 700 కు పెరిగిందని, మన దగ్గరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. కంటి శస్త్ర చికిత్సలు, దంత శస్త్ర చికిత్సలు, జనరల్ ఫిజియన్, ఆర్థో శస్త్ర చికిత్సలు పకడ్బందీగా నిర్వహించాలని, ఇన్ పేషెంట్ సేవలు మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. పెద్దపల్లి ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కోసం టిఫ్ఫా స్కానింగ్ అందుబాటులో ఉందని, డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, డయాలసిస్ కేంద్రం ద్వారా రోజుకు 15 మంది లబ్ధి పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సేవలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులలో తమ డబ్బును వృధా చేసుకోవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పిల్లల వైద్య నిపుణులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పనికి తగిన ఫలితం లేక ఉపాధి హామీ కూలీలకు ఇబ్బందులు

### -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



**మంథని ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు దాదాపు నాలుగు కిలోమీటర్లు అడవి ప్రాంతంలోకి వెళ్లి ఉపాధి హామీ పనులు చేస్తున్నప్పటికీ వారికి పనికి తగిన ఫలితం లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ పేర్కొన్నారు. గురువారం ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు దాదాపు నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లి అడవి ప్రాంతంలో మండుటెండలో పనిచేసినా కూలీలకు రోజు వారి కూలి గిట్టుబాటు కావడం లేదని అన్నారు. రోజుకు దాదాపు 270రూ.లు మాత్రమే కూలీ వేతనం అందుతుందని అన్నారు.వేసవికాలం కావడం వలన భూమి గడ్డపార పారలకు తెగకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ,ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారం కూలి పడటం లేదని ఆయన తెలిపారు. ఉపాధి కూలీలు ఇంటికి వెళ్లేసరికి మిట్ట మధ్యాహ్నం అవుతుందని ఎండంత కూలీల మీదనే పోతుందని దీనివల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు .పాలకులు ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి కొలతలతో సంబంధం లేకుండా కనీస రోజువారి వేతనం 600 రూపాయలు ఇచ్చి పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో ఉపాధి కూలీలతో పెద్ద యేత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి.

**ధర్మారం ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** ఈ రోజున మధ్యాహ్నం సమయంలో ధర్మారం గ్రామండల కేంద్రం గణేష్ నగర్ లో పేకాట ఆడుతున్న సార్ల లక్ష్మణ్, తూర్పాటి జాన్ పాల్, యాదండ్ల రాజేష్, సంకే భానుచందర్, లను పట్టుకుని వారి వద్ద నుండి 24,900/- రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయనైనది. మరియు ఇందులో నుండి దుదాని తుఫాన్ సింగ్ అను వ్యక్తి పారిపోయినాడు. ఇట్టి వారిని పట్టుకోవడంలో, ఏ ఎస్ ఐ,అబ్దుల్ జలీల్, హెడ్ కానిస్టేబుల్ జి.భూమయ్య, కానిస్టేబుల్స్ మధుసూదన్ రెడ్డి, రజినీకాంత్, నరేందర్ లు పట్టుకున్నారు అని ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపాడు.

## ఐఎన్ టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సంపత్



**మంథని ఏప్రిల్ 10 (నినాదం న్యూస్ )** మంథని మండలం గుమ్మనూరు గ్రామా నికి చెందిన మంథని సంపత్ ను ఐఎన్ టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియ మిస్తూ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశా రు. ఆర్జీ2 ఓసిపి 3 లో ఈపీ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న మంథని సంపత్ నియామకం పట్ల పలువురు హర్ష చేశారు. ఈ సందర్భంగా మంథని సంపత్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం సమస్యలపై అలుపెరుగని పోరాటంచేస్తానని కార్మిక సంక్షేమమే ఏజెండగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఐటీ శాఖ మంత్రిదుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ లకు అయన కృతజ్ఞతలు తెలిపారు.

## మినీ గురుకులంలో డైనింగ్ హాల్ ప్రారంభం.



**ధర్మారం ఏప్రిల్ 10 ( నినాదం న్యూస్)**
**ధర్మారం మండల కేంద్రంలోని గిరిజన మినీ గురు**కుల (బాలికలు) పాఠశాలలో సుమారు 10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన డైనింగ్ హాల్ ను అధికారులు మండల నాయకులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గిరిజన మినీ గురుకుల (బాలికలు) పాఠశాలలో సుమారు 10 లక్షల వ్యయంతో నిర్మించిన డైనింగ్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థకు పెద్ద పీట వేసిందని,విద్యార్థులకు డైట్ చార్జీలను,కాస్మొటిక్ చార్జీలను పెంచడం,హాస్టల్లో మౌలిక వసతులను కల్పించడం వంటి ఎన్నో కార్యక్రమాలు మన ప్రభుత్వం వచ్చిన వెంటనే చేపట్టడం జరిగిందని,ధర్మపురి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కూడా ముఖ్యమంత్రి మంజూరు చేయడం జరిగిందని,అదే విధంగా ఒక డిగ్రీ కళాశాల, ఐటీఐ కలశాల ను కూడా మంజూరు చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని,విద్యార్థులకు సంబంధించి డైట్ విషయంలో కూడా ఎక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని,మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని,అధికారులు కూడా ఎప్పటికప్పుడు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతుందో లేదో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,ఎప్పుడూ ఎటువంటి అవసరం ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఈ సంధర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయిలో ప్రతిభను చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

### -అభినందించిన సీఐ సుబ్బా రెడ్డి, ప్రిన్సిపల్ మమత రెడ్డి




**సుల్తానాబాద్, ఎప్రిల్ 10(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పా ఠశాలలో జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ ఎగ్జామ్ లో ప్రతిభను చాటిన విద్యార్థి మాదాసు వైష్ణవిని అభినందించి, మొదటి బహు మతి లెనోవా టాబ్ ను సి. ఐ సుబ్బారెడ్డి , ప్రిన్సిప ల్ మమత రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ జాతీయస్థాయిలో నిర్వహించి న పోటీ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థి అత్యుత్తమ ప్రతిభను కనబరచడం చాలా సంతోషంగా ఉంద ని, ఈ పరీక్షల వలన విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికితీయవచ్చునని అన్నారు . ఈ పరీక్షకు ప్రోత్సహించినటువంటి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను,యాజమాన్యాన్ని వారు అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్ మమత రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో మొదటి, ద్వితీయ,తృతీయ బంగారు పథకాలతో మొత్తం గా 81 మంది విద్యార్థులు మా పాఠశాల నుండి ఎంపిక జరగడం మాకు చాలా సంతోషంగా ఉంద ని అన్నారు. ఈ కార్య క్రమంలో శ్రీ చైతన్య పాఠశా లల జోన్ ఏజీఎం రా జు,అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్,పాఠశాల డీన్ కుమార్, ఉపాధ్యాయు లు రంజిత్ కుమార్, సుమలత, మానస ఏవో రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## క్యాన్సర్... కన్నీటి మయం

- గరీబు బిడ్డ మహేష్ క్యాన్సర్ మాయ రోగానికి బలి
- దిక్కుతోచని స్థితిలో భార్య, ఇద్దరు ఆడపిల్లలు
- అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న కుటుంబం



**సుల్తానాబాద్,ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** ఆర్థిక స్తోమత లేకున్నా కాయ కష్టం చేసుకుంటూ సంతోషం గా జీవిస్తున్న ఆ కుటుంబంలో క్యాన్సర్ మహమ్మారి కలకలం సృష్టించింది. కష్టాల్లో బాసట గా నిలుస్తాడని అనుకున్న భర్త మహేష్ క్యాన్సర్ తో మరణించిన వార్త జీర్ణించుకోలేక పోతున్నారు. వివరాల్లోకి వెళ్తే... సుల్తానాబాద్ మండల కేంద్రా నికి చెందిన బత్తిని మహేష్ గౌడ్ సింగిల్ విండో కా ర్యాలయంలో పనిచేస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నాయి.కనీసం ఉండటానికి సొంత గృహం కానీ, గజం భూమి కానీ లేదు. వీరు ప్రస్తుతం అద్దె గృ హంలో ఉంటూ, జీవితాన్ని కొనసాగిస్తున్నారు. ఇ దే క్రమంలో 7 సంవత్సరం క్రితం బత్తిని మహేష్ గౌడ్ కు రజిత తో వివాహ మై,వీరికి సంతానం ఒ కరు 5 సంవత్సరాలు,మరొకరు రెండు సంవ త్స రాలఆడపిల్లలతో సంసారం సంతోషంగా గడుపు తున్నారు. సంసారం సాఫీగా జరుగుతున్న వీరీ కు టుంబంలో క్యాన్సర్ వ్యాధి మృత్యు వు రూపంలో చేరి, మహేష్ గౌడ్ కుటుంబాన్ని అల్లకల్లోలం చేసిం ది. ఇదే క్రమంలో ఈ వ్యాధి నోటి క్యాన్సర్ అని ని ర్ధారణ కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్, కరీంనగర్ ఆసుపత్రులు తిరిగి,దాతల సహకారం తో 10 లక్షలు ఖర్చు పెట్టుకుని ఆపరేషన్ చేయిం చారు.అంత లోనే ఆరు నెలల తర్వాత మళ్ళీ మొ దలైన నోటి క్యాన్సర్ వ్యాధితో మహేష్ కు నీరు కా రటంతో ఆస్పత్రి లో చికిత్స చేయించుకుంటూ న రకం అనుభవించారు.ఈనెల 6వ తేదీన రాత్రి స మయంలో బత్తిని మహేష్ గౌడ్ మెదడుకు వెళ్లే న రాలు తెగి,తీవ్ర రక్తస్రావం జరగడంతో వరంగల్ ఎంజీఎం. ఆసుపత్రికి తరలించగా,పరిస్థితి విష మంగా ఉందని వైద్యులు హైదరాబాద్ కు తరలిం చారు. హైదరాబాద్ కు వెళ్తుండగా మార్గ మధ్య లో మహేష్ గౌడ్ తుది శ్వాస విడిచాడు. మహేష్ మరణం తో భార్య రజిత, ఇద్దరుఆడపిల్లలకు పు ట్టెడు దుఃఖాన్ని మిగిల్చింది.కనీసంమృతదేహాన్ని నైనా సంతోషంగా దహనసంస్కరాలు చేపట్టేందు కు సొంత గృహం లేకపోవడంతో, అద్దె గృహం వ ద్దకు తీసుకు రాగా అద్దె గృహం యజమాని నిరాకరించాడు. దిక్కు తోచని స్థితిలో ఉన్న భార్య రజి త మృతుదేహాన్ని స్మశాన వాటికకు తరలించి, అ క్కడే దహన సంస్కరాలకు సంబంధించిన కార్య క్రమాలు జరిపి,దహనం చేశారు.వీరు వృద్ధాశ్రయం లో తలదాచుకుంటున్నారు. నోటి క్యాన్సర్ వ్యాధి మృత్యువు రూపంలో బత్తిని మహేష్ గౌడ్ ను బ లి తీసుకోవడంతో, భార్య రజిత ఇద్దరు ఆడపి ల్ల లను చూసి సుల్తానాబాద్ పట్టణ ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. ఇంతటి దీనగాథ కలిగిన బత్తిని మహేష్ గౌడ్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం నుం చి, పలు సేవా ట్రస్ట్ ల నుంచి ఆదుకోవాలని కోరు తున్నారు. అలాగే ఎవరైనా ఆర్థిక సహాయంఅం దజేయువారు సెల్ నెంబర్ 9177131678, (బ త్తిని మహేష్) ఫోన్ పే గాని, గూగుల్ పే గాని చే యగలరని భార్య రజిత, ఆడపిల్లలు కోరుతున్నా రు.

## 90 శాతం రేషన్ బియ్యం పంపిణీ పూర్తి



**పెద్దపల్లి, ఏప్రిల్ 10(నినాదం)** పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ మాసం 90 శాతం రేషన్ పంపిణీ పూర్తి చేశామని, ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం లోని పెద్ద కల్వల గ్రామంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు రాజేశ్వరి రవి నివాసంలో ప్రభుత్వం ఇటీవలే పంపిణీ చేసిన సన్న బియ్యంతో స్థానిక ఎమ్మెల్యే,అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇక నుంచి రేషన్ లో సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సంతోష సమయంలో లబ్ధిదారుల తో కలిసి భోజనం చేశామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 90 శాతం వరకు రేషన్ పంపిణీ పూర్తయిందని, సాధారణంగా ప్రతి నెల 15 నుంచి 20వ తారీఖు వరకు రేషన్ బియ్యం పంపిణీ కొనసాగుతోందని, ఈ నెల సన్న బియ్యం పంపిణీ చేయడంతో నాలుగో తారీఖు ప్రారంభిస్తే నాలుగు రోజులలో 90 శాతానికి పైగా పూర్తయిందని ,సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని అన్నారు.అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్ , డిప్యూటీ తాసిల్దార్ మహేష్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

- 50 వేల విలువైన 2 కిలోలకు పైగా ఎండిన గంజాయి
- ఎలక్ట్రానిక్ తూకం యంత్రం, ఒక సెల్‌ఫోన్
- ఒక మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు
- పెద్దపల్లి డీసీపీ కరుణాకర్



**పెద్దపల్లి,ఏప్రిల్10(నినాదం)** గంజాయి విక్రయిస్తున్న షేక్ ఆసిఫ్ అలియాస్ షేర్ ఆసిఫ్‌ను పెద్దపల్లి పోలీసులు గురువారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.50 వేల విలువైన 2 కిలోలకు పైగా ఎండిన గంజాయి, ఎలక్ట్రానిక్ తూకం యంత్రం, ఒక సెల్‌ఫోన్, ఒక మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ తెలిపారు. గురువారం పెద్దపల్లి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ కరుణాకర్ వెల్లడించిన వివరాల ప్రకారం పెద్దపల్లి పట్టణంలోని బందారికుంటకు చెందిన షేక్ ఆసిఫ్ గత కొన్నేళ్లుగా మహారాష్ట్ర మరియు ఇతర ప్రాంతాల నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, ఇక్కడ ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడని వెల్లడించారు. ఆటో డ్రైవర్‌గా జీవిస్తున్న ఆసిఫ్, జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్నట్లు డీసీపీ పేర్కొన్నారు. నిందితుడికి గతంలోనూ నేర చరిత్ర ఉందని గుర్తించామన్నారు. 2016 నుండి 2024 మధ్య అతనిపై ఎనిమిది గంజాయి కేసులు నమోదయినట్లు తెలిపారు. అంతేకాకుండా పిడి యాక్ట్ కింద కూడా శిక్ష అనుభవించాడని డీసీపీ తెలిపారు. 2024లో షేక్ షాబాస్‌కు గంజాయి అమ్మిన కేసులో కూడా ఆసిఫ్ నిందితుడని తేలిందని, పోలీసుల నిఘా పెరగడంతో ఆసిఫ్ మొగ్ధుంపూర్‌కు మకాం మార్చి కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో ఆటో నడుపుతూ రహస్యంగా గంజాయి విక్రయిస్తున్నాడని తెలిపారు. నాగ్‌పూర్‌కు చెందిన సల్మాన్ అనే వ్యక్తి నుండి గంజాయి కొనుగోలు చేసి, దానిని చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విద్యార్థులు మరియు యువతకు విక్రయిస్తున్నాడని తెలిపారు. మండలంలోని పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద గంజాయి కోసం ఎదురుచూస్తున్న వారికి వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చి విక్రయిస్తుండగా పోలీసులు అతన్ని పట్టుకున్నట్లు డీసీపీ కరుణాకర్ వివరించారు. ఈ ఆపరేషన్‌లో సమర్థవంతంగా పనిచేసిన పెద్దపల్లి సిఐ కె.ప్రవీణ్ కుమార్, ఎస్సై జె.లక్ష్మణ్ రావు, సిబ్బందిని డీసీపీ కరుణాకర్ అభినందించారు.

## గ్యాస్ ధరలు తగ్గించాలి




**నస్పూర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, మండల కార్యదర్శి జోగుల మల్లయ్య డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ ధరలపై గురువారం నస్పూర్ కాలనీ తెలంగాణ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధర 50 రూపాయలు పెంచడం దుర్మార్గపు చర్య అని పేర్కొన్నారు. ఆదాని కుటుంబానికి 46వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన బిజెపి ప్రభుత్వం సామాన్యుడు నిత్యవసరంగా ఉపయోగించే గ్యాస్ ధరలను పెంచడం అత్యంత దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని తెలిపారు. ధరలు పెరగడంతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.నిరుద్యోగులు మధ్యతరగతి పేద ప్రజల పై బిజెపి అలంబిస్తున్న విధానాలతో నిత్యవసర సరుకులు భారంగా మారిపోయాయని పేర్కొన్నారు. ప్రజల మీద భారాలను మోపుతూ మోసపూరిత విధానాలను కప్పిపుచ్చుకోవడానికి మత ఉన్మాదులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ఫాసిస్టు విధానంతో నోళ్లు మూయిస్తున్నారని అమెరికా బెదిరింపులకు తలొగ్గి వ్యవహరిస్తు ఉన్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారేల్ ధర తగ్గుతుంటే మనదేశంలో ధరలు పెంచడం అత్యంత దుర్మార్గ చర్యగా భావిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి లింగం రవి మొగిలి లక్ష్మణ్ దొడ్డి పట్ల రవీందర్ తంగళ్లపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన రహదారి.. మురుగుతో ఇబ్బంది



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** మంచిర్యాల కార్పొరేషన్ లోని నస్పూర్ వార్డు పరిధిలో జాతీయ రహదారిపై మురుగునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుంది. ఓ బేకరీ దుకాణం నుంచి మురుగు నీరు జాతీయ రహదారిపై పారుతుంది. మురుగు వెళ్లేందుకు కాలువలు లేకపోవడంతో దుర్గంధ భరితంగా మారింది. దీంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి మురుగు నీరు రహదారిపై రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాజ్యాంగ వ్యవస్థను కాపాడుకోవాలి

### -కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొండపల్లి వాసు

**కోదాడ/అనంతగిరి,ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ పిలుపు మేరకు ,కార్యక్రమ కోదాడ హుజూర్నగర్ సమన్వయకర్త ముత్తినేని వీరయ్య ఆధ్వర్యంలో అనంతగిరి మండల కేంద్రంలో జై బాబు జై భీమ్ జై సం విధాన్ యాత్రను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపల్లి వాసు మాట్లాడుతూ....బీజేపీ ప్రభుత్వం ఒక ప్రక్క రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తూ, మరో ప్రక్క రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలందరూ కి సమానంగా హక్కులు కల్పించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ని ఉద్దేశించి నిండు సభలో అమిత్ షా కించ పరుస్తూ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ , రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా గ్రామ గ్రామాన ఈ యాత్ర చేస్తున్నట్లుగా తెలిపారు. ప్రజల హక్కులను, ముఖ్యంగా 'భావ ప్రకటనా స్వేచ్ఛ'ను కాపాడటం మరియు రాజ్యాంగాన్ని రక్షించడం లక్ష్యమే కాంగ్రెస్ పార్టీహింస లేని శాంతియుత విప్లవం భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టింది అన్నారు. భారత రాజ్యాంగం మన దేశానికి ఆత్మ వంటిదని, బాబా సాహెబ్ భీమ్రావ్ అంబేద్కర్, పండిట్ జవహర్లాల్ నెహ్రూ, మహాత్మా ఇతర స్వాతంత్ర్య సమరయోధుల కృషితో ఇది రూపుదిద్దుకున్న రాజ్యాంగం అన్నారు. ఈ తరుణంలో వారిని స్మరిస్తూ వారి ఆలోచనలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ జై బాపు భీం జై సంవిదాన్ అభియాన్ యాత్ర ఉద్దేశమని తెలిపారు. కోదాడ హుజూర్నగర్ అభివృద్ధిలో తిరుగులేదని ప్రజలు కూడా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అభివృద్ధిని కొనియాడుతున్నారని వాసు తెలిపారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే స్లాట్ బుకింగ్ పద్ధతి

- **సమయంతో పాటు అవినీతి కట్టడి జరుగుతుంది**
- **మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్**





**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్10,(నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్లలు పారదర్శకంగా, అవినీతి రహితంగా, సులువుగా, తక్కువ సమయంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు స్లాట్ బుకింగ్ పద్ధతిని ప్రవేశపెట్టిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పేర్కొన్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయంలో దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానాన్ని గురువారం నుండి అమలు పరుస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టరు గౌతమ్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు వారికి అనుకూలమైన తేది, సమయాన్ని registration. tlangana.gov.in వెబ్‌సైట్ లో ఎంపిక చేసుకుని రిజిస్ట్రేషన్లకు వచ్చే విధంగా ప్రభుత్వం వెసలుబాటు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కొన్ని సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ప్రక్రియలో భాగంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ ద్వారా నిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్ విధానాన్ని కలెక్టరు వివరింగా పరిశీలించారు. ఇందులో భాగంగా గురువారం ఎన్ని స్లాట్ లు బుక్ అయ్యాయని కలెక్టరు సబ్ రిజిస్ట్రారర్ ను అడిగి తెలుసుకున్నారు. స్లాట్ బుకింగ్ విధానంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఏలా జరుగుతుందని ఆన్ లైన్ లో క్షణ్ణంగా పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెబ్ సైట్ మాడ్యూల్స్ ను ఆన్ లైన్ ప్రక్రియలో దశల వారిగా ఏవిధంగా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. దస్తావేజుల రిజిస్ట్రేషన్, ఆన్ లైన్ ఫోటో, స్కానింగ్ చేసే విధానాన్ని కలెక్టరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ తహసీల్దారు స్వామి పాల్గొన్నారు.



# హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలి

- **సౌత్ ఈస్ట్ జోన్ హైదరాబాద్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్**

**మహేశ్వరం, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :** 12న హనుమాన్ విజయయాత్ర సందర్భంగా నగరంలో శాంతిభద్రతల పరి రక్షణ, యాత్ర సజావుగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లపై తో సెంట్రల్ పీస్ సౌత్ ఈస్ట్ జోన్ కోఆర్డినేషన్ సమావేశంలో హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్, అడిషనల్ డిసిపి రఘు గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని ఎం ఎన్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో పీస్ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి పాటిల్ కాంతిలాల్ సుభాష్ మాట్లాడుతూ, శాంతియుత వాతావరణంలో హనుమాన్ విజయయాత్ర నిర్వహించాలని, యాత్ర సందర్భంగా ఎవరైనా కొత్తవారు చేరితే వారిపై దృష్టి పెట్టి సంబంధిత పోలీసు అధి కారులకు ముందు జాగ్రత్త చర్యగా తెలియ జేయాలన్నారు. ఊరేగిపంఉలో డిజె సిస్టమ్లు లేకుండా చూడాలని, సౌండ్ మిక్సర్ లేకుండా పెద్ద సౌండ్ బాక్సులు పెట్టుకోవా లని సూచించారు. వాతావరణ శాఖ సూచన మేరకు శనివారం వర్షం వచ్చే సూచన ఉందని, ఇందుకోసం జిహెచ్ ఎంసి, ట్రాఫిక్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డీసీపీ సూచించారు. ఊరేగింపులో ఎంతమంది ఎన్ని వాహనాలు వినియోగిస్తున్నారో ముందుగానే ట్రాఫిక్ పోలీసులకు తెలియచేయాలని, నిర్వాహకులు రోప్ పార్టీ సభ్యులకు శిక్షణ నిచ్చి వారిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ యాత్రకు మొత్తం వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు హనుమాన్ యాత్ర సందర్భంగా పీస్ కమిటీ సభ్యులతో ప్రతి నియోజకవర్గం డివిజన్ పరిధిలోని కమిటీ సభ్యులు చకచక్యంగా సహకరించాలని కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్, చంద్రయన్న గుట్ట, యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్, ఐ ఎస్ సదన్, మదన్నపేట్, కురుమ గూడ, మలక్ పేట్, సైదాబాద్, డివిజన్ పరిధిలోని సీసీటీవీ కెమెరాలు, పోలీసులు బందోబస్తు, కమిటీ సభ్యులు, నిర్వాకులు పోలీసులను సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ ఏసిపి మహమ్మద్ గౌస్, సైదాబాద్ ఎసిపి డి. వెంకన్న నాయక్, మలక్ పేట ఏసిపి శ్యాంసుందర్, సిఐలు, డిఐ లు, ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ కిషన్ శర్మ అడ్వకేట్, ఆల్ జోన్స్ చీఫ్ పర్టన్ ఆఫీస్ ముజాఫర్ హుస్సేన్, సౌత్ ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఖాజా గజవుద్దీన్, అధ్యక్షులు నారాయణరెడ్డి, జనరల్ సెక్రెటరీ సయ్యద్ అజాజ్ అహ్మద్ ఖాద్రి, సౌత్ ఈస్ట్ జోన్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, ఎం.కె నాసిరుద్దిన్, సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పీస్ కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్, ఎండి సలీం ఖాజా, సయ్యద్ అబ్దుల్ ఆజాం, రషీద్ భాయ్, నరసింహ చారి, రషీద్, ప్రమోద్ కుమార్, నర్సింగ్ రావు, సయ్యద్ మాల్తాని, షేక్ మహమూద్, జర్నలిస్ట్ సింగ్ అభిమానులు పోలీస్ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మార్గదర్శకాల కనుగుణంగా.. సహకార సంఘాల పునర్విభజన చేయాలి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** సహకార సంఘ మార్గదర్శకాలు ప్రామాణికంగా సహకార సంఘాల పునర్విభజన చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో సహకార సంఘాలు పునర్విభజనపై రెవెన్యూ, సహకార, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, వరంగల్, కరీంనగర్ డిసిసిబి డిజిఎం, ఎజిఎంలతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘం మార్గదర్శకాల. మేరకు 10 అంశాలను పరిగణనలోకి తీసుకుని10 నూతన సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. సహకార సంఘాలు ఏర్పాటు ద్వారా అన్ని గ్రామాల రైతులకు ప్రయోజనం కలగాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలు సుదూరం ఉన్నందున ప్రజలకు సేవలు అందించడానికి ఇబ్బందులు వస్తున్నాయని, అట్టి ఇబ్బందులు గమనంలోకి తీసుకుని నూతన సహకార సంఘాలు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. నూతన సంఘాలు ఏర్పాటులో మూడు సంవత్సరాలు పాటు జరిగిన వ్యాపార లావాదేవీలు, ఆడిట్ నివేదికతో పాటు 9 అంశాలను తు.చ. తప్పక పరిగణలోకి తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ సూచించారు. సహకార సంఘాలు ఏర్పాటు ద్వారా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీలు అందించి రైతుల ఆర్థికాభివృద్ధికి సహకారాన్ని అందించేందుకు బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు అవశ్యత అవసరమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహకార శాఖ అధికారి వాల్యనాయక్, పశుసంవర్ధక శాఖ అధికారి డా కుమారస్వామి, వ్యవసాయ శాఖ ఎడిఏ బాపు, ఉద్యాన అధికారి సునీల్, మత్స్య శాఖ అధికారి విజయ్ కుమార్, నాబార్డు డిడిఎం చైతన్యరవి, కరీంనగర్, వరంగల్ డిసిసిబి సీఈఓలు సత్యప్రసాద్, వజీర్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## వరుస సినిమాలతో బిజీగా ప్రభాస్

**- యాడ్స్ కోసం పనిచేయలేనంటూ.. తిరస్కరణ**




రెబల్ స్టార్ ప్రభాస్ వరుస చిత్రాలు లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ లిస్ట్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు హను రావిపూడి తో 'ఫౌజీ' చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉన్నారు ప్రభాస్. ఈ రెండు ప్రాజెక్టులు ఇలా ఉంటే మరోవైపు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ 'స్పిరిట్' కోసం ప్రభాస్‌ని సరికొత్త లుక్‌లో రెడీ చేస్తున్నారు. అలాగే ప్రశాంత్ నీల్, నాగ్ అశ్విన్ లు సలార్ 2, కల్కి 2 సీక్వెల్స్ లను తెరకెక్కించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇలా తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్‌కు వరుస ఆఫర్లు వచ్చి పడుతున్నాయి. టాప్ డైరెక్టర్లు, టాప్ ప్రొడ్యూసర్లు ప్రభాస్ తో కలిసి పని చేయాలని ఎదురుచూస్తున్నారు. కానీ ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సైన్ చేసిన ప్రభాస్ నిర్విరామంగా, ఏ మాత్రం ఖాళీ లేకుండా ఆ సినిమాలను పూర్తి చేస్తున్నాడు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు ఒక బ్రాండ్ అడ్వర్టైజ్‌మెంట్‌లో నటించాలని ఆఫర్ వచ్చిందంట. కేవలం త్రీ వర్కింగ్ డేస్‌కి గాను ప్రభాస్‌కు ఏకంగా రూ.25 కోట్లు ఆఫర్ చేశారట. ప్రభాస్ మాత్రం సింపుల్‌గా నో చెప్పారట. కమర్షియల్ యాడ్స్‌లో నటిస్తూ ఇప్పటికే మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ పెద్ద మొత్తంలో ఛార్జ్ చేస్తున్నారు. కానీ ప్రభాస్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఇది అయ్యే పని కాదని,నో చెప్పేశారట.

## విశ్వంభర నుంచి 12న రామరామ లిరికల్ సాంగ్



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. బింబిసారా దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా సోషియో ఫాంటాషి నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. చాలా కాలంగా సెట్స్ పై ఉన్న విశ్వంభర నుండి ఈ మధ్య రిలీజ్ అవుతున్న పోస్టర్స్ లో చిరు లుక్ మెగా ఫ్యాన్స్ ను ఫుల్ ఖుషి చేసింది. వింటేజ్ చిరు ఈజ్ బ్యాక్ అనేది కామెంట్స్ వినిపించాయి. ?ఆ సంతోషాన్ని మరింత రెట్టింపు చేసేందుకు యూనిట్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. విశ్వంభర ఫస్ట్ లిరికల్ సాంగ్ రిలీజ్ డేట్ ప్రకటించింది. ఈ నెల 12 న హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వంభర ఫస్ట్ లిరికల్ ' రామ రామ' సాంగ్ ను రిలీజ్ చేయనున్నారు. అందుకు సంబంధించి అధికారక పోస్టర్ రిలీజ్ చేసారు మేకర్స్. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. చిరు నుండి లాంగ్ గ్యాప్ తర్వాతవస్తున్న సినిమా కావడంతో మెగా స్టార్ ఫ్యాన్స్ విశ్వంభరపై భారీ అంచనాలు పెట్టు-కున్నారు. జగదేక వీరుడు అతిలోక సుందరి వంటి సినిమా రాబోతోందని అభిమానులు భావిస్తున్నారు. సోషియో ఫాంటాసి కథ నేపథ్యం కావడంతో గ్రాఫిక్స్ వర్క్ డీలే అవడంతో విశ్వంభర రిలీజ్ డేట్ ఎప్పుడనేది క్లారిటీ లేదు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లో కూడా రిలీజ్ డేట్ వేయలేదు మేకర్స్.

## అల్లు అర్జున్.. అట్లీ కాంబినేషన్

**- హీరోయిన్‌గా సమంత అంటూ వార్తలు**






కోలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో, అల్లు అర్జున్ తన కొత్త సినిమాను చేయనున్నాడనే వార్త ముందు నుంచి వినిపిస్తుననప్పటి.. ఈ విషయాన్ని బన్నీ బర్త్ డే సందర్భంగా అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాకు సంబంధించి ఓ కాన్సెప్ట్ వీడియోని కూడా వదిలారు. కాగా ఈ ప్రాజెక్టు ఇంటర్నేషనల్ రేంజ్ లో తెరకెక్కబోతున్నట్లుగా చూపించారు. అయితే అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాని నిజానికి త్రివిక్రమ్‌తో వస్తుంది అనుకున్నారు. కానీ 'పుష్ప 2' లాంటి సూపర్ సక్సెస్ వచ్చిన తర్వాత, త్రివిక్రమ్ లాంటి తెలుగు కే పరిమితమైన దర్శకుడితో చేస్తే ఆయన మార్కెట్ పడిపోతుందనే ఉద్దేశ్యంతో అల్లు అర్జున్ అట్లి తో సినిమా చేయడానికి కమిట్ అయ్యినట్లు- టాలీవుడ్ టాక్. ఇక.. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కి జోడీగా ఏ హీరోయిన్ నటిస్తుందా అనే చర్చ అప్పుడే మొదలైంది. అయితే అందుతున్న సమాచారం ప్రకారం ఈ భారీ బడ్జెట్ సినిమాలో బన్నీకి జోడీగా సమంతని తీసుకోబోతున్నారట. అవును.. సమంత ఇప్పుడు గ్లోబల్ బ్యూటీ కాబట్టి ఈ పాన్ ఇండియా సినిమాలకి పర్ఫెక్ట్ ఛాయిస్ అని సామ్‌ని సెలక్ట్ చేసినట్లు-గా వార్తలు వినపడుతున్నాయి. ప్రజంట్ 'పుష్ప' తో అల్లు అర్జున్‌కి పాన్ ఇండియా ఇమేజ్ వచ్చింది. ఇక అట్లీ- ఎలాగూ 'జవాన్' తో బాలీవుడ్ లో రూ.1000 కోట్ల క్లబ్లో చేరాడు. కాబట్టి ఈ ముగురి కాంబినేషన్ అంటే బిజినెస్‌కి బాగా హెల్ప్ అవుతుందని సమంతని సెలక్ట్ చేశారట. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

## మరో దయ్యం కథతో.. వస్తోన్న రామ్‌గోపాల్ వర్మ




టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ సక్సెస్ అందుకుని చాలా కాలమైంది. ప్రయత్నాలైతే చేస్తున్నాడు గానీ ఫలితం మాత్రం దక్కడంలేదు. ఆ సినిమా తీస్తాను? ఈ సినిమా తీస్తానని ప్రకటనలు చేస్తున్నాప్పటికి. అవి అక్కడికే పరిమితం అవుతున్నాయి తప్ప ప్రకటించిన ఏ ప్రాజెక్ట్ కూడా కార్యరూపం దాల్చడం లేదు. ఇటీవలే మళ్లీ పాత వర్మని చూపిస్తానని ప్రామిస్ చేసాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ మరో కొత్త చిత్రాన్ని ప్రకటించాడు. అది కూడా దెయ్యం మీద. కెరీర్ ఆరంభంలో వర్మ 'భూత్' '12 వ అంతస్థు', 'రాత్రి', 'కౌన్', 'దెయ్యం', 'మర్రి చెట్టు-' లాంటి చాలా సినిమాలతో ప్రేక్షకుల్ని భయపెట్టి సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. హర్రర్ మూవీస్ బాగా తీసేవాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ 'పోలీస్ స్టేషన్ మే భూత్' అనే కొత్త హారర్ చిత్రాన్ని ప్రకటించారు. 'మీరు చనిపోయిన వారిని చంపలేరు' అనేది ట్యాగ్‌లైన్. ఇందులో మనోజ్ బాజ్‌పేయ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. స్టోరీకి సంబంధించి ఇంకా లోతును వర్మ పంచుకున్నారు.. 'మనం భయపడినప్పుడు పోలీసుల దగ్గరకు వెలతాము. కానీ పోలీసులు భయపడినప్పుడు ఎక్కడికి పరిగెత్తుతారు? అన్న పాయింట్ మీదనే కథాంశం తిరుగుతుంది. ఒక ఘోరమైన ఎన్‌కౌంటర్ తర్వాత ఓ పోలీస్ స్టేషన్ దెయ్యాల స్టేషన్‌గా మారుతుంది. గ్యాంగ్‌స్టర్ల దయ్యాల నుండి తప్పించుకోవడానికి పోలీసులందరూ భయంతో పరిగెత్తుంటారు' అని తెలిపాడు. కాగ తన మాటలో ఈ సినిమాపై వర్మ చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నట్లు- కనిపిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

## కథాబలం లేకుండా కామెడీ చేయాలనుకున్నారు




సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య, ప్రకాశ్‌రాజ్, నరేశ్, రాజేశ్ ఖట్టర్, బ్రహ్మాజీ, వీటీవీ గణేశ్ తదితరులు నటించిన జాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జోష్‌కు మారుపేరైన ఆయన 'బొమ్మరిల్లు' భాస్కర్‌తో జట్టు కట్టి 'జాక్ కొంచెం క్రాక్' అంటూ ఆశ్చర్యపరిచారు. 'బేబి' ఫేం వైష్ణవి చైతన్య కథానాయికగా నటించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఫీల్‌గుడ్ మూవీలకు కేరాఫ్ అడ్రస్ అయిన 'బొమ్మరిల్లు' భాస్కర్ ఎలాంటి ప్రభావం చూపించారన్నదే ముఖ్యం. పాబ్లో నెరుడా అలియాస్ జాక్ (సిద్ధు జొన్నలగడ్డ) చురుకైన నేటితరం యువకుడు. జీవితంలో ఏం చేసినా అందులో ఫన్ ఉండాలనేది సిద్ధాంతం. ఫన్ లేకుండా చేసే పని నరకంతో సమానమని నమ్ముతుంటాడు. అతని తత్వం నచ్చకపోవడంతో చాలా ఇంటర్వ్యూల్లో తిరస్కరణకి గురవుతాడు. దేశాన్ని రక్షించడంలో ముందుండే 'రా' విభాగంలో చేరాలని ఇంటర్వ్యూకి వెళతాడు. అందులో ఎంపిక కాకముందే ఆపరేషన్ బటర్ ఫ్లై పేరుతో ఓ మిషన్ మొదలుపెడతాడు.

## రెడీ అవుతోన్న రానానాయుడు వెబ్ సీరిస్ 2




వెంకటేష్, రానా కాంబోలో తెరకెక్కిన 'రానానాయుడు' వెబ్ సిరీస్ ఎలాంటి హిట్ అందుకుందో తెలిసిందే. 2023 మార్చిలో రిలీజ్ కాగా బోల్డ్ అంశాలతో ఈ సిరీస్‌ను తెరకెక్కించిన తీరుపై చాలా విమర్శలు వచ్చాయి. ఫ్యామిలీ హీరోగా వెంకటేష్‌కు ఉన్న ఇమేజ్‌ను ఈ సిరీస్ కొంత డ్యామేజ్ చేసింది. దాంతో సెకండ్ సీజన్‌లో బోల్డ్‌నెస్ బాగా తగ్గించినట్లు- సమాచారం. ఇక 'రానా నాయుడు' సీజన్ 2కు సంబంధించిన షూటింగ్ పార్ట్ చాలా రోజుల క్రితమే పూర్తయినట్లు వార్తలు వినిపంచగా.. తాజాగా ఈ మూవీపై ఓ అప్‌డేట్ వైరల్ అవుతోంది. డీజే టిల్లు హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన 'జాక్' ప్రీ రిలీజ్ ఈవెంట్ రీసెంట్ గా హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకకు రానా దగ్గుబాటి ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. కానీ వేడుకలో రానా దగ్గుబాటి కనిపించలేదు. అయితే రానా దగ్గుబాటి రాకపోవడం పై ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సిద్ధు జొన్నలగడ్డ క్లారిటీ ఇచ్చాడు. రానా ముంబాయిలో 'రానా నాయుడు' వెబ్‌సిరీస్‌కు డబ్బింగ్ పనిలో ఉన్నాడు అని తెలిపాడు. వెంకటేష్‌తో పాటు- రానా తమ పాత్రలకు డబ్బింగ్ చెబుతోన్నట్లు తెలిసింది. అంతే కాదు మే నెలలోగా ప్రీ ప్రొడక్షన్ పనులు మొత్తం కంప్లీట్ చేసి, జూన్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురా వాలనే మేకర్స్ ఉన్నారట. రానాతో పాటు అర్జున్ రాంపాల్, కృతి కర్భందా, సుర్వీన్ చావ్లా కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741